Registered No. 1118

ఆంధ్రపత్రిక

విడిప్రతి ఒక అణా.

315130

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ✩ మదరాసు 6-11-41 గురువారము MADRAS, THURSDAY NOVEMBER 6 1941 ✩ No. 214

WANTED

WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50/- to Rs. 100/- monthly by securing orders. No Risk, No Security. Apply, Glasgow Printing Co., Howrah.

WANTED 30 PAID AGENTS throughout Pithapuram, Peddapuram and Tuni Taluks under our Branch Manager Mr. B. Suryanarayana, B. A., L. T., Post Office Street, Post Pithapuram, East Godavari Dist., on Rs. 30 per mensem. Investment Rs. 50/- in Shares. Apply to The Indian Investment Trust Limited, Ottapalam.

జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, అజ్మీర్

(స్థాపితము : 1907)

క్రొత్తవ్యాపారము రు. 68,00,000 పైగా
ఆస్తులు ,, 1,04,00,000 ,,
ఖర్చుల దామాషా 26.8%
బోనసులు 22/8%౦ & 18%౦
యావజ్జీవితము, ఎండోమెంటు పాలసీలమీద.

బందరు, చీరాల, బాపట్ల, గుడివాడ, నూజివీడు, భీమవరములందు సీనియర్ రిప్రజంటేటివ్లుగా గాని, ఆర్గనైజరులుగాగాని వ్యాపారసంబంధము కలిగి యుండదలచినచో, పలుకుబడి యున్నవారు దరఖాస్తులు పంపుకొనవచ్చును. సరళమైన షరతులు, సౌకర్యములు యివ్వబడును. వివరములకు:— బ్రాంచి మేనేజరు, 37, యెర్రబాలు చెట్టివీధి, మద్రాసు వ్రాయుడు.

బ్రిటన్‌లో పడగొట్టబడెను

చెడిపోయిన ఒక జర్మన్ ఫైటర్ విమానము (Messerschmidt 109) మౌంటురోడ్డు "విక్టోరియా హౌస్" ఆవరణయందలి ఒక ప్రత్యేక భవనములో 1941 సం॥ నవంబరు 8-వ తేదీ శనివారము సాయంత్రం 4 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకును, అటుపైన ప్రతిదినము ఉదయం 9 గంటల లగాయితు మధ్యాహ్నం 1 గంటవరకును, సాయంత్రం 4 గంటల లగాయితు రాత్రి 8 గంటలవరకును ప్రజలకు ప్రదర్శింపబడును.

"విక్టోరియా హౌస్"నకు ఉత్తరపు వైపున నున్న మౌంటురోడ్డు వైపు గేటునుంచియు, వెలింగ్టన్‌రోడ్డు నుంచియు ప్రవేశము కలదు.

ప్రవేశ రుసుము అణాలు 2/-

(దాపునుండి బాగుగా పరిశీలించుటకు అధిక రుసుము అణాలు 8/-)

దీనికి వసూలగు ధనమంతయు

గవర్నరు యుద్ధనిధికి

యొసంగబడును.

మైసూరు .... యిన్సూరెన్సు .... కంపెనీ, లిమిటెడ్.
(ప్రావిడెంట్ యిన్సూరెన్సు)

హెడ్డాఫీసు : బెంగుళూరు సిటీ.

ఈకంపెనీ జనరల్‌మానేజరు శ్రీ.వి. దొడ్డ వీరప్పగారు తమ సంచారములో కర్నూలు, అనంతపురములందు మకాము చేయుదురు. పై కంపెనీలతరపున పనిచేయుదలచిన అభ్యర్థులు ఆ స్థలములలో ఆయావేళలందు వారిని కలిసికొనవలెను.

తేది,	11-11-1941	తేది,	13-11-41
స్థలము	ట్రావెలర్సు బంగళా, కర్నూలు.	స్థలము	ట్రావెలర్సుబంగళా, అనంతపురం.
	ఉదయం గం. 8 ల నుండి మ॥ గం. 1 వరకు.		సా॥ గం. 4 నుండి రాత్రి గం. 7 ల వరకు.

చిత్రపు శ్యాప్షుపును తీస్తూ

దానిని చూడుడు



రిఫ్లెక్సు ఫైండరులోనే పూర్తి సైజు కేంద్రీకరించుటనవసరము. 5 అడుగులకు పైగా చక్కని చిత్రములు బాడీరిలీజ్ చిత్రములు స్వచ్ఛముగా వచ్చుటలో తోడ్పడును. 1¼×1¼ అంగుళముల 12 చిత్రములను తీయును. క్షీణించిన వెలుగులో కొంచెము కాలమిచ్చి తీయవలెను.



ముచ్చటైన నల్లని క్రోమియం

"బ్రౌని"

రిఫ్లెక్సు రూ. 25

కోడక్ కెమెరాల విషయమై ఏ కోడక్ డీలరు నైనను అడిగి తెలిసికొనుడు.

కోడక్ లిమిటెడ్,
(ఇంగ్లాండునందు స్థాపితము)
బొంబాయి, కలకత్తా, లాహోరు, మద్రాసు.

కోడక్‌తో మనోహరమైన చిత్రములను సులభముగా తీయవచ్చును

ప్రకటన

మద్రాసు కార్పొరేషను

వ్యాసర్పాడి, హౌస్‌లాడ్జీలోని పశువైద్యశాలలోనున్న కార్పొరేషనువారి కన్సర్ వెన్సీతాలూకు 56 ముసలి పశువులను కొనుటకు వ్యవసాయదారుల నుండి ధరలు కోరబడుచున్నవి. తమ తాలూకా తహశీలుదారుగారిచే తాము నిజమైన వ్యవసాయకులని ఋజువుచేయు సర్టిఫికేటు తేగలవారు మాత్రమే అర్జీలను పంపుకొనవలెను. సదరు పశువులచే సులభమగు వ్యవసాయపనులు చేయించుచు, యెట్టి పరిస్థితులయందైనను కసాయివారి కమ్మకుండా యుండు షరతుపైననే పశువులు అమ్మబడును. కొనువారు ఒక నిర్ణీతఫారముమీద, సదరు జంతువులను కసాయివారల కమ్మమని వ్రాతమూలకముగా స్టేట్‌మెంటు నివ్వవలెను.

అమ్మకమునకు సంబంధించిన మిగతా వివరములు మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసరుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

మద్రాసు కార్పరేషను 4-11-1941 } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

కర్నూలు పురపాలక సంఘము

ఇందుమూలముగ కర్నూలు ప్రజలకు తెలియచేయడమేమనగా 1920 సం॥ జిల్లా మునిసిపాలిటీ ఆక్టునందలి 78, 80 సెక్షనుల ప్రకారము కర్నూలు పురపాలక సంఘమువారు 1-4-1942 తేదీ నుండి మ్యునిసిపల్ సరిహద్దులలోనున్న అన్నికట్టడములు, భూములమీదను (చట్టప్రకారము మినహాయింపబడిన కట్టడములు, భూములమీద తప్ప) దీపపు పన్ను సం॥నకు నూటికి 2 రూపాయలు చొప్పున విధించవలయునని 30-10-41 తేదీ నెం. 436 తీర్మానములో తీర్మానించియున్నారు. సదరు పన్ను విధించుటకు ఏమైన ఆక్షేపణలున్న గాని, సూచనలుగాని యున్నయెడల కర్నూలు మునిసిపల్ కమిషనరుగారికి యీ ప్రకటన కర్నూలుజిల్లా గెజెట్టులో ప్రచురింపబడిన తేదీ లగాయితు నెలరోజులలోగా అందజేయవలెను.

1-11-1941 } వై. గురురెడ్డి, కమీషనరు.

నోటీసు

చిత్తూరుజిల్లా జడ్జీ కోర్టులో
O. P. No. 45 of 1941

పిటీషనరు:— దేశమ్మ.

రెస్పాండెంటు:— మంగతాయమ్మ,

ఇందుమూలముగ తెలియజేయున దేమనగా 29-11-39 లో మరణించిన తనతండ్రి మునిస్వామినాయుడు పేరట చిత్తూరు పోస్టు ఆఫీసు సేవింగ్సు బాంకులో యుండు రు. 800-0-0 తనకు చేరవలెననివార్సు సర్టిఫికేట్టును పొందుటకై దాఖలుచేసియుండు మనవు 1-12-41 తే॥ వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణ లున్నవారా దినము హాజరై తెలుపుకోవచ్చును.

చిత్తూరు ?-11-41 } P. V. శ్రీనివాసాచార్యార్ మనవుదారు అడ్వొకేటు.

వసంతకుసుమాకరము

రసాయనము ప్రమేహరోగములకుమంచిది తు 1 కి రూ 30.

ఆర్యరసాయనశాల, ముక్త్యాల

బహిష్టు ఏ కారణమువల్లనైన ఆగిపోయిన గర్భము మున్నగువాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిష్టర్డు, నిరపాయకరమైనది. ఒకరోజులో దక్కపరచును, రు. 2/- "పర్వతి" సంతాననిరోధమునకు శాశ్వతికముగా ఋ. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road, Bhowanipore, Calcutta, Phone South 308.

చ్యవనప్రాసలేహ్యం 4.

క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20డ॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

ఆర్.సి.ఏ. మెషిన్ అమ్మకము

బాగా పనిచేయుచున్న ఆర్. సి. ఏ. (స్టాండర్డు) టాకీమెషిన్ పూర్తిపరికరములతో అమ్మకమునకు సిద్ధముగా నున్నది. వివరములు దిగువ అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

పో.బా.212, మద్రాసు.

బ్లడ్-విటా

శ్రేష్ఠమైన టానిక్

రక్తము శుద్ధపరచును



వెలలు :
8 ఔన్సులబుడ్డి రూ. 1-8-0
16 ఔ॥ల బుడ్డి రూ. 2-12-0

అధ్యక్షు మధురబాబూస్
మెడికల్ రీసర్చి లేబొరేటరీ,
పి. 23, సెంట్రల్ అవెన్యూ,
కలకత్తా.

కెమిస్టులు, డ్రగ్గిస్టు లందరివద్దను దొరకును.
మద్రాసు ప్రెసిడెన్సీ, హైదరాబాదు, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్, పుదుక్కోట, స్వదేశ సంస్థానములకు, హోల్ రిప్రజంటేటివ్లు.
కె. రాంసన్ అండ్ కో., (1916), మద్రాసు.
పోస్టు బాక్సు నెం. 535, మద్రాసు.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు :
ది సౌత్ ఇండియా కార్పొరేషన్, (మద్రాసు), లిమిటెడ్.
80, తంబుచెట్టి వీధి, మద్రాసు.



ఈ దేశమున పదిమందిలో తొమ్మిదిమందికినోరు దుర్వాసనగా నున్నట్లు పరీక్షవలన తెలియవచ్చినది. తెలియకుండానే, సాంఘికముగాగాని వ్యాపారరీత్యాగాని మీకు నష్టము కలుగుచున్నదనిమీకు తెలియునా?

కోల్‌గేట్సు నురుగు పండ్ల యిరుకుసందులలో గూడ ప్రవేశించి అచటి క్రిములను సంహరించి, దుర్వాసనకు కారణభూతమగు ఆహారపలుకులను తీసివేయును. కోల్‌గేట్సు మీదంతములను శుభ్రముగాను తెల్లగాను నుంచును. చిగుళ్లు ఆరోగ్యముగా నుండును.

మీ దంతములను కోల్‌గేట్ పద్ధతిలో శుభ్రపరచుము— వాటిని రోజుకు రెండుసార్లు తోముడు!

కోల్‌గేటు వాడుటకు మితవ్యయమైనది

కోల్‌గేట్సు

పౌడరు లేక క్రీం మీకు యేది యిష్టమో అది

* పండ్లను తెల్లగా దృఢముగా నుంచును— ఊడనివ్వదు.
* చిగుళ్లను గట్టిగా ఆరోగ్యముగా నుంచును— పయోరియా అపును.
* నోటిని శుభ్రముగా నుంచును— దుర్వాసన కలుగనీయదు.
* జంతువుల క్రొవ్వు లేదు.
* దంతవైద్యులు శిఫారసు చేసినది.
* ఖర్చు తక్కువ— చాలకాలము వచ్చును.



ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లి పాలను వృద్ధి చేయును

ఆయుర్వేద నిలయం — బెజవాడ.



ఈనాడు - రేపు

ఈనాడు మేము మా ఖాతాదారులకు తృప్తియగునట్లు సరకు సప్లయి చేయలేకపోవుటచే వారు యిబ్బందికి లోనగుచున్నారు. మేము ప్రస్తుతము యెదుర్కొనవలసిన పరిస్థితులను గమనించి మాకు అన్నివిధముల తోడ్పడుటకు చిరకాలపు ఖాతాదారులందరిని కోరుచున్నాము. సరఫరాలు కొనుగోలువిషయమట్లుండగా, మా లేబరేటరీలు సక్రమముగా పనిచేయుచు, భవిష్యత్కాలమునకు ఉక్కునరకులు, విశేషముగాను ప్రయోజనకరముగాను ఉపయోగపడుమార్గము లన్నిటిని అన్వేషించుచున్నవి.

యుద్ధసమయములోసైతము శాంతిసమయమున కక్కరకువచ్చు అవసరముల విషయమై శ్రద్ధగా ఆలోచించుచున్నాము.

TATA AND SCOB

టాటా అండ్ స్కోబ్

దేశజీవనములో ఉక్కు గొప్ప ఆర్థిక ప్రాముఖ్యము గలది.

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

చిత్రములు కావలెను

మా ఆంధ్ర మహాసభ ప్రత్యేక సంచికలో ప్రకటించుటకు ఆంధ్రదేశమందలి ప్రసిద్ధ పారిశ్రామిక కేంద్రములు, ప్రముఖ ఇంజనీరింగు నిర్మాణములు, ప్రకృతి దృశ్యములు, పవిత్ర దేవస్థానములు, చరిత్రాత్మక స్థలములు మున్నగు వాటి యొక్క ఛాయాచిత్రములను పంప ఆంధ్రమహాశయులను ప్రార్థించుచున్నాము.

ఛాయాచిత్రములతో బాటు వాటి చరిత్రకూడ క్లుప్తముగ వ్రాసిపంప గోరెదము.

వ్యవధి తక్కువగా నున్నందున ఈ నెల 15 వ తేదిలోగా చిత్రములు మా కార్యాలయమున చేరునట్లు పంప మనవి.

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక.

భీమడోలు చందాదారులకు మనవి

భీమడోలు, గుండుగొలను, పంగిడిగూడెం పరిసరగ్రామములలో మా న్యూస్ ఏజంటుగా ఉన్న శ్రీ పునికిళి సీతారామరాజుగారు 3-11-41 న్యూస్ ఏజెంటు పనినుండి విరమించుకున్నారు. కనుక ఆ ప్రాంతముల చందాదారులు తమ చందాలను మా కార్యాలయమునకే నేరుగాపంపించి పోస్టుద్వారా పత్రికలు పొందగోరెదను. అనుభవముకల్గి రూ 100/- ధరావతు చెల్లించగల్గినవారు న్యూస్ ఏజంటుగా నుండుటకు దరఖాస్తులు పంపవచ్చును.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.

6-11-41 గురువారం
మొదలు

కస్తూరివారి కొత్త తెలుగు టాకీ

అపవాదు

"రాజ్యం". మిస్ పూర్ణిమ, ప్రకాశరావు, రఘురామయ్యగారు, నటించిన ఫిల్ము.

ఇందుతో శ్రీ. శే. శ్రీ పారేపల్లి శేషయ్యగారి నిర్యాణ రీలును, బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తా ఫిల్ము చూపబడును.

మీ అదృష్టము

ఏదయినా పుష్పము పేరు, మీపేరు, అడ్రసు వ్రాసి మాకు కార్డుపంపినచో మీకు రాబోవు 12 నెలల ఫలితములకు రు 1-9-0 లకు వీ. పి. గా పంపుదుము. అందు వ్యాపారమున లాభనష్టములు, ప్రమోషను, బదిలీ, పుట్టుక, వివాహము, సుఖము, జాడ్యములు, గ్రహ పీడనకు చేయవలసిన ప్రతిక్రియలు మొదలైన విషయములుండును. (2-44)

Prof. Bengal Mesmrism House,
(A. P. M.) Jullundur City.

ది నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్, బెజవాడ.

స్టాల్సు హోల్డర్ల సౌకర్యముకొరకు తేదీ మార్చబడినది.

1941 నవంబరు 24 తేదీనుండి ప్రారంభము

1942 జనవరి 2-వ తేదీతో ముగింపు

స్టాల్సు వెంటనే రిజర్వు చేసికొనుడు.

బెజవాడ. } S. NOURUDDEEN, Organiser.

ఆంధ్రదేశ వార్తలు

గిద్దలూరు

నవంబరు 2:—స్థానిక పంచాయితీబోర్డు స్పెషలుఆఫీసరు జనాబు సయ్యద్ మహమ్మదు యం. ఏ. గారు, ఇచ్చటి నుంచి మార్పు గావింపబడినసందర్భమున వారిగౌరవార్థమై, నిన్నటిదినము సాయంత్రము, ఉద్యోగుల క్లబ్బుఆవరణయందు ఒక అల్పాహారవిందొసంగబడెను. (స్వ. వి.)

నర్సరావుపేట

నవంబరు 3:-ఇచటి గవర్నమెంటు ఆస్పత్రిలో హౌసరరీ సర్జనుగా పనిచేయుచున్న శ్రీ పిల్లలమర్రి జగన్నాథం, ఎం. బి. బి. ఎస్. గారు, మరియొక యుద్యోగమునకై వెళ్లుచున్న సందర్భమున యిచటి పురప్రముఖులు నిన్నసాయంత్రం 5 గంటలకు పి. శారయ్య బ్రదర్సు మేడలో వారికి అల్పాహారవిందొనర్చిరి. (స్వ. వి.)

అనకాపల్లి

నవంబరు 2:-నిన్నటి సాయంకాలము 3 గంటలకు స్థానిక మిస్సెస్ పాఠశాలలో సదరు పాఠశాల ఉపాధ్యాయసంఘ యాజమాన్యము క్రింద "యుద్ధప్రచారణసభ" జరిగినది. సదరు సభకు జిల్లా విద్యాశాఖాధికారిరైన శ్రీ పి. వేంకటరమణయ్యపంతులుగారు ఎం. ఏ. యల్. టి. అగ్రాసనాధిపత్యము వహించిరి. పెక్కుమంది పురప్రముఖులు ఉపన్యాసములు గావించిరి. (ఒ. వి.)

పెనుకొండ

నవంబరు 2:— నిన్నటిదినం యీయూరి లోకల్ కో ఆపరేటివు యూనియన్ ఆఫీసు యందు, సదరీ యూనియన్ ప్రసిడెంటు శ్రీ దొడ్డగట్ట వెంకటరావుగారి అధ్యక్షతను అంతర్జాతీయ సహకారదినము అతివైభవముగా జరుపబడెను. శ్రీ వెంకట శేషగిరిరావు గారును, అధ్యక్షులును సహకార సంఘముల అభివృద్ధిని గురించి విపులముగా నుపన్యసించిరి. (స్వ. వి)

బెజవాడ

నవంబరు 3:—ఆంధ్రమహాసభవారు పశ్చిమకృష్ణాజిల్లాకు 26 గురు సభ్యుల నెన్నుకొని లిస్టుపంపిరి:—

చరఖాపాఠశాల పోటీపరీక్షలు అన్నదాన సమాజభవనమునందు మునిసిపల్ కౌన్సిలరు కోటనాగభూషణం గుప్తాగారి అధ్యక్షతను జరిగెను. ఈ చరఖా పరిశ్రమవలన దయాసత్యశౌచములు అలవడి దౌర్జన్యరాహిత్య సిద్ధాంతములు అలవడు నని యుక్తియుక్తముగా అరగంటసేపు వుపన్యసించిరి. (స్వ. వి.)

పెద్దాపురం

నవంబరు 3:—నిన్నటిదినమున శ్రీ ఆనెం వీరరాజుగారి బంగ్లాలో శ్రీ రామా హిందూ ఎలిమెంటరీ స్కూలు ప్రథమ వార్షికోత్సవము పెద్దాపురం సీనియర్ డిప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు శ్రీ కె. సి. పాత్రోగారి అధ్యక్షతను అతి వైభవముగా జరుపబడినది. స్కూలు రిపోర్టు, తదితర సభ్యుల ఉపన్యాసముల అనంతరమున బాలబాలికలచే శ్రీ కృష్ణతులాభారమను నాటకము రమ్యముగ ప్రదర్శించబడెను. పిల్లలకు బహుమతులు పంచిపెట్టిన తరువాత సభ ముగిసెను. (ఒ. వి)

వశుపుల్లంక

నవంబరు 1:—ఇచట శ్రీ దంతులూరి దశరధరావు-చంద్రవర్మ గారి అధ్యక్షతను రాట్నపరిశ్రమ ప్రారంభోత్సవము జరుపబడెను. వారు తమ యుపన్యాసమున రాట్నపరిశ్రమ ప్రాముఖ్యమును వివరించిరి.

శ్రీ పుసులూరి ప్రకాశరావుగారు (కొత్తపల్లి పంచాయితీబోర్డు ప్రెశిడెంటు) గృహపరిశ్రమలను గురించి ఉపన్యసించిరి.

'ప్రారంభోత్సవమునకు దయచేసిన వారలకెల్లరకు, శ్రీ దాట్ల రఘుపతిరాజుగారు అల్పాహారవిందుతో సభ ముగింపబడినది. (ఒ. వి)

బందరు

నవంబరు 2:—బందరుకు చెందిన చిలకలపూడిలో వేంచేసిన శ్రీరపంపరినాథ బ్రహ్మోత్సవములు యీ శుద్ధ దశమిరోజున ప్రారంభమై నేటిదినముతో సమాప్తిగైనవి. నిజాం రాజ్యమునుండి, ఆంధ్రరాష్ట్ర వివిధప్రాంతాలనుండి వేనవేలుగా భక్తులు ఉత్సవములకు వచ్చిరి. రోజున భక్తకోటికి నరసింహంగారు గొప్ప అన్నప్రదానము దేవాలయ ప్రాంగణములో చేసిరి.

* * *

బందరు ప్లీడరు గుమాస్తాల సంఘ సహాయార్థము గుడివాడకు చెందిన బాల నాట్యమండలివారు గత రాత్రి బందరులో బృందావన టాకీహాలునందు "లవకుశ" నాటకము ప్రదర్శించిరి. జిల్లామునసబుగారు, శ్రీ రాముడు పాత్రధారించి ఉత్తీర్ణులతో నటించిన శ్రీ జొన్నలగడ్డ సీతారామశాస్త్రి గారికి సంఘముతరఫున బంగారుపతకమును బహుమతి నిచ్చిరి. (స్వ. వి.)

రైతు ఋణపరిష్కార చట్టం

శ్రీ లక్కరాజు సుబ్బారావు పంతులుగారి ఉపన్యాసము

ఆలమూరు, నవంబరు 3:— ఆలమూరు గ్రామోద్ధరణ ప్రచారకసభ ది 2-11-41 తేదీ ఆదివారము మధ్యాహ్నము 3 గంటలనుంచి 5 గంటలవరకు కాకినాడ వాస్తవ్యులగు శ్రీ లక్కరాజు సుబ్బారావు పంతులుగారు ఆలమూరు గ్రామోద్ధరణ ప్రచారకులకు "ఋణపరిష్కారచట్టము" గురించి యుపన్యాసమిచ్చిరి. గ్రామరైతు ప్రముఖులుకూడ సభకు హాజరైరి. శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావుపంతులుగారు సభాధ్యక్షత వహించిరి. ఉపన్యాసకులను సభ్యులకు కృతపరచుచు, వారు స్థానికబోర్డులలోను, మునిసిపాలిటీలోను, శాసనసభలోను, కాంగ్రెసుపక్షసభ్యులుగానుండి చేయుచున్న సేవను గూర్చి తెలియజేసిరి. పిమ్మట ఉపన్యాసకులు ప్రథమ ఐరోపాయుద్ధమైన తరువాత పదిసంవత్సరములు ధరలు విపరీతముగా పెరిగి, భూమి క్రయములు హెచ్చి ప్రజలలో జీవితవ్యయము పెరిగి ఖర్చు లధికముల య్యెననియు, ప్రపంచ ఆర్థికపరిస్థితులు మారుటచే, ధరవరలు ముఖ్యముగా వ్యవసాయక దినుసుల ధరలు పడిపోవుటచే రైతు ప్రపంచము నందంతట ఋణముల పాలైరనియు ఆయా దేశములలో స్వతంత్ర ప్రభుత్వములు సత్వరముగా మేలుకొని రైతు లేపనెత్తుటకు శాసనములద్వారా అనేక సహాయములు చేసిరనియు, యిందు ముఖ్యముగా అమెరికా ఖండములో శ్రీ రూజువెల్టు అధ్యక్షుడు న్యూడీలు అనే ప్రణాళికపెట్టి కోట్లకొలది ధనము వెచ్చించి దేశ పురోభివృద్ధి నిమిత్తము రోడ్లువేసియు, వంతెనలు కట్టియు మొదలగు పనులు చేయించి ప్రజలకు పనిపాటలుకల్పించి ఆర్థికాభివృద్ధి కలుగజేసిరనియు, ఆ విధముగా హిందూ దేశములో రైతుబాధ్యత ప్రభుత్వము వారు వెంటనే కలుగజేసుకొనలేదని తెల్పిరి. ఋణము పెరిగిపోయి క్రమముగా ఇక్ సాల్ జిక్ సి కోర్టులలో దివాలాల పద్దులు హెచ్చిపోల బయలుదేరుటచే ముందుగా కాంగ్రెసు పక్షమువారు అధికారములోనికి వచ్చుటతోడనే మన రాజధానిలోనున్న 200 కోట్ల రూపాయీలు అప్పు పరిష్కారమునకు తగు విధానము ఏర్పాటు చేసిరనియు, ధరవరలు హెచ్చుటకు పూర్వము దేశములో ఎట్టి పరిస్థితు లుండెడివో పరికించి, ఋణసుల అప్పులన్నిటికి 1930 నాటికి వసూళ్లు యిచ్చిన వడ్డీలుపోను అసలు మాత్రము యిచ్చుటకు నిర్ణయించిరి ప్రాచీన భారతదేశ సాంప్రదాయము ప్రకారం దండుపట్టు పద్ధతి ఆచరణలో పెట్టిరి. ఇందుమూలమున రైతులోకమునకు మహోపకారము జరిగినదని చెప్పిరి. నూరు కోట్ల రూపాయలవరకు రైతుల ఋణములు ఏదో విధముగా పరిష్కరింపబడినవని తెలియజేసిరి. బిల్లులో కొన్నిలోపము లున్నను మొత్తముమీద జనసామాన్యమునకు మేలు కలిగిన దనియు, రైతులకు సహకారసంస్థల ద్వారా యింకా హెచ్చుసహాయము యిచ్చు ఆలోచనలో నుండగా, కాంగ్రెస్ పార్టీవారు శాసనసభలనుంచి విరమించే పరిస్థితు లేర్పడుటచే తగినంత సహాయము రైతులోకమునకు జరుగలేదని తెలియజేసిరి. ఉపన్యాసానంతరము శ్రీనరసింహ దేవర సత్యనారాయణగారు ఉపన్యాసకులకు అధ్యక్షునకు వందనము లర్పించిరి.

ఓరుగంటి రెడ్ల సంఘం

నిడుబ్రోలు, నవంబరు 3:— ఆంధ్రరాష్ట్ర ఓరుగంటి రెడ్ల సంఘసభ పిట్టుకోటి రెడ్డిగారి పాలెంలో డాక్టరు పిట్టు మాలి రెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను.

శ్రీ రెడ్డిగారు సంఘ ఆదర్శములనుగురించి చెప్పుచూ యీ సంఘం 27-10-41 తేదీన జాయంటు స్టాకు కంపెనీలక్రింద రిజిష్టరుకాబడినదనియు, రెడ్డి సోదరులంతా సంఘాభివృద్ధికి సంఘములో చేరవలయునని మీరంతా ఐకమత్యముతో సంఘమును బలపరచి తగు విరాళము యిచ్చి సంఘ శ్రేయస్సుకు పాటుపడవలయుననిరి. శ్రీ పిట్టుకోటి రెడ్డిగారి కుమార్డు బాబురెడ్డిగారు సంఘ కార్యాలయము కట్టించు నిమిత్తం సంఘమునకు ఉచితముగా యిచ్చిన 0.45 సెంట్ల భూమిలో సంఘ కార్యాలయ భవనమునకు శంకుస్థాపన జరిగెను. (స్వ. వి.)

చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు చోరీ

నిడుబ్రోలు, నవంబరు 2:— చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో గత జరిగిన చోరీ సందర్భమున ఆఫీసు జవానుగు అను కె. పిచ్చయ్యను చందోలు పోలీసువారు అరెస్టుచేసి రేపల్లె సబ్ జైలుకు పంపిరి.

కేసును గురించి చందోలు పోలీసువారు విచారించుచున్నారు. (స్వ. వి)

కడపజిల్లా హరిజన సమావేశము

కడప, నవంబరు 3:— ఈదినము కడప జిల్లా కలెక్టరుగారైన యస్. యస్. రంగనాథన్, ఐ. సి. యస్. గారి అధ్యక్షతక్రింద సమావేశమైన జిల్లా హరిజన సంఘసమావేశములో శ్రీ. యం. వి. గంగాధరశివగారు ఈజిల్లాలోని హరిజనులకు సంబంధించిన విషయములపై ఎక్కువ శ్రద్ధతో పనిచేయుటకు ఒక ప్రత్యేక లేబరు ఆఫీసరును నియమింపవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ ఉపపాదించిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

హరిజనుల ఉపయోగార్థమై కడప తాలూకా వల్లూరు, దంపేట గ్రామములలోనుండు బావులు మరమ్మతు చేయవలెననియు; రాజంపేట తాలూకాలో పాతపేట గ్రామంలో ఒక కొత్త బావి త్రవ్వింపవలెననియు, తీర్మానింపబడెను.

చిన్న చిన్న కంట్రాక్టు పనులు, హరిజనులతో ద్రవ్యవసతికలిగి, తగుమైన కంట్రాక్టర్లు ముందుకు వచ్చుచో, అట్టివారికి కంట్రాక్టు పనులు ఇవ్వవచ్చునని జిల్లాలో యుండు తహశీల్ దార్లకు సలహా నిచ్చెదనని జిల్లాకలెక్టరుగారు చెప్పిరి:— (ఒ. వి)

* * *

కడపజిల్లా యుద్ధసంఘము

కడప, నవంబరు 3:— కడపజిల్లా యుద్ధప్రచారక సంఘము ఈ దినము కడపజిల్లా కలెక్టరుగారైన శ్రీ ఎస్. రంగనాథన్, ఐ. సి. యస్. గారి అధ్యక్షత క్రింద సమావేశమై జిల్లాలోయుండు ప్రతి రీడింగు సర్కిలుకు, ఒక కార్యదర్శిని నియమింపవలెననియు, ఆ కార్యదర్శి, రీడింగు సర్కిలుచేయు కార్యక్రమమును ఒకరికార్డు నూలకముగా సమకూర్చి యుంచవలెననియు, జిల్లాలో మకాంచేయు ఉద్యోగులు, యుద్ధసంఘపు సభ్యులు ఆ రీడింగు సర్కిలులను అప్పుడప్పుడు పరీక్షించి— యోగ్యతాపత్రముల నొసగుటకై జిల్లాకలెక్టరుగారికి సిఫార్సు చేయవలెననియు తీర్మానింపబడెను.

జిల్లాకలెక్టర్లు యోగ్యతాపత్రములను ప్రసాదించుటకు ప్రభుత్వమువారు అధికారము ఇవ్వవలెనని కోరుచూ తీర్మానింపబడెను.

ఈ నవంబరు మాసమంతయు, రాయచోటి తాలూకాలో విరివిగా యుద్ధప్రచారము సాగింపవలెననియు, ఆ తాలూకాలో జరుగు సభలకు జిల్లాకలెక్టరుగారు అధ్యక్షత వహింపవలెననియు తీర్మానింపబడెను.

* * *

కారాగృహ శిక్ష ననుభవించిన నేరస్థుల సహాయ సంఘము

కడప, నవంబరు 3:— పై సంఘము ఈ దినము జిల్లా కలెక్టరుగారైన శ్రీ యస్. రంగనాథన్ గారి అధ్యక్షత క్రింద సమావేశమై, కడప జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు న్యాయమార్గమున జీవితము గడుపుటకు 15 మంది కారాగృహ శిక్ష ననుభవించినవారికి రు 38/- ఇవ్వవలెనని గావించిన తీర్మానము ఆమోదింపబడి ఆ మొత్తము మంజూరు చేయబడెను.

కడప సబ్ జయిలులోయున్న ఖైదీలకు నీతిమార్గములపై ఉపన్యాసముల నొసగుటకై, రోమన్ కాథలిక్ ఫాదరీగారైన క్రంబిన్ గారికి, పై సంఘ కార్యదర్శిగారైన శ్రీ బి. సుబ్బారావుగారికి అనుమతి యొసగబడెను. శ్రీ సుబ్బారావుగారు ఈ జిల్లాలోని ఇతర సబ్ జయిలులలో ఉపన్యాసముల నొసగుటకు తగుమైనవారి పేర్లను సూచింపుమని కోరబడెను. (ఒ. వి)

* * *

నాన్ గజిటెడ్ ఆఫీసర్ల సమావేశము

కడప, నవంబరు 3:— నిన్న కడపజిల్లా నాన్ గజిటెడ్ ఆఫీసర్ల సమావేశము జరిగెను. చెన్నరాష్ట్ర నాన్ గజిటెడ్ ఆఫీసర్ల సంఘ అధ్యక్షులైన శ్రీ పోలిరెడ్డిగారు అధ్యక్షతవహించి, ప్రతిజిల్లాలోను అట్టి సంఘములను స్థాపింపవలసిన ఆవశ్యకతను విపులముగా ఉపన్యసించిరి. పిదప కడపజిల్లాకంతయు ఒక నాన్ గజిటెడ్ ఆఫీసర్ల సంఘము స్థాపింపబడెను.

శ్రీయుతులు సి. ముత్తురామకృష్ణన్, ఎం. ఏ. హుజూరు సిరస్తదారుగారు, బి. రామిరెడ్డి, అఫిషల్ రిసీవరుగారు, శ్రీ. డి సీతారామయ్య, హుజూరు హెడ్ గుమాస్తాగారు, అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులుగాను కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి:—

కడప ప్రెజిడెన్సీ డిప్యూటీ కలెక్టరుగారైన శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తిగారు "సివిల్ సర్వీసు ఆఫీసర్ల క్లబ్బును" ప్రారంభించిరి. ఆ క్లబ్బుకు హుజూరు సిరస్తదారుగారైన శ్రీ ముత్తురామకృష్ణన్ గారు అధ్యక్షులుగాను సబ్ మేజస్ట్రీటుగారైన శ్రీ పున్నయ్యనాయుడుగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

22వ ఆంధ్రమహాసభ

ప్రతినిధులను ఎన్నుకొనుటకు గడువు

నవంబరు 12కు మార్చబడుట

విశాఖపట్నం, నవంబరు 4:— విశాఖపట్నంలో జరుగనున్న ఆంధ్రమహాసభకు పంపబడు ప్రతినిధులపేర్లను ఈనెల 5వ తేదిలోపుగ తెలుపవలెనని సన్మానసంఘమువారు ప్రకటించియుండిరి. ఇంకను అన్ని ప్రాంతములనుండి ప్రతినిధుల పేర్లు రానందున ఈ గడువు వారముదినములు అనగా నవంబరు 12వ తేదికి పొడిగింపబడినదని సన్మాన సంఘం కార్యదర్శి ప్రకటించుచున్నారు.

బాపట్ల పంచాయితీబోర్డు ధనాపహారణం కేసు

మాజీ అధ్యక్షునికి శిక్షవిధింపబడుట

ఒంగోలు, నవంబరు 2:— ఒంగోలు జాయింటు మేజస్ట్రేటు కె. కె. దాస్ ఐ. సి. ఎస్. గారు బాపట్ల పంచాయతీబోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ ఆవుల సుదర్శనరావుగారిపై తేబడిన పంచాయతీ బోర్డు ధనాపహారణము కేసును విచారించి 29-10-41 తేదీన తీర్పుచెప్పుచు ముద్దాయి ఐ. పి. సి 409 సెక్షనుక్రింద నేరస్థునిగా నిర్ణయించి ఒక సంవత్సరము కఠినశిక్ష విధించి 'బి' తరగతి నొసంగిరి.

కేసువివరములు

26-4-40 తేదీవరకు బాపట్లపంచాయతీ బోర్డునకు ఒకటవ ముద్దాయి శ్రీ ఆవుల సుదర్శనరావుగారు అధ్యక్షులుగను, 2 వ ముద్దాయి జి. సారంగధర్ గారు ఆఫీసు హెడ్ గుమాస్తాగా పనిచేసియుండిరి. వీరు ఆఫీసులోనున్న కాలమందు 626-7-0 లకు లెక్క చెప్పక నమ్మకద్రోహముగావించిరని 17-1-41 తేదీన పోలీసువారిచే కేసు పెట్టబడెను. పైమొత్తములో 404-7-0 లెక్కలలో తరుసబడుచున్న దనియు, 222 0-0 లు ఆఫీసు సిబ్బందిజీతములకొరకు ఖాజానా నుండి చెక్కుమార్చి తెప్పించి, సదరు ఉద్యోగియుకు యివ్వనట్లును కేసుపెట్టబడినది. (స్వ. వి.)

ఎలమంచిలి పంచాయితీబోర్డు

ఎలమంచిలి, నవంబరు 3:— నేటి పుదయం జరిగిన పంచాయితీబోర్డు సమావేశమునందు, బోర్డుమెంబర్లు గావించుకొనిన నిర్ణయ ప్రకారము బోర్డు ప్రెసిడెంటు అగు జనాబ్ సిద్దిక్ హుస్సేన్ సాహెబుగారి వుద్యోగ కాలపరిమితి 1 సం॥ రం పూర్తి అయిన కారణమున వారి రాజీనామాను బోర్డు నరు అంగీకరించిరి. వైస్ ప్రెసిడెంటు అగు శ్రీ కొరాడ సత్యనారాయుడుగారు ఛార్జీ పుచ్చుకొని, ప్రెసిడెంటు ఎన్నిక జరుపుటకుగాను ఈనెల 8 తేదీ శనివారం ప్రత్యేక సమావేశము జరుపుటకు మెంబర్లకు నోటీసులు అందజేయుచున్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీ బొమ్మకంటి వెంకట సుబ్రహ్మణ్యంగారి విడుదల

నిడదవోలు, నవంబరు 3:— ఇదివరలో చెన్నపురిలో సత్యాగ్రహం చేసి నాలుగుమాసములు శిక్షను అనుభవించి ఈనెల 1 వ తేదీని బళ్లారి ఆలీపురం జైలునుండి విడుదలయైన శ్రీ బొమ్మకంటి వెంకట సుబ్రహ్మణ్యంగారు నేడిచ్చటకు వచ్చిరి. సి. తరగతిలో నుండుటవలన 30 పౌనులు బరువుతగ్గి అనారోగ్యస్థితిలోనున్నారు. ఆలీపురం జైలులో శ్రీ దండు నారాయణరాజు, గుత్తిరాజు రామమూర్తి, వడ్లపట్ల గంగరాజు గార్లు మున్నగు నాయకులందరును క్షేమముగానున్నారని చెప్పిరి. (స్వ. వి.)

శ్రీ అంజనాదేవి ఆదిఆంధ్ర బాలికా వసతిగృహము

బెజవాడ వర్తక శిఖామణుల విరాళము

బెజవాడ, నవంబరు 3:— కార్యదర్శి శ్రీ వేమూరి కూర్మయ్యగారిట్లు వ్రాయుచున్నారు:- ఈపై వసతిగృహమునకు శ్రీ విజయవాడ స్టేషనరీ అండు ఫాన్సీ గూడ్సు మర్చెంట్సు అసోసియేషను వారు ఈనెల 1 వ తేదీన తమ రెండవ వార్షికోత్సవము జరుపుతూ తలవనితలంపుగా ఈ వసతిగృహమునకు రు 50 లు (ఏబది రూపాయలు) విరాళముగానిచ్చినందులకు కడు వందనీయులు.

యిట్టి విధమునసే యీ పట్టణములోనున్న యితర సంఘములవారుకూడ ఈ బీద బాలికావసతిగృహమునకు తగు సాయము చేయ ప్రార్థన. (స్వ. వి.)

ప॥ గో॥ జిల్లాలో ప్రకాశంగారి పర్యటనము

కాంగ్రెసు ప్రచారకులతో సంభాషణలు

వివిధ సంస్థలను చూచుట

(మా విలేఖరుల పద్దనుండి)

పాలకొల్లు, నవంబరు 4:— తణుకు, పెనుగొండ గ్రామములలో కార్యక్రమము పూర్తిచేసుకొని నిన్నపగలు 12 గంటలకు శ్రీ ప్రకాశంపంతులుగారు పాలకొల్లువచ్చిరి. కళాయి చెరువువద్దకు రాగానే మన్సిపల్ వైసుచైర్మన్ శ్రీ కలగ కుస్నేశ్వరరావుగారును నిర్మాణకార్యక్రమ శాఖ ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ నందివాడ సత్యనారాయణగారును పురపాలక సంఘ సభ్యులును శ్రీ ప్రకాశంపంతులుగారిని పుష్పమాలాలంకృతులను జేసిగౌరవించిబ్యాండు మేళముతో మెయినుబజారమ్మట ఊరేగింపు టుత్సవముతో వైస్ చైర్మనుగారింటికి తీసుకువెళ్ళిరి. పంతులుగారితో కూడా శ్రీయుతులు 1. తంగిరాల వీరరాఘవరావు 2. తాడిమేటి కుటుంబశాస్త్రి 3. ఐ.సి. మల్లిఖార్జునరావు గార్లువచ్చిరి. భోజనానంతరము పాలకొల్లు కాంగ్రెసు పురపాలకసంఘ సభ్యుల పార్టీసమావేశము వైసుచైర్మన్ గారి మేడమీద శ్రీ పంతులుగారి అధ్యక్షతను జరిగెను. దాదాపు 2 గంటలవరకూ ముఖ్యవిషయాలనుగురించి చర్చజరిగెను.

బహిరంగసభ

నూలువడుకు ప్రదర్శనము

పార్టీసమావేశానంతరము 'మనోరంజన్' టాకీస్ హాలులో నూలువడుకు ప్రదర్శనము, బహిరంగసభలు జరుపబడెను. నిన్న కార్తిక సోమవారము, పైగా కార్తికపూర్ణిమఅయినను నూలువడుకు ప్రదర్శనములో ఉపవాసవ్రతమును ఆచరించుచున్న స్త్రీలు కూడా పాల్గొనిరి. 75 రాట్నములపై పన్నని నూలు దీయు ప్రదర్శనము స్త్రీలచే జరుపబడెను.

ప్రదర్శనానంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీ ప్రకాశంపంతులుగా రుపన్యసించుచు నిర్మాణ కార్యక్రమ ప్రాముఖ్యమును గురించియు మహాత్మునినాయకత్వమును గురించియు చెప్పిరి. డిటిన్యూల విషయమున ప్రభుత్వమువారు అనుసరించుచున్న విధానమును తీవ్రముగ ఖండించిరి. ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ స్వీకరణము కేవలము నిరుపయోగమని పంతులుగారు అభిప్రాయం తెలిపిరి.

తరువాతను దాదాపు 25 మంది కాంగ్రెసు వర్కరులు వైసుచైర్మన్ గారి మేడమైన సమావేశ మయినారు. ఈ సమావేశములో సంభాషణలు జరుపుతూ రాత్రి గం. 7 ల వరకూ యిక్కడనే వున్నారు. ఇక్కడనుంచి బహిరంగసభలో మాట్లాడుటకు నర్సాపురం వెళ్లిరి. రాత్రికి తిర్గి పాలకొల్లు వచ్చిరి.

నిడదవోలు

నిడదవోలు, నవంబరు 2:— నేటిరాత్రి కలకత్తామెయిలులో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు యిక్కడకు వచ్చారు. వారితో కూడ శ్రీ తంగిరాల రాఘవరావుగారును, జిల్లాకాంగ్రెసు ఏజంటు శ్రీ తోలేటి పేర్రాజుకూడా వచ్చారు. శ్రీ ప్రకాశం పంతులుగారిని దర్శించి, వారి సందేశమును వినుటకు చుట్టుపట్ల చాలాగ్రామములనుండి వందలకొలది ప్రజలు వచ్చారు. శ్రీ పంతులుగారు బండి దిగగానే కొవ్వూరుతాలూకా పక్షమున తాలూకా కాంగ్రెసు యేజంటు శ్రీ విశాల పురుషోత్తంగారును, నిడదవోలు పౌరులపక్షమున శ్రీ ఐ. సి. మల్లిఖార్జునరావుగారును, పత్రికారచయితలపక్షమున శ్రీ నిడదవోలు వేంకటరావుగారును పూలమాలలను, ఖద్దరుదండలను సమర్పించిరి. శ్రీ పంతులుగారు గాంధిచౌకులో సమావేశమైన మహాసభయందు గంటన్నరకాలము మహోపన్యాసము గావించిరి.

ఈరాత్రి ఐ. సి. మల్లికార్జున రావుగారు ప్రకాశంపంతులువారికిని, తక్కిన మిత్రులకును విందుచేసిరి. భోజనానంతరము తాలూకా కాంగ్రెసు వర్కర్ల సమావేశము జరిగినది. వారికందరకును శ్రీ పంతులుగారు తగుమైన సలహాల నొసంగిరి.

విజ్ఞానం కెమికల్ ఇండస్ట్రీసు

నిడదవోలు నవంబరు 3— శ్రీ పంతులుగారు విజ్ఞానం కెమికల్ ఇండస్ట్రీసువారి ఆహ్వానముకే నేటి యుదయము నసే వారి కర్మాగారములకేగిరి. ద్వారమువద్ద ఆచార్య శ్రీ కాళీపట్నము కొండయ్య యమ్. యస్. సి. గారును, శ్రీ దేవులపల్లి శ్రీరామమూర్తి యమ్, యస్. సి. గారును శ్రీపంతులువారి కెదురువచ్చి పూలమాలల సమర్పించి కర్మాగారములో వారు చేయుచున్న రసాయనిక పదార్థ యుత్పత్తి నిగూర్చి నరసాయనిక పదార్థములు తయారుచేయుచున్నప్పుడు వాటి వి-



తెల్ల రోజాపువ్వుయొక్క వాసనను గలది... మందమారుతమువలె బడలికను పోగొట్టును



దీని వాసన దీనియందే చూడవచ్చును. మనోహరమైన, ఉల్లాసము గలుగజేయు, అద్భుతమైన దీని వాసన ఇంపైన రోజామొగ్గల వాసనవంటిది. చల్లని గాలి ఎట్లు బడలికను పోగొట్టునో ఆలాగే ఈ వైట్ రోసు సోపు శ్రమను పరిహారముచేయును. దీనితో ఒకతడవ స్నానము చేసినతోడనే, క్రొత్త బలమును, యౌవనమును, అందమును పొందెదవు. చాల తక్కువవెలకు, చాల సుఖమును గలుగజేయు ఈ సోపును నీవు పొందవచ్చును. ప్రతి ఒక్క మానవునకు తగిన శ్రేష్ఠమైన సోపు ఇది.

VINOLIA WHITE ROSE SOAP

VINOLIA CO. LIMITED, LONDON, ENGLAND VWR. 6-472-55 TL

విశేషమైన భద్రతగల బిడ్డల ఆహారము

Glaxo గ్లాక్సో

వైద్యప్రపంచముచే ఆమోదింపబడినది.

నరసారావుపేట మునిసిపాలిటీ

అధ్యక్షుని రాజీనామా

నరసారావుపేట, నవంబరు 3:— నిన్నటిదినం జరిగిన నరసారావుపేట మునిసిపలు సంఘ సమావేశములో చేర్మెను శ్రీపాటిమళ్ల సుబ్బరావుగారు కాంగ్రెసువారి ఉత్తరువుల ననుసరించి తాను అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చుచున్నట్లు ప్రకటించి తనకు అన్ని విధముల తోడ్పడిన సోదర సభ్యులకు కృతజ్ఞత తెలిపిరి. సభ్యులు చేర్మెనుగారిని ప్రశంసించుచు ఉపన్యసించిరి. (స్వ. వి.)

ఆంధ్ర మహిళాసభ

ఆంధ్ర మహిళాసభ 12 వ తేదీకి మార్చినటు కాకినాడనుంచి నేడు పాపాయమ్మగారు తంతి నంపిరి.

ధావస్థా భేదములను గూర్చియు వివరముగా జెప్పిరి. విద్యాధికులైయుండి యుద్యోగములకొరకు ప్రాకులాడక తమవిద్యను, విత్తమును దేశోపయోగకరములగు పరిశ్రమలలో వినియోగించుచున్నందులకు మహదానంద భరితులగుచు శ్రీరామమూర్తి, కొండయ్య గార్ల నెంతయో పంతులుగారు అభినందించిరి. విజ్ఞానం కెమికల్ ఇండస్ట్రీసువారు శ్రీ పంతులువారికిని, తక్కిన మిత్రులకును ఉపహారవిందొనర్చిరి. కొండయ్యగారు తమ కర్మాగారములో పనిచేయుచున్న మేనేజరుగారగు కె. భానుమూర్తిపంతులుగారిని,మరియితర సిబ్బందిని ప్రకాశంపంతులుగారికెరుక పరిచిరి.

అనంతరము ప్రకాశంపంతులుగారికక్కడినుండి తంగిరాల రాఘవరావు, తోలేటి పేర్రాజు గార్లతోకూడ తణుకు, పాలకొల్లు గ్రామములకేగిరి. శ్రీపంతులుగారి గౌరవార్థము విజ్ఞానం కెమికల్ ఇండస్ట్రీసువారు తమకార్యాలయములకు సెలవొసంగిరి.

రైల్వే పనివారలు కరవుబత్తా కోరుట

బిట్రగుంట, నవంబరు 1:— నిన్నటిదినము సాయంత్రము చింతా వెంకన్నగారి అధ్యక్షతను జరిగిన రయిల్వేపనివారల సభలో అధిక కరువు బత్తాను యిచ్చుటలో అలస్యముచూపు గవర్నమెంటు యొక్క రీతిని ఖండించుచు అఖిల భారత రైల్వే సమ్మేళనమువారు అధిక కరువు బత్తాను కోరుటను యీ సభవారు బలపరచుచు తీర్మానించిరి. (ఒ. వి.)

అ॥ భా॥ గ్రామోద్యోగసంఘ తెలుగు ప్రచురణలు

వార్ధా, నవంబరు 2:— అఖిలభారత గ్రామోద్యోగ సంఘము (వార్ధా) వారి ప్రచురణలు తెలుగుభాషలో నున్నవా యని 15 దినములక్రితము ఒకరు 'ఆంధ్రపత్రికలో' వ్రాసియున్నారు. యీ విషయముపై ప్రధానకార్యదర్శి డాక్టరు కుమారప్ప గారిని అడుగగా కొన్ని గుంటూరు వినయాశ్రమమునకు చెందిన గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ప్రచురించిరని తెలిపిరి. (స్వ. వి.)

శ్రీ కాళహస్తిలో ఆర్యవైశ్య సంఘము

"కాళహస్తి పురమున కొత్తపేటలో "ఆర్యవైశ్య సంఘము" 24-6-41 తేదీన శ్రీయుత పి. ఆదినారాయణ మూర్తిగారు మెడికల్ ఆఫీసరువారి అధ్యక్షతక్రింద స్థాపింపబడెను. పురవైశ్యు లెల్లరు హాజరైరి. ప్రతి అమావాస్యనాడు ఆర్యవైశ్యులు యేబదిమందికి తక్కువలేక హాజరైరి. గత సమావేశములో నవంబరు 7 వ తేదీన వ్యాయామ సంఘము స్థాపించుటకు అధ్యక్షులవారిచే తీర్మానింపబడెను. (స్వ. వి)

గనులలో పనిచేయు స్త్రీలకు సౌకర్యములు

ప్రసూతికి పూర్వము, తరువాత జీతముతో సెలవిచ్చు యేర్పాటు

భారతశాసనసభలో బిల్లు ఆమోదింపబడుట

జోషీగారి సవరణలకు ప్రతిఘటనము

న్యూఢిల్లీ, నవంబరు 5:—

గనులలో పనిచేయు స్త్రీలు గర్భిణులైనప్పుడు, ప్రసవించినప్పుడు, వారికొసంగవలసిన సౌకర్యములను తెలుపు బిల్లును నేడు భారతశాసనసభలో కార్మికశాఖ కార్యదర్శి ప్రయరుగారు ప్రతిపాదింపగా సభవారు అందుపై చర్చ జరిపిరి.

స్త్రీలకొసంగబడు సౌకర్యము లేవనగా:- ప్రసూతితరువాత నాల్గువారములవరకు ఒక స్త్రీని పనిలోనికిరానివ్వరాదు. ప్రసవమునకు పూర్వము ఒకనెల ఆమెకు సెలవివ్వవలెను. ప్రసవించిన తారీకుకు పూర్వము ఒక స్త్రీ 9 నెలలు పనిలో నుండియున్నచో ప్రసూతికిపూర్వము ఆమెకిచ్చిన నాల్గువారముల సెలవుకు ప్రసూతికితరువాత యిచ్చిన నాల్గువారముల సెలవుకు రోజుకు 0-8-0 చొప్పున ఆమెకు చెల్లింపబడవలెను.

బిల్లుకు అన్నిపక్షములవారి ఆమోదము

ఐరోపీయుగ్రూపుతోసహా సభలోని అన్ని పక్షములవారును బిల్లుకు అంగీకారము దెలిపిరి. కాని క్లాజులపై చర్చజరిగినప్పుడు జోషీ, జమ్నాదాసు మెహతాగారలు ప్రతిపాదించిన సవరణలు ఐరోపీయగ్రూపువారిచేతను, సర్ హెన్రీగిడ్నీగారిచేతను ప్రతిఘటింపబడెను.

బిల్లుయొక్క మొదటిక్లాజుపై చర్చజరిగినప్పుడు, భారతదేశగనులలో 50 వేలమంది స్త్రీలు పనిచేయుచుండిరనియు, అందులో 28 వేలమంది బొగ్గుగనులలోను తక్కినవారు ఇతరగనులలోను పనిచేయుచుండిరనియు ప్రయరుగారు చెప్పిరి.

జోషీ సవరణ

ప్రసూతికిపూర్వము నాల్గువారముల సెలవు చాలదనియు, 6 వారములు సెలవుండవలెననియు జోషీగారు సవరణ ప్రతిపాదించిరి. గిడ్నీగారు సవరణను ప్రతిఘటించిరి. సవరణ వోటులేకుండ నిరాకరింపబడెను.

జోషీగారు సవరణ ప్రతిపాదించుచు, అంతర్జాతీయ కన్వెన్షను ప్రకారము 6 వారములు సెలవివ్వవలెనని యున్నదనియు, అదిగాక ప్రసూతికి తరువాత 40 రోజులవరకు భారతదేశములో స్త్రీలు వెలుపలికివచ్చి పనులు చేయరనియు చెప్పెను. నాల్గువారముల హద్దును యేర్పరుచుటయందు ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయప్రభుత్వముల ఆచారము నవలంబించుచుండిరనియు, రాష్ట్రీయప్రభుత్వము లవలంబించిన మార్గము మంచిదికాదనియు జోషీగారనిరి. రాష్ట్రీయప్రభుత్వములును, ఇండియాప్రభుత్వమువారును కలిసి అభివృద్ధికి తోడ్పడుటకు బదులు, అభివృద్ధి నిరోధకముగా వ్యవహరించుచుండిరని జోషీగారనిరి.

సవరణకు ఆమోదము

లాల్ చందు నెవల్ రాయ్, జమ్నాదాసు మెహతా, అబ్దుల్ రషీద్ చౌదరీగారలు జోషీగారి సవరణను సమర్థించిరి.

ప్రయరుగారి సంజాయిషీ

ఇండియాప్రభుత్వమువారు, రాష్ట్రీయప్రభుత్వములుకలిసి అభివృద్ధినిరోధము గావించుచుండిరను వాదమును ప్రయరుగారు నిరాకరించిరి. జోషీగారు ఉదాహరించిన అంతర్జాతీయకన్వెన్షనును జర్మనీయు, ఇతరదేశములును ధృవపరిచినను, గర్భిణులకు, ప్రసూతలకు సౌకర్యములిచ్చువిషయమున ఇండియాప్రభుత్వముపోయినంతదూరము గూడ కొన్ని ప్రభుత్వములు వెళ్లియుండలేదని ఆయన చెప్పెను. ఆరువారములు పనిచేయకుండ కూర్చుండుటకు స్త్రీలు అంగీకరింతురని సభ్యుల అభిప్రాయమా? విచారణలేకుండ యిట్టి నిర్ణయముగావించుట సమంజసమా? అని ప్రయరుగారడిగిరి.

గిడ్నీగారి ప్రతిఘటన

సర్ హెన్రీగిడ్నీగారు ప్రతిఘటించుచు, జర్మనీ అంతర్జాతీయకన్వెన్షనును ఆమోదించుటంత ముఖ్యముకాదని చెప్పెను. 'కల్చరు' అనుమాట 'సి'తో ప్రారంభమగుటకుబదులు జర్మన్ భాషలో 'క'తో ప్రారంభమగుచుండెను. ఎందువలన? ఇంగ్లండుకు సముద్రాధిపత్యముండుటవలననిగిడ్నీగారనగా సభాసదులు నవ్విరి.

వైద్యపరీక్ష ఖర్చు

"వైద్యపరీక్షయొక్క ఖర్చును యిచ్చుటకు అంగీకరించిన మేనేజరు, యోగ్యతగల వైద్యునిచేతగాని, మంత్రసానిచేతగాని ఆ స్త్రీ పరీక్షింపబడవలెనని కోరవచ్చును. ఇట్టి పరీక్ష చెయించుకొనని ఆ స్త్రీ నిరాకరించినగాని, ఇట్టి పరీక్షలో ఆమె గర్భిణికాదని తేలినగాని, ఒక మాసములో ప్రసవింపదని నిర్ణయమైనప్పుడుగాని, సెలవివ్వ నిరాకరింపవచ్చును" అని క్లాజుపై చర్చ జరిగినప్పుడు సభానాయకులకు ఆనీగారు కల్పించుకొని యిట్లు చెప్పెను:—

లేడీ డాక్టరుచేత తప్ప మరెవ్వరి చేతను నేను పరీక్ష చేయించుకొనను అని ఒక స్త్రీ చెప్పినచో, ఆమె అట్లు చెప్పినంతమాత్రముచేత యజమాని సెలవు నిరాకరింపరాదు. యజమాని లేడీ డాక్టరు నేర్పాటు చేయవలెను (కేకలు: వినుడు, వినుడు, మీరు ప్రతిపక్ష వర్గమునన్న సభ్యునివలె మాటలాడుచున్నారు. మా వైపుకు రండు.)

ఈ విషయము ప్రభుత్వమువారి మనస్సుకు పట్టెననియు, స్టేటు కౌన్సిలులో యిందుకు యేర్పాటు చేయబడుననియు ప్రయరుగారు చెప్పిరి.

గర్భిణులకు బోనస్సులు

ఒక స్త్రీ యోగ్యతకల మంత్రసానినిగాని, ప్రసూతి చికిత్సయందు నేర్పరియైన మరెవ్వరినిగాని పిలిపించుకొన్నప్పుడు మూడు రూపాయలకు హెచ్చుకుండ ఆ స్త్రీకి బోనస్సు యివ్వవలెను అని లెజిస్లేటివ్ డిపార్టుమెంటు కార్యదర్శి సర్ జార్జి స్పెన్సు ప్రతిపాదించిన ఒక క్రొత్త క్లాజును సభవారు అంగీకరించిరి.

కేంద్ర ప్రభుత్వమువారు అంగీకరించిన యేర్పాటుల ననుసరించి యజమాని మంత్రసానినిగాని, ప్రసూతి చికిత్సలో నేర్పరియైన మరెవ్వరినిగాని యేర్పాటుచేయుచో మూడు రూపాయల బోనస్సు నివ్వనక్కరలేదు అని మిల్లరుగారు క్లాజుకు ఒకసవరణ చెప్పిరి.

ఈసవరణను ప్రయరుగారు అంగీకరించిరి. స్త్రీలు నవీనవైద్యచికిత్స చేయించుకొనుట తమ ఉద్దేశ్యమనియు, ఈ సవరణవలన తమ ఉద్దేశ్యమునకు భంగము కలగదనియు ఆయన చెప్పెను. క్రొత్త క్లాజు సవరణగూడ ఆమోదింపబడెను.

బిల్లు ఆమోదింపబడుట

ఇంకా కొంత చర్చయైన తరువాత బిల్లునందలి యితర క్లాజులుగూడ ఆమోదింపబడెను. మిల్లరుగారు ప్రతిపాదించిన ఒక స్వల్ప సవరణ ఆమోదింపబడెను. సవరింపబడిన బిల్లు తరువాత వోటులేకుండ సభవారిచే నామోదింపబడెను.

* * *

ప్రవక్త మహమ్మదుపై అమెరికాపత్రిక ఆరోపణలు

విరామ తీర్మానముపై చర్చ

"రక్తపిపాస, కలరాక్షసుడు, హిట్లరు నెపోలియనుతో పోల్చదగిన వాడుకాడు, మహమ్మదుతో పోల్చదగియున్నాడు మానవకోటిని కొద్దిమంది వ్యక్తుల పరిపాలన క్రిందికి తెచ్చుటకు మహమ్మదు ప్రయత్నించెను. హిట్లరు గూడ అట్లే చేయదలచుచున్నాడు." అని అమెరికా సం॥ రా॥ల యందలి 'సండే మైన్సుపత్రిక' వ్రాసెను. ఇట్లు వ్రాసినందుకు ప్రభుత్వమువారు అసమ్మతి దెలుపకపోయినందుకు గుజ్నవీగారొక సభావిరామ తీర్మానము ప్రతిపాదించిరి.

గుజ్నవీగారి ప్రతిపాదన

ప్రతిపాదన గావించుచు గుజ్నవీగారిట్లు చెప్పిరి:—

హిట్లరును, నాజీలను నాశముచేయ పూనుకొన్నవారికి తోడ్పడెదమని అమెరికా ప్రభుత్వము ప్రకటించియుండగా, ఆ దేశమునందలి ఒక పత్రిక, ఇస్లాము మతప్రవక్తను యీవిధముగా దూషించుట శోచనీయము. హిట్లరు మిత్రమండలి యుద్ధప్రయత్నమునకు గొప్ప ఆటంకము కలిగింపదలచినచో, అమెరికాపత్రికలలో యిట్టివ్రాతలు వ్రాయించుటకంటె మంచిపద్ధతి వేరొకటి యుండెడిది కాదు. మహమ్మదీయ ప్రపంచమంతటియొక్క సానుభూతి ప్రజాప్రతినిధి రాజ్యముల వైపుననున్న సమయమున అమెరికా పత్రిక యొకటి మహమ్మదీయుల మనస్సుకు కష్టముకలిగించుట అత్యంతముశోచనీయము. ఆపత్రిక అవివేకపువ్రాతలను మనము సరకుగొనరాదనియనవచ్చును. కాని ఆపత్రిక వ్రాతవలనకలుగ వలసిన నష్టమేమో కలిగినది. ఆ ప్రకటనను ఢిల్లీ, లాహోరుపత్రికలు ప్రకటించెను. ఆపత్రిక వ్రాసినమాటలకు భారత పత్రికలు కోపమును వెలిబుచ్చెను. మహమ్మదీయులను శాంతింపజేయుటకు ప్రభుత్వమువారేమియు చేయరైరి. మా మత ప్రవక్తకు అగౌరవము కలిగినప్పుడు ప్రపంచములో నేదియు, హిట్లరు ఓటమి సైతము మాకు లెక్కలేదు. మహమ్మదీయుల క్షేమమును విచారింపకపోయినను, తమ క్షేమమునకైనను ప్రభుత్వమువారు అమెరికా పత్రిక వ్రాసిన వ్రాతలకు అసమ్మతి దెలిపి, పత్రిక క్షమాపణకోరి, వ్యాసమును ఉపసంహరించుకొనవలెనని కోరియుండవలసినది.

అబ్దుర్ రషీద్ చౌదరీ

అబ్దుర్ రషీద్ చౌదరీగారు ప్రతిపాదనను సమర్థించుచు, పత్రికలో గావింపబడియుండిన ఆరోపణలు కీ॥ శే॥ లోధియను ప్రభువుగావించెననియు, లోధియను ప్రభువంతటివారు యిట్టి వ్రాతలు వ్రాయుట శోచనీయమనియు చెప్పెను.

లోధియను ప్రభువు పోక సంవత్సరము క్రిందట చనిపోయెను గదా! ఆయన ఈ వ్యాసమెట్లు వ్రాసియుండును. అని కారోగారడిగిరి.

మహమ్మదీయ మత ప్రవక్త విషయమై గావింపబడిన ప్రకటన లోధియను ప్రభువుచే గావింపబడెనని వ్యాసములో నే కలదు. కాని నేను మాత్రము దానిని నమ్మలేదు. కనుక నాఉపన్యాసములో నేను అతని పేరెత్తలేదు అని సర్ గుజ్నవీగారనిరి.

లోధియను ప్రభువు నావిషయమై ప్రస్తావింపవలదని సభాధ్యక్షుడు కోరగా చౌదరీగారందుల కంగీకరించిరి. మీ మత ప్రవక్త ఆదర్శప్రాయుడు. మానవకోటి అనుసరింపదగిన ఉత్తమసూత్రములను, నియమములను ఆయన ఉపదేశించెను. అని చౌదరీగారనిరి.

ప్రభుత్వప్రత్యుత్తరము

చర్చకు ప్రత్యుత్తరమొసంగుచు విదేశాంగ వ్యవహారముల కార్యదర్శి కారోగారిట్లు చెప్పిరి:—

ఈ విరామతీర్మానము ఈ సభలో ప్రతిపాదింపబడవలసినదిగాదు. ప్రభుత్వమువారి నుద్దేశించిగూడ అది చేయబడవలసినదిగాదు. ఆ వ్రాతలు వ్రాసిన అమెరికాపత్రికవారి నుద్దేశించి గావింపబడవలసియున్నది. అమెరికాయందలి ప్రతి పట్టణములోను సండే న్యూస్ అను పత్రికలు కలవు, వీనిలో నేది యిట్టి అధ్వాన్నపు వ్యాసము వ్రాసెనో నేను చెప్పజాలను. నాకు తెలిసినంతవరకు యిట్టి వ్రాతలు వ్రాయుపత్రిక న్యూయార్కులో కలదు. దానికి చాల ప్రచారముగూడ నున్నది. ప్రజలలో సంచలనము కలిగించు వ్రాతలనది వ్రాయుచుండును. ఈ వ్యాసము అసలు ప్రచురింపబడెనా అను విషయము నిశ్చితముగా తెలియనప్పుడు ప్రభుత్వమువారు అసమ్మతి యెట్లు తెలుపగలరు? ఈ చర్చను ప్రభుత్వమువారు అమెరికా ప్రభుత్వమువారికి పంపవలసియున్నను ఏతారీఖున ఆ వ్యాసము ప్రచురింపబడెనో వారు తెలియగోరెదరుగదా.

సర్ గుజ్నవీ: 1941 సం॥ ఏప్రెల్ 27 తేదీన వ్యాసము ప్రకటింపబడెను.

కారోగారు: ఈవిరామ తీర్మానమువలన వ్యాసమునకు ప్రాముఖ్యము కలిగినది. ఈ విరామ తీర్మానమువలననే యిట్టి వ్యాసమొకటి వ్రాయబడెనని నాకు తెలియవచ్చెను. మతస్థాపకుని దూషించు యిట్టి వ్రాతలను సరసులగువా రందరు ఖండింతురు. అందుకు సందేహము లేదు. నింద గర్భితములగు యిట్టి వ్యాసములకు ప్రాముఖ్య మొసంగుటవలన నెవ్వరికి ప్రయోజన ముండదు. ఇది ప్రచారమగును. గొప్ప విషయములను వ్రాయని ఒక పత్రికలోని వ్యాసములకు ప్రాముఖ్యమొసంగి, పత్రిక వ్రాసిన భావములను ప్రచారము చేయుట ఉచితమా? పత్రిక వ్రాసిన దానిని గమనింపకుండుట సమంజసముకాదా! ఇట్టి మానవులవల్లనే మతస్థాపకులకు గౌరవము కలుగును. ఇట్టి వ్రాతలెన్నియైనను వారినంటవు. ఈ చర్చను అమెరికాకు పంపుటయే సభవారి ఉద్దేశ్యమైనచో పత్రిక యేతారీఖున ప్రచురింపబడెనో నిశ్చయముగా తెలియదని నేను చెప్పిన మాటలకులోబడి సరియైన పద్ధతి చర్చను సర్ జి. ఎస్. బాజ్‌పాయ్ గారికి పంపుటయగును. ఇదియే సభవారి ఉద్దేశ్యమైనచో ఆక్షేపణయేమియు నాకు కనబడుటలేదు. ఈ సవరణపై ప్రతిపాదకుడు తన ప్రతిపాదనమును ఉపసంహరించుకొనుగాకయని కోరుచున్నాను.

సర్ గుజ్నవీ

"ఈ ప్రతిపాదనమును తీసికొనిరాకపోయినచో అమెరికాపత్రిక యిట్టి వ్యాసము వ్రాసినట్లు యెవ్వరికిని తెలియదు. ఈ ప్రతిపాదనము గావించి వ్యాసమును ప్రజలలో వ్యాపించినట్లు చేయుచున్నారు అని చెప్పబడిన వాక్యములను సర్ గుజ్నవీగారు నిరాకరించిరి. "భారతదేశములో నాల్గుకొలది పత్రికలు ఈ వ్యాసమును ప్రచురించెను. ఈ వ్యాసమును ప్రచురించిన పత్రికల పేర్లు 50 నేను తెలుపగలను. ఐనను, కారోగారు సభాముఖమున గావించిన వాగ్దానమును పాటించి, నేను ప్రతిపాదనమును ఉపసంహరించుకొనుచున్నాను" అని సర్ ఏ.హెచ్. గుజ్నవీగారు చెప్పిరి.

సభ శుక్రవారమువరకు ఆపుచేయబడెను. (అ. ప్రె.)

కొయలిషనుపార్టీ కాంగ్రెసు యం. యల్. ఏ. లు

అసెంబ్లీ స్థానాలకు రాజీనామా నివ్వవలెను

శ్రీ గోదావరి మిస్రాగారికి సర్దారుపటేలు తంతి

వార్ధా, నవంబరు 5:—

ఒరిస్సాలో మంత్రివర్గం స్థాపించే యత్నములో జోక్యం కలుగజేసుకొనుచూ ప్రస్తుతం పూరీలోనున్న ఒరిస్సా అసెంబ్లీసభ్యుడు శ్రీ గోదావరి మిస్రాగారును యీకార్యమున తోడుగానున్న యితర కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులును తమ సభ్యత్వానికి రాజీనామా నివ్వవలెనని కోరుచూ కాంగ్రెసు పార్లమెంటరీ ఉపసంఘాధ్యక్షుడు సర్దారు వల్లభాయి పటేలుగారు శ్రీ మిస్రాగారికి తంతివార్త పంపారని తెలుస్తున్నది.

ఆతంతిలో యీలా తెలుపబడెను. "మీ అసెంబ్లీ పార్టీయొక్క నిర్ణయమును, కాంగ్రెసు కార్యవర్గంయొక్క ఆదేశమును తిరస్కరించి మీరు మంత్రివర్గమును స్థాపించటానికి పూనుకొనుచున్నందున ఎన్నికలపుడు మీరును యితర సభ్యులును యిచ్చిన ప్రమాణం మేరకు వెంటనే మీ అసెంబ్లీ సభ్యత్వాలకు రాజీనామా నివ్వవలెననికోరుచున్నాను. దయతో రాజీనామా నివ్వండి."

(అ. ప్రె.)

డా॥ సుబ్బరాయన్ గారు మళ్లీ సత్యాగ్రహం చేస్తారు

మహాత్మునితో సంప్రదింపు

వర్ధా, నవంబర్ 5:—

మదరాసు మాజీమంత్రి డా॥ పి. సుబ్బరాయన్ గారు మహాత్మాగాంధిగారిని దర్శించి సంప్రదించిరి.

డా॥ సుబ్బరాయన్ గారు డిశంబరులో మళ్లీ బహుశా సత్యాగ్రహం చేస్తారని తెలుస్తున్నది. (అ. ప్రె.)

17 సత్యాగ్రహుల విడుదల

పూనా, నవంబర్ 5:—

బెల్గాంవారైన 17 మంది సత్యాగ్రహ ఖైదీలు వారల శిక్షాకాలం పూర్తికావటంచేత యరవాడ జెయిలునుండి యీరోజు ఉదయమున విడుదలచేయబడిరి. (అ. ప్రె.)

శ్రీ సత్యమూర్తిగారు

న్యూఢిల్లీ, నవంబరు 5:—

సెంట్రలు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడు శ్రీ యస్. సత్యమూర్తిగారు ఢిల్లీనుండి యీవాళ బయలుదేరవలసియుండెను. కాని యిక్కడ పార్టీసభలో హాజరుకావలసియున్నందున తమ ప్రయాణమును వాయిదావేసిరి. నవంబరు 8 వ తేదీని వారు బొంబాయికివెళ్ల గలరు.

(అ. ప్రె.)

ఆసాము మాజీప్రధాని

వర్ధాకు రమ్మని ఆహ్వానం

వర్ధా, నవంబరు 5:—

జెయిలునుండి విడుదలైన ఆసాము మాజీ ప్రధాని శ్రీ గోపినాథ్ బార్డోలాయిగారు చర్చనిమిత్తమై వర్ధాకు రమ్మని ఆహ్వానింపబడిరని తెలుస్తున్నది. (అ. ప్రె.)

మైసూరు కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

సెక్యూరిటీ చట్టముక్రింద చర్య

బెంగుళూరు, నవంబరు 5:—

మైసూరుసంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హెచ్. సిద్దయ్యగారు మైసూరు పల్లికు సెక్యూరిటీ చట్టముక్రింద మైసూరు నగరానికి 7 మైళ్ల దూరములో బెలగులావద్ద యీవాళ ఉదయము అరెస్టు చేయబడిరి.

శ్రీ సిద్దయ్యగారు మైసూరుకు అపుడు వెళ్లుచుండిరి. వారిని షిమొగ్గాకు పిలుచుకొని పోయెదరనియు వారినివదిలివేయుటనో లేదా నిర్బంధించుటనో అక్కడి అధికారులు ఆలోచించగలరనియు తెలుస్తున్నది. రెండు నెలలవరకు శ్రీ సిద్దయ్యగారు మైసూరు ప్రవేశించరాదని రెండు రోజులక్రిందటనే మైసూరు జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జేసియుండెను.

శ్రీ సిద్దయ్యగారు అరెస్టు చేయబడుటవల్ల కలిగిన పరిస్థితిని ఆలోచించటానికి మైసూరు కాంగ్రెసు కార్యవర్గ ప్రత్యేకసభ నవంబరు 9 వ తేదీని జరుగును. (అ. ప్రె.)

కాంగ్రెసు నాయకత్వము

ప్రవాహమధ్యమున నాయకుని మార్చరాదు

కాంగ్రెసు కార్యక్రమము విషయమై డా॥ పట్టాభి అభిప్రాయము

బందరు, నవంబరు 4:—

వేలూరు సెంట్రలుజెయిలునుండి విడుదలయైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు నిన్న యిచ్చటికి దయచేసిరి. కాంగ్రెస్ కార్యక్రమమును మార్చు టవసరమా కాదా అని ప్రశ్నింపగా డా॥ పట్టాభిగారు ఈవిధముగా చెప్పిరి:—

ఇటీవల మహాత్మునకు గావించిన ప్రకటన తరువాత ఈప్రశ్న వేయుట అనవసరమగుచున్నది. మహాత్ముని ప్రకటన సమగ్రముగాను ఖండితముగాను గూడ నున్నది. కాంగ్రెసు కార్యక్రమమును మార్చుటయున్న, నాయకత్వమునుండి గాంధిమహాత్ముని తొలగించుటయగును. ఆయనను తొలగింపగలవారు దేశమును నడుపగలస్థితిలో లేరు. అదిగాక ప్రవాహమధ్యమున గుఱ్ఱములను మార్చుస్థితి, సేనాపతులను మార్చుస్థితి యింకను రాలేదు. భారతదేశ మింతదురుస్థితికి రాలేదు. దౌర్జన్యయుతములగు యుద్ధములలో సేనాపతులు తగినంతమంది శత్రువులను చంపలేదని వారిపై నేరముమోప వీలగును. అహింసాత్మకమగు పోరాటములలో మనము మనమార్గమును నిర్ణయించుకొని, మనకు వీలైనకాలమును నిర్ణయించుకొని సత్యమునకును, అహింసకును అనుగుణముగా కార్యపద్ధతుల నవలంబింపవలసియున్నది—అని డా॥ పట్టాభిగారనిరి.

పార్లమెంటరీ కార్యక్రమము

కాంగ్రెస్ వారు తిరిగి ఉద్యోగస్వీకారము గావింపవలెనను సూచనపై అభిప్రాయమడుగగా, డా॥ పట్టాభిగారిట్లనిరి:—

"పార్లమెంటరీకార్యక్రమముపై వ్యామోహము పెట్టుకొని, ఆ కార్యక్రమము విరమింపబడుటవలన నష్టపడినవారు మాత్రమే అందు విషయమై మాట్లాడదురు. వ్యామోహములేనివారు, నష్టపడనివారు అందు విషయమై మాట్లాడరు."

(అ. ప్రె.)

భారత అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారి సభ

ఢిల్లీ, నవంబర్ 5:—

ఈవాళ సాయింకాలం యిక్కడ మళ్లీ భారతఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీ వారిసభ జరిగింది. ఈనెల 2 వ తేదీ మొదలు యిక్కడ యీ పార్టీ వారిసభలు జరుగుతున్నాయి. వేరువేరు రాష్ట్రాలలోని కాంగ్రెసువారి అభిప్రాయమును ఆయారాష్ట్రాల ప్రతినిధులు సభలో తెలియజేశారు. రేపటితో సభలు ముగిస్తాయి. రేపు సభలో భూలాభాయి దేశాయిగారున్నూ, సత్యమూర్తిగారున్నూ మాట్లాడుతారని తెలిసింది. తరువాత భూలాభాయిగారు సేవాగ్రామం వెళ్లి భారత అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు అయిదురోజులలోను చేసిన సూచనలను గాంధిమహాత్మునకు తెలియజేస్తారు.

పార్టీ కార్యనిర్వాహకులు

ఈవాళ ఎన్నికలు జరిగాయి. మళ్ళీ భూలాభాయిగారినే నాయకుడుగాను, సత్యమూర్తిగారినే ఉపనాయకుడుగాను, ఆసఫాలీగారినే కార్యదర్శిగాను, సేటు గోవిందదాసుగారినే ట్రెజరరుగాను యెన్నుకున్నారు. శ్రీమతి సుబ్బరాయనుసతి, అబ్దుల్ ఖాయుం, కె. సంతానం, మోహనలాలు శాక్సేనా, శ్రీప్రకాశ, మనుసుబేదారు సర్దారు మంగళసింగు, చౌదరీ రఘువీర నారాయణసింగుగార్లను కార్యసంఘ సభ్యులుగా యెన్నుకున్నారు. (అ. ప్రె.)

చంద్రమౌళిగారి జిల్లాబోర్డు సభ్యత్వము

రద్దుకాలేదని గుంటూరు జిల్లా జడ్జి తీర్పు

గుంటూరు, నవంబరు 5:—

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులుగనుండి సత్యాగ్రహముచేసి కారాగృహమునకు వెళ్లి విడుదలయైవచ్చిన శ్రీ కల్లూరు చంద్రమౌళిగారు గుంటూరు జిల్లాజడ్జి శ్రీ. పి. రాజగోపాలనుగారి ఎదుట తనజిల్లాబోర్డు సభ్యత్వము విషయమై ఒక పెటిషను దాఖలుచేసియుండిరి.

తానవరుసగ జిల్లాబోర్డు మీటింగులకు హాజరుకానప్పటికి లోకలు బోర్డుల చట్టం 57వ సెక్షను తనకు అమలుపరుపబడదనియు, తన సభ్యత్వమును తాను కోల్పోలేదనియు, ఈ విషయమై నిర్ణయ మొసగవలెననియు చంద్రమౌళిగారు పెటిషనులో కోరిరి.

జిల్లాజడ్జిగారు నిన్న టిదినం కేసు విచారించి పెటిషనరు వాదమును అంగీకరించుచు చంద్రమౌళిగారి జిల్లాబోర్డు సభ్యత్వము పోలేదని తీర్పు చెప్పిరి. (స్వ. వి.)

శ్రీ జయప్రకాశ్ కాగితములు

లభించినవిధము

ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, నవంబరు 5:—

ప్రభుత్వమువారు యిట్లు ప్రకటించిరి:—

"జయప్రకాశనారాయణగారి లేఖల గూర్చి పత్రికలలో చాల అపోహలు ప్రకటింపబడినందున ప్రభుత్వంవారు యీ దిగువ వివరములు ప్రకటించదలచిరి.

ఆలేఖలు జయప్రకాశనారాయణగారి చేతులలోనుండియే లాగుకొనబడెను. ఆతడా లేఖలను యితరులకు కనబడకుండా తన భార్యకు అందజేయ ప్రయత్నించుచుండగా చేతులలో నుండి లాగుకొనబడెను. కాని, ఆతని జేబులో నుండి అతనికి తెలియకుండా గాని, అతను యితరవిధానముల పంపుచుండగా రవాణాలో తీసుకొనుటగాని జరుగలేదు. తన భార్యా చూడవచ్చినపుడు జ. ప్ర. నారాయణగారు ఒక కాగితం ప్రక్కనున్న ఉద్యోగికి యిచ్చి, అది తనకాళ్ల కొలతయనియు, క్రొత్తజోడు కొనితెచ్చుటకు తనభార్యకు యిమ్మనియు కోరెను. ఉద్యోగి ఆ కాగితము తీసుకొనుచుండగ, జ॥ ప్ర॥ నారాయణగారు తన మొలలోనుండి మరో కాగితాలకట్ట తీసి తానే స్వయంగా భార్యకు యిచ్చుటకు ప్రయత్నించుచుండెను. అది ధోతిలంగోటాల దిగువనుండి తీసెను. ఆ కాగితాల కట్టనుగూడ తన కిమ్మని ఉద్యోగి అడిగెను కాని నారాయణగారు యివ్వ నిరాకరించి చించిపారేయడానికి ప్రయత్నించెను. అంతట ఉద్యోగి పెనగులాడి వానిచేతులలో నుండి తీసుకొనెను. ఉద్యోగికి కొంచెం గీరుకపోయింది, కాని కాగితాలు చినగలేదు. వెంటనే అవి సూపర్నెంటుకి యివ్వబడెను. సూపర్నెంటు జ॥ ప్ర॥ నారాయణగారిని చూచెను. కాగితాలు నాశనం చేయమని నారాయణగారు కోరిరి. ఇట్టి దొంగపని చేయప్రయత్నించినందుకు వారికి రెండునెలలవరకు బంధుదర్శనంగాని, ఉత్తరాలు వ్రాయుట పుచ్చుకొనుటగాని లేకుండా శిక్షవిధించబడెను. ఆ కాలం పూర్తి అయింది.

సూపర్నెంటు ఖైదీ భార్యతో గూడ మాట్లాడి అడుగగ, తనకేమి ఆకాగితాల విషయం తెలియదనియు, జెయిలు నుండి యేమి తీసుకొనిపోవుటకు తాను ఉద్దేశించలేదనియు ఆమె చెప్పెను. ఆ సంజాయిషీని అంగీకరించి ప్రభుత్వమువారు ఆమెపై యెట్టి నిందమోపలేదు. జరిగిందేమో తెలుపుటకే ప్రకటనయందు విధిలేక ఆమెపేరు పేర్కొనవలసియుండెను. జయప్రకాశ నారాయణగారిని గూర్చి గూడ ప్రభుత్వమువారు ఎట్టి విమర్శ చేయలేదు. వారున్న జెయిలులో నిర్బంధితులు యిందుకుగాను ఎక్కువ చేయలేదు. ఇట్టి పరిస్థితులలో జయప్రకాశ నారాయణగారికి ఆ కాగితాలు చూపి, వారి సంజాయిషీ తీసుకొనవలసిన అగత్యంలేదని గుర్తింపవచ్చును. (అ. ప్రె.)

దేశరక్షణ పౌరుల కర్తవ్యము

రూజ్వెల్టుగారి ప్రబోధము

న్యూయార్కు, నవంబరు 5:—

అమెరికా సంయుక్తరాష్ట్రములపౌరులకలిగిన ఇబ్బందులను సూచించుచు అందుకు సిద్ధముగా నుండవలెనని రూజ్వెల్టుగారిట్లు చెప్పిరి:—

"ప్రతిపౌరుడును దేశరక్షణలో పాల్గొనవలెను. అప్పుడు మనబలము ఐకమత్యము ఇతరులకు బుజువగును. మన స్వాతంత్ర్యమును నిలువబెట్టుకొనుటకు మార్గాంతరము లేదు.

పౌరులలో కార్మికులైనవారు ప్రతిరోజు ఇప్పటికన్న ఎక్కువ గంటలు పనిచేయవలెను. ప్రతిపౌరుడును దేశరక్షణకుపయుక్తమైన కార్యమును దేనినైనను చేయగలుగు శక్తిని అలవరచుకొనవలెను. మనవాకాదుశుపు సైన్యమువృద్ధియైనంతమాత్రమున జాలదు. ప్రతిపౌరుడును దేశరక్షణకు నడుముకట్టనిదే యీవల లాభములేదు"

పౌరులనీవిధముగా ప్రబోధించుచు ప్రచారముకొనసాగించుటకై పౌరరక్షణ వారమును రూజ్వెల్టుగారు ఏర్పాటుచేసిరి.

ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

కాన్బెర్రా, నవంబరు 5:—

మధ్యప్రాచ్యములోను, ఇతరచోట్లను ఉన్న ఆస్ట్రేలియను సైన్యము ఆస్ట్రేలియాకు తిరిగి రావలసినదిగా ఉత్తరువు చేయు సంకల్పములేదని ఆస్ట్రేలియా ప్రధాని కర్టిను గారు పార్లమెంటు ప్రతినిధుల సభలో ప్రకటించిరి.

జబ్బుపడి లేచినతర్వాత త్వరగా బలముపట్టుటకు

వాటర్ బరీస్ కాంపౌండు సేవింపుడు
మలేరియా, విషజ్వరము, శీత విస్ఫోటకము మొదలగు వ్యాధులవలన మీరు బాధపడి, స్వస్థతచెందినతర్వాత సంపూర్ణారోగ్యము బడసి, గోల్పోయినపటుత్వము, ఉత్సాహము సంపాదించుటకుగాను వాటర్ బరీస్ కాంపౌండు బలప్రవర్ధక ఔషధమని మీరు జ్ఞప్తియం దుంచుకొనవలెను.
వాటర్ బరీస్ కాంపౌండులో లోహము, తామ్రము, మాల్టు, లివర్ సారము, బలము, పటుత్వము, నవీనశక్తి మున్నగు చేకూర్చు యాలకవస్తువులు కలవు. శరీరమున రంగు బల మొసంగును. దేహదార్ఢ్యము బడయుటకు తోడ్పడును.

నేడే వాటర్ బరీస్ కాంపౌండు సేవింప ప్రారంభింపుడు. భావి ఆరోగ్య, సౌఖ్యమును స్థిరపరచుకొనుడు. రెండు సైజులు 8 ఔ॥ 16 ఔ॥ సీసాలు.
వాటర్ బరీస్ కాంపౌండు దేహదార్ఢ్యమునకు

ఆంధ్ర నాటకకళా పరిషత్తు - మద్రాసు

ప్రదర్శనములు డిశంబరు 21 వ తేదీ మొదలు 31 వ తేదీవరకు

శ్రీమతి పసుపులేటి కన్నాంబ గారికి సన్మానం

కార్యదర్శి: శ్రీ కొత్తపల్లి లక్ష్మయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

ఆంధ్రనాటకకళాపరిషత్తు 11 వ సమావేశపు ఆహ్వానసంఘమువారి ఆహ్వానాన్ని మన్నించి, వారి వారి ఖర్చులపై మదరాసు వచ్చి, పరిషత్ప్రదర్శనములలో పాల్గొనుటకు, యీ దిగువ నాటకసంఘాలవారు దరఖాస్తులను పంపారు.

1. హిందూపురం, రాయలసీమ నాటకకళాపోషక సంఘము వారు "రజపుత్ర విజయము."
2. ఒంగోలు, యంగ్మెన్సు డ్రమెటిక్ క్లబ్బువారు—"భారతరమణి".
3. సామర్లకోట శ్రీ వాణీనాట్యమండలి వారు "ఆంధ్రశ్రీ"
4. వెంకటగిరి అమెచ్యూర్సు ఆర్టిస్టు అసోసియేషన్ వారు "[illegible]"
5. మదనపల్లి, మానసోల్లాసినీ నాటకసభ వారు "సినీమాయుగం"
6. చిత్తూరు, యువజనసంఘము వారు "శాంతి"
7. బాపట్ల భారతనాట్యమండలి వారు "లేడీ డాక్టరు"
8. రామచంద్రపురం ఆంధ్రవిజ్ఞాన పరిషత్తువారు "సంపదలు"
9. మదనపల్లి, మదనపల్లి అమెచ్యూర్సు వారు "పానపిశాచ వినోదనము"
10. రాజమండ్రి ఆల్బ్రాయూనియన్ డ్రమెటిక్ క్లబ్బువారు "ప్రణయ సామ్రాట్"

ఈ పై నాటకసంఘములవారి దరఖాస్తులను అంగీకరించి వారి నాటకములను డిశంబరు 21 వ తేదీవరకు ఏర్పాటుచేసి, వారి వారి కళాభిజ్ఞతకు తగురీతిగ బహుమానాలను సమర్పించడానికి ఆహ్వానసంఘంవారు నిశ్చయించారు.

ఆంధ్రనాటకకళారంగంలో విశేషఖ్యాతి నార్జించి, తాను ప్రత్యేకంగా ఒక నాటకసంఘాన్ని నిర్వహించి నేడు చలనచిత్రకళా ప్రపంచంలో విశేషకీర్తి పొందివున్న శ్రీమతి పసుపులేటి కన్నాంబగారికి సన్మానపత్రమును సమర్పించడానికి నిశ్చయించారు. పరిషత్ప్రదర్శనములలో పాల్గొనడానికి దరఖాస్తుల గడువు ఈనెల 5 తేదీతో సమాప్తమైనది గాన ఇకమీదట వచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవు.

ఆంధ్రదేశంలో సుప్రసిద్ధులైనవారి భరతనాట్యాలను, భాగవతాలను, [illegible] కలాపాలను, [illegible] ప్రదర్శనాలు జరుపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆహ్వానసంఘంవారు చాలా దీక్షతోను, [illegible] కార్యకలాపాన్ని సాగిస్తున్నారు.

గంటల పంచాంగం

శ్రీవృష సం॥ కార్తీక బ॥ తృతీయ
1941 సం॥ నవంబరు 7 శుక్రవారం
తు॥ తృ ప 11.40 మృగపూర్తి వర్జ్యం ప 10-25 మొ 12-11 కు.
బ॥ చతుర్థి నవంబరు 8 శనివారం
తు॥ చ ప 1-31 మృ ఉ 6 38 వర్జ్యం ప 3-46 మొ 5-31 కు.



ఆంధ్రపత్రిక
1941 సం॥ నవంబరు 6 వ తేది
గురువారము

యుద్ధ మేఘములు

రాయిటర్ విలేఖరి నుడివినట్లు దూరప్రాచ్యమున శాంతి, సంగ్రామములు రెండును త్రాసులో తూగుచున్నవి. ఏ వైపు మొగ్గగునో, పైకి శాంతముగ కన్పించు నీ పరిస్థితి ఎంతలో మారునో యని దూరప్రాచ్యదేశములందలి రణవ్యాపార పారీణులు ఆందోళన చెందుచుండుట సహజము. జపాను పత్రికలు చేయు ఆర్భాటము యావత్తూ పైపటారమే గాని నిజముగ జపాను యుద్ధమున కాయత్తముగ లేదనువారును లేకపోలేదు. ఐనను, టోజోమంత్రివర్గ మేర్పడినది మొదలు జపాను కదన కుతూహల రాగమునే ఆలాపించు చున్న దను మాటను మనము మరువరాదు. ఇదివరలో జపాను రాజ్యాంగవేత్తలు చూపుచువచ్చిన సమరోత్సాహ మంతయు కేవల దంభమే యనుకొనినప్పటికిని, రష్యాయందు జర్మనులదే పైచేయి అగునట్టి సూచనలు కనుపించుటతో జపానుఅధికారుల మాటలను కేవల ప్రగల్భములుగ త్రోసి వేయుటకు వీలుకాదు.

అమెరికా సంయుక్తరాష్ట్రములకును, జపానుకును జరుగుచున్న రాయబారములందు అతిక్లిష్టమైన పరిస్థితు లుదయించినవనియు, జపాను తరపున వెనుక బెర్లినులో రాయబారిగ నుండిన నబురుకురుసు అనువారిని సంయుక్తరాష్ట్రములందలి జపాను రాయబారికి ప్రత్యేక సలహాదారునిగ జపానుప్రభుత్వము పంపెననియు నేటివార్తలు తెలుపుచున్నవి. దూరప్రాచ్యమున శాంతియే రాజ్యమేలునో, లేక అచిర కాలములోనే ఈ భాగము కూడ సమరాంగణముగ మారునో ఈ రాయబారముల ఫలితముపై నాధారపడియుండును. ఈ సంప్రతింపులలో జపాను కోరుచున్న కోర్కెలెవ్వియో 'జపాన్ టైమ్సు అండ్ అడ్వర్టయిజర్' అను పత్రిక బయటపెట్టినది. చైనాప్రభుత్వమునకు ఏదేశముగాని ఆర్థిక, సైనిక సహాయ మేమాత్రము చేయరాదనియు, జపాను చైనాను తనయిచ్ఛ వచ్చిన ట్లుపయోగించుకొనుటకు అభ్యంతరముండ రాదనియు, తూర్పు ఆసియాలో జపాను ఆధిపత్యము నంగీకరింపవలెననియు, ఈ మొదలైన షరతులను జపాను వాంఛించెనట! అమెరికాసంయుక్తరాష్ట్రప్రభుత్వము జపానువారి ఈ గొంతెమ్మ కోరికలను కొనసాగించునని అణుమాత్రమును మేమేకాదు—మరెవ్వరును భావింపజాలరు. అమెరికా జపానులకు ఈ షరతులపై సమాధానము కుదురని పక్షమున......? యుద్ధమనివార్య మగునా? కానిచో మేలే. అగునెడల అమెరికా, బ్రిటను, చైనా, డచ్చి ఈస్టు ఇండీసు (ఏ. బి. సి. డి.) ప్రభుత్వములు సమష్టిగా జపాను నెదుర్కొనుటకు సర్వసంసిద్ధముగ నున్నవనుట నిస్సంశయము.

జపాను థాయిలెండుపై గాని, బర్మాపైగాని దుముక యత్నించినచో బ్రిటనుతో సంఘర్షణతప్పదు. అప్పుడిక యుద్ధము భారత దేశపు తూర్పు సరిహద్దులను తాకినట్లే. అందుచేతనే భారత సర్వసేనానియగు సర్ ఆర్చిబాల్డు వావెల్ గారు బర్మా, మలయా దేశములను సందర్శించి, సింగపూరులోనున్న దూరప్రాచ్యపు సర్వసేనాని సర్ రాబర్టు బ్రూక్ పాప్‌హాం గారితో సంప్రదించి వచ్చుట ఈ సందర్భమున ప్రత్యేకముగ గమనించదగిన విషయము. సమీపప్రాచ్యము మనపాలకులచే భారతదేశమునకు పశ్చిమ సరిహద్దుగ నెట్లు పరిగణింపబడినదో అటులే దూరప్రాచ్యమునందు బర్మా, సింగపూరులు తూర్పు పొలిమేరలుగ నెంచబడుటయం దబ్బుర మేమియు లేదు.

దూరప్రాచ్యమున పరిస్థితు లిట్లుండ ఇండియాకు పశ్చిమోత్తర దిశయందును పరిస్థితులు విషమించుచునే యున్నవి. రష్యా తీవ్రముగ నిరోధించుచుండినను క్రైమియా అచిరకాలముననే జర్మనుల వశమగు సూచనలు పొడగట్టుచున్నవి. క్రైమియాను చేజిక్కించుకొని హిట్లరు కాకసస్‌మీదికి అంగవేయుటకు యత్నించవచ్చును. అప్పుడు ఇరాన్‌లో నున్న బ్రిటిషు సైన్యము లూరకుండజాలవు. ఉత్తరమునుండి రష్యా సేనలును, దక్షిణమునుండి బ్రిటిషు సైన్యములును జర్మనులను చుట్టుముట్టుటకు ప్రయత్నింపవచ్చును. ఈ విధముగ నిచట బ్రిటను, రష్యాలు పరస్పరసహకారముతో యుద్ధమును నిర్వహింపవలసివచ్చును. రష్యా, ఇండియా సైన్యములకు మధ్య సంబంధ మేర్పరుపబడిన దనియు, రష్యా సైనికాధికారి యొకరు శాశ్వతముగ ఇండియాయం దుండుటకు ఏర్పాటు చేయబడె ననియు, భారతసైనికాధికారులను తరుచుగ రష్యాకు వెళ్లివచ్చుచున్నారను విషయమును సర్ ఆర్చిబాల్డువావెల్‌గారు బయటపెట్టిరి. ఇంతవరకు రషియనులు భారతసైన్యముల సహాయము నడుగలేదనియు, అందుచే భారతసైన్యములు రష్యాకు అంపబడలేదని సర్వసేనానిగారు తెల్పిరి. పరిస్థితులను సూక్ష్మముగ నవలోకించినచో అట్టి యవసరము కూడ త్వరలో నేర్పడగలదేమో యని యనుమానించుట సాధ్యమే. ఏమైనను, పశ్చిమోత్తరమున ఇండియా బలయుతముగనే యున్నదని భారత సర్వసేనాని ధైర్యమును పురికొల్పుచున్నాడు. సాహసమే సగము జయము.

కార్మికస్త్రీలకు ప్రసూతిసౌకర్యములు

గనులలో పనిచేయు స్త్రీలకు ప్రసూతి సౌకర్యముల నొసగుటకు, ప్రభుత్వసభ్యుడు నిన్న భారతశాసన సభయందు ప్రతిపాదించిన చట్టమును ఇదివర కెంతయో కాలముక్రిందనే తెచ్చియుండవలసినది. రాయలు కమిషనుసూచనలను పురస్కరించుకొని, ఈ రాష్ట్రమునందును మరి కొన్ని ఇతర రాష్ట్రములందును గూడ ప్రభుత్వములు, ఫ్యాక్టరీలయందు పనిచేయుచుండు స్త్రీలకు, అట్టి సౌకర్యముల నొసగుటకు కొన్నివత్సరముల పూర్వమే శాసనముల గావించి యుండెను. ఫ్యాక్టరీలకును, గనులకును కార్మిక సమస్యలు సంబంధించినంత వరకెక్కువ భేదము లేదు. అట్టిచో, భారతప్రభుత్వమువారు ఇంతవరకు గనులయందు పనిచేయుచుండు స్త్రీల సందర్భమున నిట్టి శాసనము గావించుటయం దింత వెనుకబడుట నిజముగ గర్వింపదగినది గాదు.

ప్రభుత్వమువా రిపుడు తెచ్చిన చట్టప్రకారము గనులయందు పనిజేయు స్త్రీకి ప్రసవమునకు పూర్వము నెలదినములును, అనంతరము నాల్గు వారములును, యజమానులు సెలవు నిచ్చి తీరవలెను. ప్రసవమున పూర్వము వరుసగ తొమ్మిదినెలలకాలము పనియందున్నయెడల, అట్టి స్త్రీకి, ప్రసవపూర్వము నాల్గు వారములును, ప్రసవానంతరము నాల్గు వారములును, యజమానులు, రోజుకు అర్థరూపాయిచొప్పున భత్యము చెల్లింపవలెను. ఈ యేర్పాటు రాష్ట్రీయ ప్రభుత్వములు ఫ్యాక్టరీల సందర్భమున అమలు జరుపుచున్న శాసనములను అనుకరించుచున్నది. కాని, ప్రసవానంతరము నాల్గువారములలో స్త్రీలకు, బరువుపనులను చేయగల శరీరారోగ్యము గలుగదనియు, అధమము ఆరువారములైన వ్యవధియుండవలెననియు, అనుభవజ్ఞులగు వైద్యుల అభిప్రాయము. ఈ విషయమును దీర్ఘముగ పరిశీలించినపిదప, అంతర్జాతీయ కార్మిక సమితివారు, ప్రసవానంతరము స్త్రీలను ఆరువారములవరకు పనిలోనికి దీసుకొనరాదని నిర్ణయించిరి. జర్మనీవంటి దేశము గూడ ఈ నిర్ణయమును ఆమోదించి, తమ దేశమునందు అమలుజరుపుచున్నది. అంతర్జాతీయ కార్మిక సమితియందు సభ్యత్వముగల భారతప్రభుత్వముగూడ, పై నిర్ణయముప్రకారము ప్రసవానంతరము ఆరువారములవరకు సెలవొసగుటకే చట్టమునందు యేర్పాటు చేయవలసినది.

కాని అటుల చేయక, రాష్ట్రీయ ప్రభుత్వములు ఫ్యాక్టరీల సందర్భమున గావించిన పద్ధతినే అనుసరించిరి. అంతర్జాతీయ సంప్రదాయానుసారము ఆరువారముల సెలవొసగవలెనని ఎన్. ఎం. జోషిగారు దెచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వసభ్యుడు ప్రతిఘటించెను. ప్రభుత్వసభ్యు డీసందర్భమున విమర్శలకు సమాధాన మొసగుచు చట్టమున సూచింపబడినమాత్రపు సౌకర్యములను గూడ ఒసగని దేశములు చాల గలవని నుడివెను. ఆ దేశముల ననుసరింప దలచినచో ప్రభుత్వమువా రసలీచట్టమునే దలపెట్టకుండ వచ్చును. అందుచే అది సరియగు సమాధానముగాదు. స్త్రీ కార్మికుల యొక్కయు, శిశువుల యొక్కయు ఆరోగ్యరక్షణ కవసరమని భావించునెడల, ఆరువారముల సెలవు పద్ధతినే ప్రభుత్వమువా రములుజరుపుటకు సంశయించి యుండరాదు. అంతియగాక, గనులయందలి పనులకును ఫ్యాక్టరీలయందలి పనులకును చాల భేదము గలదు. గనులలో పనిచేయుట చాల భారమైనది. అందును భూగర్భమున పనిచేయుట చాల ప్రమాదకరము. ఇట్టి స్థితిలో, ఫ్యాక్టరీ పనివారల విషయమెటులున్నను గనులలోపనిచేయు స్త్రీల సందర్భమున ప్రసూతి స్త్రీలకుతగినంత విశ్రాంతి యవసరమని గుర్తించి యుండవలసినది.

రాజకీయ ఖైదీల విడుదల జరుగునా?

వైస్రాయి కౌన్సిలుసభ్యుల ఆలోచనలు

బర్మా ఒడంబడికపై పట్టుదల

(ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, నవంబరు 5:—

రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగావున్న భారతీయులలో అనధికారులందరు కలిపిపనిచేస్తున్నారు. రాజకీయ ఖైదీలవిడుదల మొదలైన అనేకముఖ్యవిషయములను గురించి వీరాలోచిస్తున్నారు. దీని ఫలితంగానే నిన్న భారతఅసెంబ్లీలో దేశాంతర భారతీయశాఖాసభ్యుడు ఇండియా-బర్మా ఇమ్మిగ్రేషను వడంబడికను సమర్థించలేదు. దీనిలో మార్పులు చేయబడడానికి దొరతనంవారు ప్రయత్నిస్తున్నారని అనీగారు చెప్పారు. దీనినిగురించి భారత అసెంబ్లీవారున్నూ, రాజప్రతినిధి కార్యసంఘంవారున్నూ యేకాభిప్రాయులైనందున దీనిని ప్రస్తుతం స్థిరపరచవద్దని ఇండియా దొరతనంవారు చేసిన సూచనను ఇండియా మంత్రి యెంతమాత్రం నిరాకరించడనీ అసెంబ్లీ సభ్యులు నమ్ముతున్నారు.

ఇప్పుడు దీనిని స్థిరపరచగూడదని ఇండియా దొరతనంవారు ఇండియామంత్రికి కచ్చితంగా వ్రాశారు. మళ్లీ దానిగురించి బర్మా దొరతనంవారితో రాయబారాలను జరుపవలెనని కూడా ఇండియా దొరతనంవారు వ్రాశారు. ఇండియామంత్రి యిప్పుడీ ఒడంబడికను స్థిరపరిస్తే రాజప్రతినిధి కార్యసంఘసభ్యులలో ఆనీగారున్నూ మరికొందరున్నూ రాజీనామాల నిస్తారని తెలిసింది.

రాజకీయఖైదీల విడుదల

రాజప్రతినిధి కార్యసంఘసభ్యులు ఆలోచిస్తూవున్న రెండవ విషయం రాజకీయఖైదీలను విడుదల చేయుట. ఈనెల 12 వ తేదీని భారత అసెంబ్లీలో దొరతనంవారి ప్రతినిధులొక ముఖ్యమైన ప్రకటన చేస్తారని తెలిసింది. రాజకీయఖైదీలవిడుదలకు సంబంధించిన తీర్మానంపైని ఆనాడు భారత అసెంబ్లీలో చర్చ జరుగుతుంది. దేవాలి శిబిరంలో నిరాహారదీక్షనుబూనిన రాజకీయ ఖైదీలను గురించి గతవారంలో అసెంబ్లీలో రాజప్రతినిధి కార్యసంఘం హోమ్ మెంబరుమాట్లాడాడు. ఇతడా శాఖాధికారిగా మాట్లాడాడుగాని రాజప్రతినిధి కార్యసంఘ సభ్యుడుగా మాట్లాడలేదని తెలిసింది. రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులిప్పుడు దానిని గురించి చర్చిస్తున్నారు గనక 12 వ తేదీని అసెంబ్లీలో దొరతనంవారు చేయదలచిన ప్రకటన కార్యసంఘంలోని భారత సభ్యుల ప్రయత్నంయొక్క ఫలితం విదితముకావచ్చును. దీనితో రాష్ట్రీయ ప్రభుత్వాలకు కూడా సంబంధంవున్నప్పటికీ ఇండియా దొరతనంవారు ప్రజలకు సంతృప్తిని కలిగించదగిన ప్రకటనను చేయవలెనని భారతసభ్యులు నొక్కిచెబుతున్నారు. దొరతనంవారిప్పుడు రాజకీయఖైదీలను క్రమక్రమంగా వదులుతూనే వున్నారుగాని దీనివల్ల ప్రజలకు సంతృప్తికలగదు. జవహర్‌లాలుగారు మొదలైన నాయకుల నందరిని కూడా వదలవలెనని వీరు కోరుతున్నారని తెలిసింది. (స్వ. వి)

సింహళ భారతీయుల ప్రతినిధులు

ఆనీగారితో సంభాషణట

ఢిల్లీ, నవంబర్ 6:—

ఇండియా సిలోను ప్రభుత్వముల యిమిగ్రేషను వడంబడికను గురించి యిండియా ప్రభుత్వ ప్రతినిధులు సింహళంవెళ్లి అక్కడ సింహళప్రభుత్వ ప్రతినిధులతో రాయబారాలను జరిపారు. వారొక ప్రకటనను చేశారు. సింహళ భారతీయుల ప్రతినిధులైన హెచ్. ఎం. దేశాయి, జి. కె. మెహతా, వాలీమహమదు దాదా, మహమదు హుస్సేను ప్రాంజీగార్లు ఢిల్లీవచ్చారు. ఈ ప్రకటననుగురించి వీరివేళ ఆనీగారితో మాట్లాడారు. ఈవాళ పొద్దున్న వీరు జిన్నాగారితో మాట్లాడారు. అసెంబ్లీలో యితరపార్టీల నాయకులతో కూడా వీరు మాట్లాడుతారు. (అ. ప్రె.)

జపాను స్టీమరు మునక

టోకియో, నవంబర్ 6:—

జపాను స్టీమర్ కె. బి. మారూ (4050 టన్నులది) బుధవారం రాత్రి కొరియాకు ఆగ్నేయంగా ఉన్న తీరంలో జోషీను కావలనీటిగనికి కొట్టుకొని మునిగిపోయినట్లు సిషీనునుంచి టెలీఫోను వార్త వచ్చినది. అందులో 342 మంది ప్రయాణికులు, 8 మంది నావికులు గలరు. వారిగతి యేమయ్యెనో తెలియదు. రక్షించబడ్డట్లు అనుకొనుచున్నారు. జపానుప్రభుత్వము సోవియటుప్రభుత్వమునకు అధిక్షేపణ పంపినట్లు తెలియును. ఈసందర్భమున సోవియటుప్రతినిధి గురువారం సాయంత్రం జపానువిదేశాంగకార్యాలయములో హాజరుగా కోరినట్లును జపాను న్యూసుయేజెన్సీ తెలుపుచున్నది.

అమెరికా - ఆస్ట్రేలియా అవిరామ విమాన ప్రయాణం

3,300 మైళ్ల ఏకధాటీని ప్రయాణం

సిడ్నీ, నవంబర్ 6:—

అమెరికానుండి ఆస్ట్రేలియాకు పసిఫిక్కు సముద్రం మీదుగా ఎక్కడా నిలువకుండా ఏకధాటీని 3,300 మైళ్ళ ప్రయాణంచేసి ఒక అమెరికను విమానం ఆస్ట్రేలియాకు వచ్చినది. అమెరికాలో క్రాంటను దీవినుండి బయలుదేరి ఆస్ట్రేలియాలోని సిడ్నీకు వచ్చింది. ఈ జలవిమానాన్ని కాప్టెను పి. జి. టెయిలరుగారు నడిపించిరి. వీరివెంట కాప్టెను పి. జి. కింగ్సుఫోర్డు స్మిత్తుగారు కలరు.

వీరు 1934 సం॥లో పసిఫిక్కుసముద్ర విమాన ప్రయాణంలో అసమానసామర్థ్యం చూపించియుండిరి.

సింగపూరుకు బ్రిటిషు సేనలు

సింగపూరు, నవంబరు 6:—

సింగపూరుకు ఇంగ్లాండునుండి బ్రిటిషు సేనలు నేడు గురువారము ఉదయము వచ్చినవి. ఇంజనీర్లు, ఫిరంగిదళములు, సర్చిలైటు పటాలములు వచ్చినవి. ఇంత పెద్ద నౌకల ముఠా ఇదివరకెన్నడు సింగపూరుకు రాలేదు.

న్యూజిలాండులో సైనిక సమీకరణం

వెల్లింగుటను, నవంబరు 6:—

న్యూజిలాండులో అవివాహితులైనవారి నందరిని మున్ముందుగా సేనలో చేరవలెనని నిర్బంధించుటకు సైనిక సేవార్హుల గని వారి నందరిని లెక్క చూస్తున్నారు. అటుపిమ్మట వివాహితుల సంగతిని చూస్తారు అని న్యూజీలాండు మంత్రియగు సెంపిలుగారు ప్రకటించిరి.

1942 సం॥ పూర్వం వివాహితుల సంగతి ఆలోచింపబడదు.

ఇంగ్లాండు—ఫిన్లండు యుద్ధం ఎప్పుడు?

లండను, నవంబరు 4:—

"ఇంగ్లాండు-ఫిన్లాండుతో యుద్ధంలో దిగేనుటకు ఎన్నో నాళ్లుపట్టదు" అని లండనులో నున్న ఫిన్నిషు ప్రజ లనుకొనుచున్నారు.

హంగేరీ, రుమేనియాలతో ఇంగ్లండు యుద్ధానికి దిగడానికి అమెరికా అంగీకరించినా, ఫిన్లాండువిషయమున అంగీకరింపదని రాజకీయవేత్త లభిప్రాయపడుచున్నారు. గత యుద్ధ ఋణాలను ఎప్పటికప్పుడు కరక్టుగా అమెరికాకు తీర్చివేసిన దేశం ఫిన్లాండు ఒక్కటే గనుక, అమెరికాలో ఆర్థికవేత్తలు ఫిన్లాండంటే చాల అభిమానం కలిగియుందురు. (యు. ప్రె)

విషీ నావలను అటకాయించుట

ఈ సంవత్సరం మరి 39 ఆపబడినవి

బ్రిటిషు చర్య సమర్థనీయమే

8 లక్షల టన్నుల నావలను నష్టపరచిరని విషీ కథ

లండను, నవంబరు 5:—

ఇటీవల అటకాయింపబడిన విషీ కాన్వాయిలోని అయిదు నావలుగాక, ఈ సంవత్సరంలో 1,64,000 టన్నుల ప్రమాణముగల మరి 39 ఫ్రెంచి నావలు అటకాయింపబడినవని బుధవారంనాడు ఆర్థిక యుద్ధమంత్రివర్గంవారు తెలిపిరి.

గత సంవత్సరం సెప్టెంబరు నుండి దిగ్బంధనను భగ్నం చేయడానికి విషీ నావలు తరుచుగా ప్రయత్నిస్తున్నవి. ఇండో చైనా నుండి మడగాస్కరు ద్వారా మార్గమును ఎక్కువ వాడుచుండినవి. ఇటీవల పట్టుకొన్న అయిదు నావల ప్రమాణం 39 వేలటన్నులు. విషీప్రభుత్వానికిగాని, జర్మనులకుగాని ఇదేం తక్కువైన నష్టంకాదు. నేనిసర్టు ప్రాంతంలోనికే ఆనావలు వెళ్లుచుండినట్లు విషీప్రభుత్వము ఒప్పుకొన్నది. అందువల్ల బ్రిటను మామూలు పద్ధతినే అనుసరించినది పైగాసోదా చేయుట న్యాయమై యుండగా దానిని ఆనావలు అడ్డగించినవి. అందువల్ల బ్రిటిషుచర్య సమర్థనీయమే. దిగ్బంధన విషయములో ఆక్రమిత అనాక్రమిత ఫ్రాన్సు అని విభేదము చూప వీలులేదు. ఆ సరుకులో నూటికి 80 వంతులకు పైగా మార్సెయిల్సులోని శత్రు గోనుగోలు కమిషనువారు కోరియుండిరి. ఆ నావలలో ఆహారపదార్థము లున్నవని ఫ్రెంచివా రన్నారు. అది శత్రువుకు చేరేటట్లయిన ఆహారము కూడ నిషిద్ధమే. ఆ నావలలో రెండు సైగనునుండి, తక్కినవి మెడగాస్కరు నుండి వచ్చినవి. జూన్ మొదలు బ్రిటిషు మధ్యధరా ప్రాంతమున అయిదు విషీనావలు ముంచబడినవి. అని ఆర్థిక యుద్ధమంత్రివర్గ ప్రతినిధి తెలిపెను. ఫ్రెంచి వర్తకనావలన్నీ జర్మను ఆర్మిస్టిస్ కమిషను అధికారంక్రిందనున్న ఆత్మవిధ్వంసన ఉత్తరువుల నకలు బ్రిటిషుప్రభుత్వంవద్ద నున్నది. అందువల్ల ఈ ఫ్రెంచినావల సోదాను ప్రతిఘటించుట శత్రు ఆజ్ఞప్రకారము జరిగినదని అతడు చెప్పెను.

బ్రిటిషువారు 8 లక్షలటన్నుల నావలను నష్టపరచిరి

"1940 జూన్‌లో ఫ్రాన్సు - జర్మనీ యుద్ధవిరమణతర్వాత, బ్రిటిషువారు 8లక్షల టన్నుల ఫ్రెంచినావలను రేవులలోను సముద్రములలోను పట్టుకొనిరి, లేదాముంచివేసిరి" అని విషీ వార్తాసంఘము తెలిపినది.

నాజీలు దాగుకొనియుండవచ్చును

లండను, నవంబరు 6:—

ఇటీవల అటకాయింపబడిన విషీ నావలలో నాజీలు దాగుకొనియుండవచ్చును. కొంతకాలముగా దూరప్రాచ్యమునుండి నాజీలు స్వదేశానికి ఫ్రెంచినావలలో నావికులుగా చేరి ప్రయాణం చేస్తున్నారని అనుమానం కలుగుచున్నది. అటకాయింపబడిన అయిదింటిలో మూడు ప్రయాణికనావలు. తక్కినవి సామగ్రినావలైనా ప్రయాణీకులకు ఏర్పాటు ఉన్నది.— అని డెయిలీ టెలిగ్రాఫు పత్రికయొక్క నౌకావ్యవహార విలేఖరి వ్రాయుచున్నాడు.

యుద్ధానంతర పునర్నిర్మాణము

కార్మిక సమావేశ తీర్మానము

అట్లాంటికు ఛార్టరుకు ఆమోదం

న్యూయార్కు, నవంబరు 4:—

యుద్ధానంతరము కార్మికుల స్థితిగతు లభివృద్ధి యగుటకు గాను వివిధ దేశములు కలసి పనిచేయవలెనని చర్చిలు-రూజ్వెల్టు స్వాతంత్ర్య సూత్రములలో ఒకటి తెలుపుచున్నది. (ఈ సూత్రములకే అట్లాంటికు చార్టరు అని పేరు.)

పై సూత్రమును అంతర్జాతీయ కార్మిక సమావేశము ఆమోదించుచు ఆవిధముగా పునర్నిర్మాణము జరుపుటలో అంతర్జాతీయ కార్మిక కార్యాలయము ప్రధానపాత్ర వహించవలెనని తీర్మానించెను.

యుద్ధానంతరము ఎట్టి సమస్యలు పొడసూపునని విచారించుటకొక కమిటీని నియమించుటకుగూడ తీర్మానము జరిగెను.

టర్కీలో బ్రిటిషు రైలుబండ్లు

అంకారా, నవంబరు 6:—

టర్కీలో బ్రిటిషు ఇంజనుతో లాగబడిన బ్రిటిషువాగనులుగల మొట్టమొదటి రైలుబండి అంకారా నగరానికి నేడు వచ్చింది. ఇంతవరకు టర్కీకి ఇంగ్లాండు 200 వాగనులను సప్లయిచేసింది. ఆ రైలుబండిని టర్కీ రహదారి శాఖామంత్రి పరిశీలించెను.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

"యస్యజ్ఞాన దయాసింధో!
రగాధస్యా నఘాగుణాః।
సేవ్యతా మక్షయో ధీరాః!
స శ్రియైచా మృతాయచ॥"

ఇది అమరసింహుడు వ్రాసిన నామలింగానుశాసనంలోని ప్రారంభశ్లోకం. అమరసింహుడు తన గ్రంథారంభంలో పైవిసంగా భగవత్ప్రార్థన చేసాడు:—

"అగాధమైనట్టియు, నిర్మలగుణములు గల్గినట్టియు, జ్ఞానమునకు దయకు సముద్రమైనట్టియు, అనశ్వరమైనట్టిదానిని ఓ పండితులారా! లక్ష్మికొరకును, అమృతముకొరకును (సంపత్తుకొరకున్నూ, మోక్షముకొరకున్నూ) సేవించవలసినది."

* *

పండితులైనవారు ఎవనిని సేవించవలెనో ఒక్కమాటలో సూక్ష్మంగా చెప్పాడు. "జ్ఞానసముద్రుడును, దయాసముద్రుడును" అయినవాటివానిని సేవించవలెనన్నాడు. ఇందులోవున్న విశేషమేమిటంటే, జ్ఞానం, దయ అనే యీరెండు గుణాలు ఎవరియందు ఎక్కువగా (మనయందుకంటె ఎక్కువగా) ఉన్నవని మనకు కన్పిస్తాయో, అట్టివానిని పూజించి సేవించవలసినదన్నాడు.

* *

"మేము కర్మిష్ఠులం శిష్టులం, అని విర్రవీగుతూ, వీధిలో ఎదురైన మాలవానిని నిర్దయగాబూతులు తిట్టినసవాతనిష్టులు భ్రష్టులా? ఆస్పృశ్యులు భ్రష్టులా? "శాస్త్రుల్లగారు పెద్దలు పండితులు" అని సవినయంగా సగౌరవంగా వంగి వంగి క్షమాపణ వేడుకొనుచు "చిత్తం!" అని తొలగిపోయిన హరిజనుడు దుర్జనుడా? దుష్టుడా? శిష్టుడా? స్నానజపతపహోమములుచేయనీ "వేదంబుల్ తలక్రిందుగా చదువనీ, విప్రోత్తముల్", ఎటువంటి శ్రోత్రియుడయినా సరే, దయారసం లేనివానికి ఆ కర్మకాండవల్ల కలుగవలసిన సంస్కారంగాని, ఆ జ్ఞానసముపార్జనవల్ల కలుగవలసిన ఆత్మవికాసంగాని కలుగదేమాట నిశ్చయం. కాలక్రమేణ అట్టినిర్దయులకు దుర్గతితప్పదు. గౌరవం పోతుంది. రౌరవం ప్రాప్తిస్తుంది. "దయావిహీనతన్ జేసిన పుణ్యముల్ ఫలమునొందునె?"

* *

నిజంగా జ్ఞానియైనవాడు ఇతరులకష్టాలు తనకష్టాలుగా భావించి పరితపిస్తాడు. "తనయందు నిఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరుగువాడు." ఇదే మహాజ్ఞానియొక్క సానుభూతి. ప్రక్కనున్నవాడు పచ్చి చింతకాయ తింటూవుంటే, మననోటిలో దంతాలు జిల్లుమన్నట్లుగా, కాయము నిండ గాయములై రక్తంజెల్లువలై "అమ్మా! అబ్బా!" అని ఆవేదనపడుచున్న వానిని చూస్తే, అట్టిఅవస్థలో మనమేఉన్నట్లుయితే ఎటువంటి బాధపడగలమో, అట్టి సంతాపం యీ మనస్ఫూర్తిగా అప్రయత్నంగా తొత్రుపాటు లేకుండా సహజసిద్ధంగా అనుభవిస్తాము. మనం కూడా "అయ్యో! అబ్బా!" అంటాము. ఇటువంటి దయారసం, ఇటువంటిసానుభూతి ఉండడమే మనుష్యస్వభావం. ఈ సమహితత్వమే నిఖిలభూతములందున్నూ ఎవనిహృదయంలో సదా ఉంటుందో వాడే తత్త్వజ్ఞాని. ఎవనిలో ఇది అంతకంతకు క్షీణిస్తుందో వాడే భ్రష్టుడు, దుష్టుడు. అదే అమానుషలక్షణం. అదే రాక్షసలక్షణం.

* * *

అందుకనే భగవంతుడు సత్యస్వరూపుడనిన్నీ, భగవంతుడు దయాస్వరూపుడనిన్నీ ప్రపంచంలోని ప్రముఖమతాలన్నీ స్థిరసిద్ధాంతంగా నమ్ముతున్నాయి.

* *

మహర్షితుల్యుడైన, లోకారాధ్యుడైన కవీంద్రరవీంద్రుని హృదయం అవసానదశలో కూడా పరితపించింది. ప్రస్తుతం ఐరోపాఖండంలో జరుగుచున్న ఘోరసంగ్రామంలో లక్షోపలక్షలుగా ఆహుతి యగుచున్న సోదరమానవజీవాలకు ఆయనమనసు కరిగి నీరైపోయింది. గాంధీమహాత్ముడు, వైస్రాయి లిన్‌లితుగో ప్రభువుతో మాట్లాడినదినమున, "లండను మహానగరంలోని వెస్టుమినిస్టరు మందిరములు శత్రువుల బాంబులచే భస్మము చేయబడు దుర్దశ వచ్చినదా?" యని కంట తడిపెట్టి చింతాక్రాంతుడైనాడు. తన ప్రాణాన్ని తృణప్రాయంగాచూచి త్యాగం చేసే మహాత్ముడు, ఆ ఘోరదారుణాలు తలపోసి విలపించినాడు. "సంగ్రామాలు భగవల్లీలలే. భగవంతుడు దయాసముద్రుడే. ప్రళయతాండవంవంటితుపానులునుమహాజ్ఞానులయందున్న దయాసముద్రాన్ని పొంగింపజేస్తాయి. అటువంటి జ్ఞానులద్వారా అప్పుడే అహింసాతత్వం ఉప్పొంగవలెపొంగి ప్రపంచాన్ని ఆవరిస్తుంది. "అహింసా పరమోధర్మః" అనే ప్రవచనము ప్రపంచమంతటా హోరుమని మారుమోగుతుంది.

* * *

హెన్రీ జార్జినల్సుగారు ఆంగ్లదేశంలో ఉద్భవించిన మహాపండితుడు "నాజన్మదినోత్సవం చెయ్యొద్దు యీమహాసంగ్రామ సమయంలో" అని ప్రార్థించాడు. "ప్రపంచంలో నేడు ఎటువంటి ఘోరదారుణ విషయాలు జరుగుతున్నాయో గమనించండి" అని హెచ్చరించాడు. అట్లా పరితపించేవాళ్లే మహాజ్ఞానులు. వాళ్లజ్ఞానులుకారని వాదించేవాళ్లే అజ్ఞానులు.

* * *

"యస్యజ్ఞానదయాసింధో! రగాధస్యా నఘాగుణాః। సేవ్యతామక్షయోధీరాః సశ్రియైచామృతాయచ."

ఓ పండితులారా! జ్ఞానదయాసముద్రులైన పుణ్యాత్ములనే పూజించండి. దయాసముద్రులైనవాళ్లే జ్ఞానులు. అట్టివారిని పూజిస్తే లోకానికి సంపత్తున్నూ, మోక్షమున్నూ లభిస్తాయి! ఆంగ్లేయుడైనంత మాత్రంచేత వెల్సు పండితుడు మనకు ఆరాధ్యుడు కాడనిన్నీ, జ్ఞానికాడనిన్నీ వాదించే శిష్టులు అహంకార విశిష్టులు. అట్టి శిష్టులుమనకు శ్రేష్టులు, గరిష్టులు, జ్ఞానవశిష్టులు కాజాలరు.

మాస్కోరంగమున సోవియటు సేనల పోరాటము

టులా పట్టణ రక్షణయత్నములు

లెనిన్‌గ్రాడురంగమున జర్మనుల విజృంభణ

లండను, నవంబరు 6:—

మాస్కోప్రాంతమున సోవియటుసేనలు అక్షీణబలముతో పోరాడుచున్నవి అని (ఇవాళ గురువారం) వేకువ మాస్కో రేడియో తెలిపినది. మాస్కోపై జర్మనుదాడిలో దక్షిణ మూలస్థానమయిన టులావద్ద సోవియటు రక్షణబలములు ఆ పట్టణ సమీపమున చేతిలో గుండ్లుగుప్పించుచూ, పెట్రోలు సీసాలు వేయుచూ శత్రుటాంకులను నాశనం చేయుచున్నవి అని ప్రసారకుడు తెలిపెను. గత కొద్దిదినములలో 14 జర్మను టాంకులు అక్కడ నష్టపరచబడినవి. లేదా నాశనమొనర్పబడినవి. సోవియటు కౌతుదళములు జర్మను శ్రేణులవెనక పనిచేయుచున్నవి. అగ్నిగోళములు పడుచున్నా, టులాలోని బాలబాలికలు అతి సాహసంగా గాయపడినవారిని మోసుకొని వెళ్లిపోవుచున్నారు -అని వార్తా ప్రసారకుడు తెలిపెను.

మాస్కో, నవంబర్ 5:—

సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటన యిట్లు తెలిపినది:—

"నవంబరు 4 రాత్రి మా సేనలు శత్రువుతో అన్నిరంగములందును పోరాడినవి."

సోవియటు నడిరాత్రి ప్రకటన ఇట్లు తెలిపినది:—

"నవంబరు 5 న మా సేనలు శత్రువుతో యావత్తురంగమున పోరాడినవి. నిన్న (మంగళవారం) సోవియటువిమానములు 80 శత్రుటాంకులను, పదాతిసైనికులు మందుగుండు సామగ్రి యుండిన 350 మోటారుబండ్లను, 30 పెట్రోలు లారీలను, 13 పెద్దఫిరంగులను, 7 దళముల శతఘ్నులను నాశనం చేసినవి, లేదా పనికిరాకుండా చేసినవి. నవంబరు 4 న 30 జర్మను విమానములు నాశన మొనర్పబడినవి. రష్యను విమానములు 11 నష్టమైనవి. నవంబరు 5 న మాస్కోదగ్గర 27 జర్మను విమానములు నాశనమొనర్పబడినవి."

మధ్యరంగమున పనిచేయుచున్న రష్యను సైనికదళములు విమానములు కలిసి నవంబరు 2,4 తేదీలమధ్య 96 శత్రుటాంకులను 18 పెద్దఫిరంగులను అనేక పెట్రోలుటాంకులను, కాల్బలము మందుగుండుసామగ్రి యున్న అనేకలారీలను, ఒక పటాలమునకు పైగా కాల్బలమును నాశనముచేసినవని ప్రకటనకు అనుబంధమునందు తెలుపబడెను.

క్యూబిషేవు, నవంబరు 5:—

గత 48 ఘంటలలో మాస్కోరంగమున అన్నిప్రాంతములందును కొత్త జర్మనువిజృంభణ ప్రారంభమైనది. టులాపై పుపోటు అతి భయంకరముగ నున్నది. అక్కడ టులా మార్గములందు యుద్ధం జరుగుచున్నది. ఆక్రమితరాజ్యములందు ఉంచబడిన సేనలను జర్మనులు తెప్పించి యుద్ధంలోనికి దూకించిరి. కాని, ముందుకు సాగలేకున్నారు, అని లాజవస్కీ చెప్పెను.

మాస్కోకు నేరుగా దక్షిణమున నూరు మైళ్లలో నున్న టులావద్ద యుద్ధం సాగుచున్నది. రష్యను దళములు శత్రువుకు గట్టి దెబ్బ తగిలించుచున్నవి. జన, యంత్రనష్టమువల్ల శత్రువు దాడిచేయలేకున్నాడు, అని మాస్కోరేడియో తెలిపినది.

టులా ప్రమాదస్థితిలో నున్నది

ఆయుధ నిర్మాణ కేంద్రమున్న, మాస్కోపై జర్మను దాడిలో ఒక ఆయువు పట్టును అయిన టులాపట్టణము ప్రమాదస్థితిలో నున్నది, అని మాస్కోరంగమునుండి వచ్చిన ఆఖరువార్తలు తెలుపుచున్నవి.

పగలు రాత్రి అతిభీకరంగా జరుగుచున్న యుద్ధమందు ఇంతవరకు అసంఖ్యాకమైన జర్మనుదాడులు తిరుగగొట్టబడినవి, అని రాయిటరు ప్రత్యేక విలేఖరి క్యూబిషేవు నుండి తెలుపుచున్నాడు.

మాస్కోరంగమున అన్నిభాగములందు పోరాడుచున్న ప్రతి రష్యను అధికారి, సైనికుడును "ఒక్కఅడుగు కూడా వెనుకకు వేయకూడదు," అది వారి స్వంతభాగ్యతే అని స్టాలిన్ ఇచ్చిన ఆఖరు ఉత్తరువును ఎర్రసేన నిరంతరంగా శిరసా వహించుచున్నది.

జర్మనులు ఒకరాత్రి టాంకులతో దాడి జరిపి చాలనష్టంతో సహా విఫలమైరి. పగటిపూట గనులు నాటబడిన రస్తాలో జరుపబడిన దాడులు ఇంతవరకు ఆపబడినవి. ఒక ఇటికఫ్యాక్టరీ సమీపమున ఒక మైలు దూరము జర్మనులు వెనుకకు నెట్టబడిరని యుద్ధక్షేత్రమునుండివచ్చినవార్తలు తెలుపుచున్నవి.

టులాపడిపోయినా శత్రువుకు లాభంలేదు

టులా పడిపోయినా, అక్కడి ఆయుధ ఫ్యాక్టరీలలో జర్మనులకు ఉపయుక్తమైన దేమీ ఉండదు. జర్మనులకు పనికిరాగల పారిశ్రామిక యంత్రములను సకాలములోనే తీసివేయు పద్ధతిని స్టాలిన్ ఏర్పాటు చేసియుండెను. ఆ పద్ధతిప్రకారం టులా ఫాక్టరీలు ఖాళీచేయబడినవి. ఈ మాట అంటే, ఆపట్టణమునురక్షించుటకు సోవియటుదీక్షఏమాత్రం తగ్గినదని అర్థంకాదు. ఈ ఖాళీచేయడమనేది ఇతరచోట్ల జయప్రదంగా అమలుజరుపబడిన విధానంలో భాగముమాత్రమే. ఉదాహరణకు, ఖార్కోవులో ట్రాక్టరుయంత్రములు, ఎలెక్ట్రికల్ ఫాక్టరీలు సకాలములో అక్కడినుండి తొలగించబడినవి. త్వరలో ఇతరచోట్ల అవి పనిచేయుచుండగలవని నారు తెలిసినది. కొత్త చోట్ల మళ్లీ పని చేస్తున్న ఫ్యాక్టరీలలో విమాన భాగములు, చిన్నఆయుధముల ఫ్యాక్టరీలు కూడ ఉన్నవి. భూమిని నిస్సంపన్నమొనర్చే విధానమునందు జయప్రదంగా కొనసాగిన అంశాలలో ఇది ఒకటి.

మలయారాలో స్లావెట్జు ప్రాంతం

మాస్కో, నవంబర్ 5:—

మాస్కోరంగమున మలయారోస్లావెట్జు ప్రాంతమున జర్మనులు కందకములు త్రవ్వుచున్నారు, అని ప్రవ్దాపత్రిక యుద్ధవిలేఖరి తెలుపుచున్నాడు. మంగళవారం రాత్రి ఘొత్తానికి మాస్కోరంగము కొంత ప్రశాంతంగానుండినది. వాలకొలాంస్కు ప్రాంతం శత్రుచర్య కేవలం కాల్పులగస్తీలతో ఆగినది. అని ఆవిలేఖరి తెలుపుచున్నాడు. టులాకు వాయవ్యంగా జర్మనుసేనలు కేంద్రీకరింపబడినట్లు గమనింపబడినది. మంచుపడుతూ, మేఘాలు అడ్డంగా ఉన్నా రష్యనువిమానములు గట్టి దాడి సాగించినవి. ఒక ఉపరంగమున బరులుదాడులు జరుపబడినవి.

మలయారో స్లావెట్జు కందకములలో జర్మనులు టాంకులను పూడ్చిపెట్టి, కోటలుగాచేసి, వాటిని మరఫిరంగులతో రక్షిస్తున్నారు.

ఈనిర్మాణముజరుగుచున్నప్పుడు శతఘ్నులు, మరఫిరంగులు ప్రయోగిస్తూ ఆపనికి రక్షణ యేర్పాటుచేసినా రని ఆవిలేఖరి తెలిపెను.

కాలినిన్‌రంగము

కాలినిన్‌వద్ద పోరాటముగురించి సోవియట్ మిట్టమధ్యాహ్నప్రకటనకు అనుబంధములో ప్రస్తావింపబడినది. ఆరంగమున ఒక రష్యన్‌దళము 15 శత్రుటాంకులు, 10 కవచితమోటార్లను, 13 ఫిరంగులను, అనేక కందకబాంబులను నాశనంచేసి, 600 మంది అధికార్లను సైనికులను హతమొనర్చెను. దక్షిణ (డానెట్జు)రంగమున ఇతరదళములు నవంబరు 1 వ 15 శత్రుటాంకులను నాశనం చేసినవి. 450 మంది సైనికులను హతమొనర్చినవి.

బెసరేబియా, మాల్దేవియాలో గత మూడు నెలలుగా పనిచేయుచున్న ఒక సోవియటు గొరిల్లాదళనాయకుని డైయిరీనుండి విశేషములనుకూడ అనుబంధ ప్రకటన తెలిపినది.

ఈ గొరిల్లాలజట్టు చాలా పెద్దదైనందున అనేక చిన్నజట్లుగా విభజించవలసి వచ్చినది. ఈ జట్లన్నీ కలిసి పనిచేయుచున్నవి జర్మను, రుమేనియనుసైనికులను చంపివేయుట, లారీలను, మరఫిరంగులను పట్టుకొనుట ఆ డైయిరీలో తెలుపబడెను.

ఈ గొరిల్లాలచర్యవల్ల శత్రువు తన వెనకభాగమును రక్షించుకొనుటకు బలిష్టమైన దళములను పంపవలసివచ్చినది. ఆ సంగతి 11 వ జర్మను సైన్యనాయకుని దైనిక ఆజ్ఞాపత్రముద్వారా వెల్లడి అవుతున్నది.

"డి" ప్రాంతమున శత్రునష్టము

"డి" ప్రాంతమున నవంబరు 2-4 తేదీల మధ్య జరిగిన యుద్ధమందు పడమటి రంగమున పనిచేయుచున్న సోవియటు సైనికులు విమానములు కలిసి 97 జర్మను టాంకులను, కాల్బలము, సైనికసామగ్రిగల 184 లారీలను, 7 పెట్రోలు లారీలను నాశనం చేసి ఒక పదాతి పటాలమును రూపుమాపినవి.

లెనిన్‌గ్రాడు రంగమున జర్మను విజృంభణ

మాస్కో, నవంబరు 6:—

లెనిన్‌గ్రాడు రంగమున శత్రువు మళ్లీ విజృంభించడం ప్రారంభించినాడు. కాని అసలు సేనల పురోగమనము అరికట్టబడినది. అని రెడ్‌స్టార్ పత్రికావిలేఖరి తెలుపుచున్నాడు.

"చాలా కాలమునుండి స్వరక్షణలో నుండిన శత్రువు అకస్మాత్తుగా విజృంభించి, నాలుగయిదు కాల్బల డివిజనులను టాంకులతో సహా సోవియటు రాకపోకలను ఛేదించడానికి పంపెను. కాని అనుకొననంత ప్రతిఘటన యెదురొన్నందున, కొన్నిచోట్లమాత్రమే రష్యను శ్రేణులలోనికి చొరబడ గలిగెను. అనేక భాగములందు ఉపక్రమణశక్తి రష్యనులకు కలుగుచున్నది. ఈ భాగమున చర్యలను జర్మను కమాండువారు చాలా ప్రాముఖ్య మిచ్చుచున్నట్లున్నది. కాని పెద్ద జర్మనుసేనల పురోగమనము అరికట్టబడినది. యావత్తుభాగమున సోవియటు బరులుదాడులు తీవ్రతరమగుచున్నవి, అని ఆవిలేఖరి తెలిపెను.

రష్యను నిలవసేనల తరిబీదు

మాస్కో, నవంబర్ 5:—

ఎర్రసేనకు బలిష్టమైన నిలవబలములను తరిబీదుచేయుపని చురుకుగా సాగిపోవుచున్నది. లక్షలాది కార్మికులు, సమష్టికర్షకులు, ఆఫీసునౌకర్లు సార్వజనీన సైనికశిక్షణ మొదటిమాసం పూర్తిచేసిరి. గోర్కీ ప్రాంతమున ప్రజలే ముందుకువచ్చి శిక్షణసాగించుచున్నారు. ట్రాన్సు బైకాల్ ప్రాంతములోని మగవారంతా ఆయుధములు పట్టుకొనగలరు. వారు తమ దేశ రక్షణకు సన్నద్ధమగుచున్నారు. గ్రామాల పట్టణాలలో, బంగారుగనులవద్ద శిక్షణకేంద్రములు ఏర్పాటుచేయబడినవి.

ఇటలీప్రజలకు మసులోనీవిధానంపై కోపము

మాస్కో, నవంబరు 5:—

ఇటలీలో జర్మను ఆధిక్యతవల్ల ప్రజలు మసులోనీవిధానంపట్ల ఆగ్రహము ఎక్కువగుచున్నది అని సోవియటుప్రకటనకు అనుబంధము తెలిపినది. ఈ ఆగ్రహము తరుచుగా సమ్మెలరూపంగా ప్రకటితమవుతున్నది. అక్టోబరు 28న ఆయోస్టేవద్ద గనిపనివారు పోలీసు ఆఫీసును నాశనంచేసి, ఎనిమిదిమంది పోలీసులను చంపి, "యుద్ధం వద్దు" అని అట్టహాసం చేశారు. "జర్మనీతో సంబంధంవద్దు" అని అరిచారు. నియాల్లా, ప్లానోసు పట్టణములందు కార్మికులకు పోలీసులకు ఘర్షణ జరిగినది.

కనడాకు బెదరింపు

కనడా సమీపమున జర్మను జలాంతర్గాములు

ఒక జలాంతర్గామి ముంచబడినది

కనడానౌకాదళశాఖామాత్యుని ప్రకటన

టొరంటో, నవంబరు 5:—

కనడాకోస్తాకు సమీపమునన్న న్యూఫౌండులాండు కోస్తాదగ్గర రెండు జర్మను జలాంతర్గములపై కనడా నౌకాదళము విమానదళము దాడిచెడలెనియు, రెంటిలో ఒకటి మునిగియుండుననియు కనడా నౌకాదళ శాఖామాత్యులగు మాక్డనాల్డుగారు నౌకాదళసర్వాధికారి సమ్మతితో ఒక ప్రకటన గావించిరి. ఆ ప్రకటనలో ఇట్లుకలదు:— "కనడాకు అతిసమీపమున నన్నట్టి న్యూఫౌండులాండు కోస్తాదగ్గర జర్మను జలాంతర్గాము లున్నవి. న్యూఫౌండులాండు సముద్రపు ఒడ్డుకు చూపుమేర దూరములో అవి తిరుగుచున్నవి. వాటిని కనబడగానే ముంచివేయుచున్నాము. కనడా యుద్ధనావలు శబ్దమువల్ల వాటియునికిని కనిపెట్టి వాటికి తగులునట్లుగా నీటిలోనికి గుండ్లను వదలుచున్నవి. పైన ఎగురుచున్న మావిమానములు వాటిపై బాంబులువేయుటకు సిద్ధముగా నున్నవి. యుద్ధనావలును విమానములును ఈ విషయములో చాలా కలసికట్టుగా పనిచేయుచున్నవి.

కనడాయుద్ధనావ ఒక జలాంతర్గామిపై గుండ్లు ప్రేల్చెను. అది మునిగియుండును. కనడావిమానము మరొక జలాంతర్గామిపై దాడి వెడలెను. ఇవిరెండును బెల్లీద్వీపమువద్ద నున్న సముద్రభాగములో కనబడెను.

జర్మనుజలాంతర్గాముల ఆటపట్టు

బెల్లీద్వీపమునకును ఐసులాండుకును మధ్య చాలా జర్మనుజలాంతర్గాములున్నవి. దక్షిణమునన్న సముద్రమార్గములోను అవి అధిక సంఖ్యగా నున్నవి. పశ్చిమాఫ్రికా కోస్తా రేవుపట్టణమగు డాకరువద్దను అవి విహరించుచున్నవి. చాలా నావలామార్గముగాపోవుటవల్ల ఈ జలాంతర్గాములకు ఎర దొరకుట కెక్కువ అవకాశము గలదు.

కనడాకు సమీపమున ఎచ్చటను జర్మను జలాంతర్గాములకు సప్లయిల నందిచ్చు సప్లయి కేంద్రమునను జర్మనులు ఏర్పరచిన జాడ మాత్రము కనబడదు."

న్యూయార్కు, నవంబరు 5:—

న్యూఫౌండులాండులో సెంటుజానువిమానాశ్రయములో నున్న కనడా విమానములు కొన్ని జర్మను జలాంతర్గాములను ముంచినట్లు అనధికారప్రముఖులు చెప్పుచున్నారు.

సెంటుజానుకు 280 మైళ్ల దూరములో యుద్ధనావలచే పరిరక్షితమగు వర్తకనావల బృందమును కొన్నినెలలక్రిందట మునిగినప్పుడే కనడా సమీపమున జర్మను జలాంతర్గాములు తిరుగుచున్నట్లు ప్రముఖులు గ్రహించిరి. కాబట్టి మాగ్డనాల్డుగారి ప్రకటన వారికాశ్చర్యము కలిగింపలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రములవలెనే కనడా, అమెరికాఖండ ఉత్తరభాగంలో నున్న ఒక పెద్ద దేశము. బ్రిటిషు సామ్రాజ్యములో నొక భాగము. బ్రిటనుకు యుద్ధములో సహాయము చేయుచున్నది.

గత యుద్ధపు ముమున జర్మన్ జలాంతర్గాములు అమెరికన్ రేవులసమీపమున పొంచియుండి, అమెరికన్ నావల రాకపోకలను జర్మన్ అధికారులకు రేడియోయంత్రము ద్వారా తెలియజేయుచుండెను. కనడాలోని హాలిఫాక్సురేవుకు 20 మైళ్ళదూరమున గతయుద్ధములో జర్మన్ జలాంతర్గాములు తిరుగుచుండెను.

అమెరికా ఖండమునకు నాయకత్వము వహించిన అమెరికాసంయుక్తరాష్ట్రములను జర్మనీకిని వ్యవహారము లిప్పుడు చెడుటవలన జర్మన్ జలాంతర్గాములు అమెరికన్ రేవులకు రానురాను సమీపముగవచ్చి అమెరికన్ నావలను ముంచుటకు సిద్ధముగుచున్నవి

జపానువైఖరి తెలియుటలేదు

బర్మారోడ్డుపై దాడితో యుద్ధం ప్రారంభముకావచ్చును

బ్రిటిషుమంత్రి అభిప్రాయము

సిడ్నీ, నవంబరు 5:—

దూరప్రాచ్యములో సంచారము చేయుచున్న బ్రిటిషుమంత్రియగు డఫ్‌కూపరుగారు పత్రికావిలేఖరులతో ఇట్లు చెప్పిరి:—

"సుగ్గిపు పందెములలో ఏగుర్రము గెలుచునో చెప్పుటకన్న జపాను ఏమిచేయునో చెప్పుట ఎక్కువకష్టముగా నున్నది. బర్మారోడ్డుపై దాడితో, జపాను దూరప్రాచ్యములో మహాయుద్ధము ప్రారంభించవచ్చును. యుద్ధమును తటస్థించుచో ఈవిధముగా ప్రారంభమగుననియే యూహించుట కవకాశమున్నది.

దూరప్రాచ్యములో వివిధదేశములలోని బ్రిటిషు రాయబారులు, బ్రిటిషు అధికారులు కలసి ఒక కార్యక్రమము చొప్పున పనిచేయుటకుగాను జరుగవలసిన ఏర్పాటులను బ్రిటిషు ప్రభుత్వమునకు పంపితిని. దూరప్రాచ్య దేశముల ప్రతినిధులుగల సమష్టి సంఘమును ఏర్పరచుటయు, ఆ దేశముల లో ప్రముఖులగు ఆస్ట్రేలియా న్యూజిలాండుల ప్రతినిధు లాసంఘములో నుండుట యుక్తము.

దక్షిణ సన్నాహములను గురించి విచారించుట నా పనికాదు. అది సర్ రాబర్టుబ్రూకు పోఫాం గారిది.

మధ్య ప్రాచ్యంలో ఆస్ట్రేలియా సర్వసేనానియగు బ్లేమీగారు డెఫ్‌కూపరుగారిని కలసికొనటకుగాను ఆస్ట్రేలియాకు వచ్చుచున్నారు.

టర్కీ మోటారునావ నల్లసముద్రంలో ముంచబడెను

అంకారా, నవంబరు 6:—

టర్కీప్రభుత్వానికి చెందిన మోటారునావను కెనాకుడెరీ (పేరు సందేహంగా నున్నది) నల్లసముద్రంలో ఒక జలాంతర్గామి ఆపి, ముంచివేసినది, అని అర్ధాధికారప్రకటన తెలిపినది.

టర్కీ ప్రాంతీయ సముద్రభాగమునందు ఈనావ ముంచివేయబడెను. నావికులు క్షేమంగా నున్నారు. విచారణ ప్రారంభమైనది.

న్యూఫవుండులాండువద్ద జర్మనుజలాంతర్గాములు

కెనడాను సమీపించగలవు

మాక్వెల్లీ (అంటాలియో), నవంబరు 6:—

కెనడాప్రభుత్వపు నౌకాదళాధిపతియగు రియరు అడ్మిరలు పెర్సీ నెల్లీసుగారు ఒక యుద్ధనావకు "మేక్వెల్లీ" అని నామకరణం చేయు సందర్భములో జరిగిన సందులో ఇట్లు చెప్పిరి:— న్యూఫవుండ్లాండు వరకు బెల్లీదీవివద్దనున్న జలసంధివరకు జర్మను జలాంతర్గాములు వచ్చి తిరుగుచున్నది. అట్లాంటికుసముద్రంలో శత్రు జలాంతర్గాముల సముద్ర సమరం విజృంభించుచున్నది. త్వరలోనే,యవి నోవాస్కోషియాకోస్తాను సమీపించగలవు.

జర్మను జలాంతర్గాములు క్రొత్త రకములవి

జర్మనీ యిచ్చట ఉపయోగించుచున్న జలాంతర్గాములు క్రొత్తరకములకు చెందినవి. ఇవి చిన్నవి. వీటిపై భాగము బలమైన ఉక్కుతో కప్పబడి, యుండుటచే గుండ్లుసరిగా నెత్తిమీద ప్రేలినగాని దూసుకొనిపోజాలవు. ఇటువంటి జలాంతర్గాములు జర్మనీకి సుమారు 300 ఉన్నవనియు, వాటిలో నూటయేబదింటిని అట్లాంటికు సముద్రములో నుంచుచున్నదనియు అమెరికా సంయుక్త రాష్ట్ర నౌకాదళాధికారు లంచనా వేయుచున్నారు.

కెనడా అమెరికా సం॥ రా॥ సహకారము

సమష్టి ఆయుధోత్పత్తి విధానం

ప్రత్యేకసంఘము నియమింపబడుట

వాషింగ్టను, నవంబరు 5:—

కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రములు తమకు యుద్ధ సామగ్రిని ఉత్పత్తి చేయుటకు గల శక్తిని ఒక సమష్టికార్యక్రమము ప్రకారము ఉపయోగించుటకు ఆ దేశముల అధికారులను రూజ్వెల్టు, కింగు గార్లు నియమించిరి. ఈ కార్యమును నిర్వహించుటకుగాను ఉభయదేశప్రతినిధులుగల ఒక సంఘము నియమింపబడినదని అమెరికా సం॥ రా॥ ప్రభుత్వము ప్రకటించెను.

అమెరికా సం॥ రా॥ లు ఎక్కువభాగా తయారుచేయగల యుద్ధసామగ్రి కనడాకును కనడా ఎక్కువ భాగా తయారుచేయగల యుద్ధ సామగ్రి అమెరికా సంయుక్త రాష్ట్రములకు నొసగుటకిదివరకే నిశ్చయమయ్యెను.

అమెరికా సం॥ రా॥ నౌకాదళము చేయుచున్నపని

వాషింగ్టన్, నవంబరు 5:—

అమెరికాసంయుక్తరాష్ట్రయుద్ధనావలకు న్యూ బెన్ జేమ్స్ సాలీనాసులను జర్మను జలాంతర్గాములు ముంచుటవల్ల క్రొత్తచర్యలేవియు తీసికొనదలచుటలేదు గాని జర్మను జలాంతర్గాములను కనబడగానే ముంచివేయవలసినదని రూజ్వెల్టుగా రిచ్చిన ఉత్తరువు అమలుజరుగుచున్నదని అమెరికా సం॥ రా॥ నౌకాదళమంత్రి చెప్పెను. 140 జర్మను జలాంతర్గాములను అమెరికా సంయుక్తరాష్ట్రములు ముంచెననువదంతి నిజమని చెప్పలేదు గాని తమ దేశము చాలా జర్మను జలాంతర్గాములు ముంచినట్లు బ్రిటిషువారు చెప్పుకొనుచున్నట్లు చెప్పెను.

అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధనావలు ప్రేల్చిన గుండ్లచే జర్మను జలాంతర్గాముల భాగములు బ్రద్దలై సముద్రముమీద తేలియాడుచుండెనని నౌకాదళాధికారులవల్ల న్యూయార్కు సన్ పత్రికకు తెలిసినది. ఆ ప్రతిక తెలుపు వృత్తాంతము:—"జర్మను జలాంతర్గాములు అమెరికా సంయుక్తరాష్ట్రముల నావలకు కలిగించిన నష్టముకన్న అమెరికా సం. రా. యుద్ధనావలవల్ల పొందిననష్ట మెక్కువయని తెలుపుటకు కొన్ని ఆధారములు కలవు.

అమెరికా సం. రా. యుద్ధనావ ఒకటి యిటీవల 5 జర్మను జలాంతర్గాములనుచూచి రెంటిని ముంచివేసెను.

డానెట్జు బేసినువద్ద జర్మను పలాయనము

జర్మను ఆక్రమణకథను రష్యనులు ఒప్పుకొనుటలేదు

క్రిమియా యుద్ధవిశేషములు

నల్లసముద్రం కోస్తా చేరినట్లు నాజీప్రకటన

మాస్కో, నవంబరు 5:—

టిమ్యోషెంకో నాయకత్వమునన్న ఎర్రసైనికదళములు దక్షిణ రష్యాలో డానెట్జుయందు, ఒకప్రాంతమున ముందుకు పోవుచునే యున్నవి, అని బుధవారంరాత్రి మాస్కో రేడియో తెలిపినది. శవములగుంపులను అనేక శతఘ్నులను వదలిపెట్టి జర్మనులు పారిపోవుచున్నారు. డానెట్జుబేసినులో ప్రతిచోట జర్మనులు గొప్పనష్టములు పొందుచున్నారు.

జర్మనుల మాట నిజంకాదు

క్యూబిషేవు, నవంబరు 5:—

"ఇంచుమించు క్రిమియా అంతటిని పట్టుకొంటిమి," అని జర్మనులు చెప్పిన మాట నిజంకాదు. భూసంధిలో ఇప్పుడు గొప్ప యుద్ధము జరుగుచున్నది. అని లాజవస్కీ చెప్పెను.

సోవియటు సేనలు దూరప్రాచ్యమునుండి ఉపసంహరింపబడినవి. సోవియటు పడమటరంగమున నుంచబడినవి, అని జర్మనులు తెలిపినమాట గురించి లాజవస్కీ ప్రస్తావిస్తూ, సోవియట్లకు నిలవ సేనలు లేవని సూచించడానికిన్నీ, ఏదైనా చర్యతీసుకొనవలెనని జపానును రేకెత్తించుటకును జర్మనులు మాట చెప్పియుందురని లాజవస్కీ చెప్పెను. జర్మనులకు మనస్తత్వశాస్త్రము బాగా తెలియదు. జపాను రుమేనియా కాదు, హంగరీకాదు. జర్మనీకి కావలసిన పనులను జపానుచేయదు. కాని ఇది జర్మనులకు సహజమైన తంత్రము" అని లాజవస్కీ చెప్పెను.

రష్యనులు వెనకకు తగ్గుట

క్యూబిషేవు, (మంగళవారం)

క్రిమియా యుద్ధంగురించి క్యూబిషేవుకు వచ్చిన కడపటి వార్తలబట్టి, జర్మనులు ఒక కొత్తటాంకు డివిజనును దూకించినట్లును, సంఖ్యాబలము ఎక్కువగల శత్రు ఒత్తిడివల్ల రష్యనులు కొత్తస్థలములకు వెళ్లిపోవలసివచ్చినదనిన్నీ జర్మనులు అనేక జనావాస ప్రదేశములను పట్టుకొన్నట్లును తెలియుచున్నది. (ఈ వార్త ఆలస్యంగా వచ్చినది).

క్రిమియా దండయాత్రలో 12 దినముల యుద్ధమునందు జర్మనులకు 50 వేల జననష్టమైనదని మరొకవార్త తెలుపుచున్నది. 178 వ శీఘ్రగామి కాల్బల డివిజనును ఉపయోగించి, సోవియటు సేనలను ప్రక్కవాటుగా చుట్టివేయుటకు జర్మనుల యత్నము విఫలమైనది. సోవియటుసేనలు గట్టిగా బరులుదాడులు జరిపినవి. కాని తాము చేసిన చీలికను ఇంకా వెడల్పుచేయుటకుగాను జర్మనులు ఇంకా సేనలను త్రోసుకొనుచున్నారు. సోవియటు రక్షణలలోనికి లోతుగా చొరబడి విస్తరించినారు.

సెబాస్టపోలును నిలుపుకొనుట రష్యనులకు కష్టము

లండను, నవంబరు 5:—

జర్మనులు చెప్పుకొన్నమాటలు ధ్రువపడితే సెబాస్టపోలును తమ ముఖ్యస్థానముగా నుంచుకొనుట రష్యనులకు కష్టంగా నుండగలదు, అని ఇవాళ లండను అధికార బృందములు అభిప్రాయపడుచున్నారు.

క్రిమియాలో జర్మనులు కొంచెం పెద్ద యెత్తునే దాడి జరుపుచున్నారు. అజావు సముద్రద్వారమునన్న కెర్చిని చేరుటకు వారుచేయుచున్న ప్రయత్నంవల్ల ముఖ్య పరిణామములు కలుగవచ్చును. ఈ ఇరుకు జలసంధిపై అధికారం పొందవలచుటలో జర్మనులఉద్దేశ స్పష్టంకాలేదు. అజావు సముద్రందాటుటకు అది నాందికావచ్చును. లేదా రష్యనులు ఖాళీచేసి వెళ్లిపోకుండ ఆటంకపరచుట ఉద్దేశంగా ఉండవచ్చును. ఆజలసంధియే గొప్ప ఆటంకముగానున్నది. కాకసను కోస్తాలలో దాటుస్థలములు ఏర్పాటుచేసి, శతఘ్నులు, విమానముల ద్వారా ఆధిపత్యం సంపాదిస్తే తప్ప, చాలా సేనలు ఎట్లు రవాణాచేయవీలగునో బోధపడుటలేదు.

బెర్లిను, నవంబరు 5:—

"క్రిమియాలో ప్రవేశము కష్టసాధ్యముగా నున్నా, దక్షిణంగా, తూర్పుగా రష్యను సేనలను తరుముచునేయున్నాము. అని జర్మను హైకమాండు ప్రకటన తెలిపినది.

"యైలా పర్వతములను ఒకచోట చొచ్చుకొనిపోయి, మాసేన నల్లసముద్రం కోస్తా చేరినది. జర్మనువిమానములు క్రిమియారేవులైన సెబాస్టపోల్, యాల్టా, కెర్చిలపై బాంబులు వేసినవి." అని కూడ ఆ ప్రకటన తెలిపినది.

అతిఘోరయుద్ధము జరుగుచున్నది

మాస్కో, నవంబరు 5:—

"క్రిమియా ఇంకా గొప్ప ప్రమాదస్థితిలో నున్నది." అని రెడ్‌స్టార్‌పత్రిక యుద్ధవిలేఖరి నేడు (బుధవారం) తెలిపెను. "రష్యనులు కొత్తస్థానములకు పారిపోయి అక్కడ రక్షణలను దట్టపరుచుకొనుచున్నారు. అతి ఘోరయుద్ధము జరుగుచున్నది. రక్తమయముగా జరుగుచున్నది. సింఫెరోపోలువద్ద కూడా యుద్ధం జరుగుచున్నది." అని అతడు తెలిపెను.

"కొన్నిచోట్ల జర్మనులు మన రక్షకసేనలను వెనకకు నెట్టగలిగిరి. కాని గత 24 గంటలలో శత్రు పురోగమనము కొంత తగ్గినది." అని కూడా అతడు తెలిపెను.

అనలిస్టు వ్యాఖ్య

లండను, నవంబరు 5:—

అనలిస్టు ఇట్లు వ్యాఖ్యచేయుచున్నాడు: జర్మను ప్రకటనను బట్టిచూస్తే, తూర్పురంగమున యుద్ధము క్రిమియాలో చాలా ప్రమాదంగా జరుగుచున్నట్లున్నది. కాని రష్యను ప్రకటన అన్నిరంగములలో యుద్ధం జరుగుచున్నదని తెలుపుచున్నది. క్రిమియాలోని రష్యనుసేన చిన్నగుంపులుగా చీల్చివేసితిమని జర్మనులు, మరల చెప్పుకుంటున్నారు. కాని, ఆపని పూర్తిఅయినదని ఇప్పుడు చెప్పుటవల్ల మొదట చెప్పినమాట కొంత తొందరపడి ముందుగనే చెప్పినట్లు అంగీకరించుచున్నారు. జర్మను పురోగమనము ఇప్పటి జోరుతో సాగితే, ఈ జయం

(6 పేజీ చూడుడు)

అమెరికాతో ఒడంబడికకు జపాను ఆఖరుయత్నం

జపానునుండి క్రొత్తనిపుణుని ప్రయాణము

ఉభయదేశ సంబంధములు విషమస్థితిలోనున్నట్లు అమెరికా ప్రకటన

టోకియో, నవంబరు 6:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలోని జపాను రాయబారి యగు నోమూరాగారికి ప్రత్యేక సలహాదారులుగా పనిచేయుటకై కురుసూగారిని జపాను పంపుచున్నట్లు జపాను ప్రచురణశాఖవారు ప్రకటించిరి. కురుసూగారు నిన్ననే అమెరికా సంయుక్త రాష్ట్రములకు పయనమైరి. జపానుకు అమెరికా సంయుక్త రాష్ట్రములకు జరుగుచున్న రాయబారములలో నోమూరాగారికి వీరు సహాయిచ్చుచుందురు.

కురుసూగారిని జపాను పంపుచున్నది, అమెరికా సం॥ రా॥ తో ఒడంబడిక కుదురుటకొరకు ఆఖరు యత్నము చేయుటకేనని జపాను ప్రభుత్వ వార్తాసంఘము ప్రకటించినది. కాబట్టి ఇదే చివరి ప్రయత్నం.

న్యూయార్కు, నవంబరు 6:—

వాషింగ్టను కెలిగ్రాములను బట్టిచూడగా జపాను ప్రత్యేక రాయబారి కురుసూగారు జపాను అమెరికా సమస్యలను శాంతంగా పరిష్కరించుకొనుటాని కొకసూత్రాన్ని వెంటబెట్టుకొని వస్తున్నాడని తెలుస్తున్నది. అంతేగాకుండా జపాను ప్రధాని జెనరలు టోజో స్వయముగా రూజ్వెల్టు అధ్యక్షునకు ఒక సందేశము నంపుచూ, జపాను అమెరికాతో శాంతంగా పరిష్కారము చేసుకొనే మార్గాన్ని సూచించినట్లున్ను వాషింగ్టను రాజకీయవర్గములం దనుకొనుచున్నారు.

లండన్, నవంబరు 5 —

వీరి నియామకమును గురించి రాయిటరు విలేఖరి యిట్లు అభిప్రాయపడెను:—

"అమెరికా సంయుక్త రాష్ట్రములతో రాయబారములు ఫలించవలెనని జపాను వాంఛించుచున్నట్లు ఇందువల్ల స్పష్టపడినది. కురుసూగారి ప్రయత్నము ఫలించనిచో జపాను యుద్ధమునకు తెగబడునని చెప్పవచ్చును. అమెరికా సంయుక్త రాష్ట్రములు కోరకుండానే జపాను ఈ క్రొత్త ప్రతినిధిని పంపుచున్నది.

రాయబారములు ఫలించవలెనను ఆశ జపానుకున్నట్లు దీనినిబట్టి గ్రహించవచ్చును. కాని ఇవి ఫలించు నవకాశ మున్నదా? జపాను విదేశాంగ మంత్రి కార్యాలయము వారు ప్రచురించు పత్రిక జపాను తరఫున కొన్ని షరతులను తెలిపెను. ఇవి అమెరికా సంయుక్తరాష్ట్రములకు అంగీకార యోగ్యమగుట అసంభవము. చైనా బ్రిటను డచ్ ఈస్టిండీసు అమెరికా సంయుక్త రాష్ట్రములు దూరప్రాచ్యములో అనుసరించుచున్న సమష్టి కార్యపద్ధతిని ఇకమీద మానుకొనవలెనను షేజపాను షరతుల సారాంశము. ఈ పత్రిక తెలిపిన షరతులు జపాను ప్రభుత్వం వారి షరతులు కాకున్న యెడల ఒడంబడికకవకాశముండును. అవియే జపాను ప్రభుత్వంవారి షరతులైనచో అట్టి యవకాశముండదనియే చెప్పవలెను."

అమెరికా సం॥ రా॥ మంత్రి ప్రకటన

"జపాను క్రొత్త ప్రతినిధిని పంపవలెనని మేము కోరలేదు. జపాను తనంతట తానే కురుసూగారిని పంపుచున్నది. మాదేశముతో రాయబారములు సాగించుటలో జపానురాయబారికి వీరు సలహాదారులుగా నుందురని జపాను ప్రభుత్వము తెలియజేసినది." అని అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగమంత్రి యగు కార్డెలుహల్ గారు చెప్పిరి.

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము ఈవిషయమై యెట్టి ప్రకటనయు చేయలేదు గాని జపాను అమెరికా సంయుక్తరాష్ట్రముల మధ్య సంబంధము అతి విషమస్థితిలో నున్నదని ప్రభుత్వాధికారులు చెప్పిరి. అమెరికా సం॥ రా॥ నౌకాదళ శాఖామాత్యులగు నాక్సుగారును ఇటీవల యీమాటయే చెప్పియుండిరి.

శ్రీ విజయనగరము మహారాజకుమార్

ఆంధ్రమహాసభాధ్యక్షుడు

విశాఖపట్నం ప్రయాణము

బెనారెస్, నవంబరు 6:— ఆంధ్రమహాసభ 22 వ సమావేశమునకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిన విజయనగరము మహారాజకుమార్ గారు రేపు బయలుదేరి విశాఖపట్నము వెళ్లుచున్నారు. మహాసభ విశాఖపట్నములో నవంబరు 22, 23 వ తేదీ లందు జరుగును. (అ. ప్రె.)

బర్మా-ఇండియా ఒడంబడిక

భారత అసెంబ్లీలో చర్చ

సభలో బోజమనుగారు తెలిపిన సంగతులను గురించి బర్మా భారతీయులు ప్రతినిధుల ప్రకటన

ఢిల్లీ, నవంబరు 5:— ఇండియా ప్రభుత్వం దేశాంతర భారతీయ శాఖ కార్యదర్శి బోజమనుగారు నిన్న భారత అసెంబ్లీలో బర్మా-ఇండియా ఇమ్మిగ్రేషను ఒడంబడికమీద చర్చ జరిగినప్పుడు తెలిపిన కొన్ని సంగతులను గురించి యిప్పుడు ఢిల్లీలో వున్న బర్మా భారతీయులు ప్రతినిధులు యీ లాగు ఒక ప్రకటన చేశారు.

"రంగూనులో ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు ఆఖరున కలిగిన వకవిషయమును తప్ప తక్కిన అన్ని విషయాలను రంగూను భారతసంఘంవారికి యెప్పటికప్పుడు తెలుపుతూనే వున్నారు" అని బోజమనుగారు చెప్పారు. ఇది యెంత మాత్రం నిజంకాదు. వడంబడికలోవున్న 20 ముఖ్యాంశములలో ముఖ్యాంశములనుగురించి భారతప్రభుత్వ ప్రతినిధులు రంగూను భారత సంఘంవారికి తెలుపనేలేదు. బాగువులు, విసాలురుసుములు, కోటాలు, శిక్షలు, ఏ. పెరిమిట్లు కోరేవారికి చదువు అర్హత, నివాస రుసుము బి. పెరిమిట్లు యిచ్చేదెప్పు, తిరిగి పంపివేయడానికి రుసుము, 12 నెలల కంటే హెచ్చుగా బర్మాకు వెలుపలనున్న వారి అర్హతలను తొలగించుట, అర్హతలుగల వారి బంధువులకు ఏ. పెరిమిట్లను మాత్రమే యిచ్చుట, ఏ. బి. పెరిమిట్లకు అత్యధికమైన రుసుములను విధించుట, మొదలైనవాటిని గురించి ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు రంగూను భారతసంఘంవారికి తెలుపనేలేదు తమ కవసరమని తోచిన వాటిని గురించి మాత్రమే వారు రంగూను సంఘంవారితో ఆలోచించారు. ఒడంబడికను ప్రారంభించిన పిమ్మట 26-7-41 వ తేదీని రంగూనుభారత సంఘంవారు ఇండియా దొరతనంవారికి పంపినతంతివార్తలవల్లను 7-8-41 వ తేదీని బర్మాభారత వర్తక సంఘంవారున్నూ నాటుకోటిసెట్ల సంఘంవారున్నూ దేశాంతర భారతీయ శాఖాసభ్యులకు పంపిన మెమోరాండంవల్లను ఆఖరున 7-10-41 వ తేదీని బర్మాభారతీయ ప్రతినిధిసంఘంవారు పంపిన మెమోరాండం వల్లను యీసంగతి స్పష్టంగా తెలుస్తూనే వుంది. భారత ఎమిగ్రేషను స్థాయిసంఘంవారి యెదుట బర్మాభారతీయ ప్రతినిధులు యీసంగతుల నన్నిటిని 7-10-41 వ తేదీని తెలిపారు. అప్పుడా సభలో వాజపేయ గారున్నూ, బోజమనుగారున్నూ కూడా వున్నారు. ఈ విషయాలను ప్రకటిస్తే పత్రికలలో విమర్శలు చాలా అధిక మవుతాయని తలచి మేమిప్పటివరకు యీ విషయమును వెల్లడి చేయలేదు. నిన్నటి సభలో బోజమనుగారు అబద్ధములైన సంగతులను చెప్పినందువ మేము వీటిని వెల్లడిచేయడం తప్పనిసరిగా యేర్పడ్డది. ఇండియాకు వచ్చిన బర్మాభారతీయుల ప్రతినిధులలో రంగూను భారతీయ సంఘసభ్యులు అయిదుగురు కూడా వున్నారు. వారి అంగీకారంతోనే మేమీ ప్రకటనను చేశాము." (అ. ప్రె)

ఇంగ్లాండుపై విమానదాడి

లండను, నవంబరు 6:— నిన్న చీకటిపడ్డ తరువాత ఒక శత్రు విమానం ఇగ్లండు నైరుతి భాగం మీదికి వచ్చి బాంబులు వేసిందనిన్ని, కొద్దినష్టం కలిగిందని వైమానిక మంత్రివర్గం వారు ప్రకటించిరి. అంతకంటె విశేషమేమిన్నీ లేదు.

మద్రాసు ఫిరంగి

ప్రతిరోజు 4 గంటలకువేసే ఫిరంగిగుండు 11 వ తేదీ అట్లాగాకుండా ఉదయం 9 గంటలకే కాల్చెదరు.

మదరాసు పోర్టుట్రస్టు సవరణబిల్లు

సెలక్టుకమిటీవారి నిర్ణయాలు

ఆంధ్రఛేంబర్ ప్రతినిధులనుకూడ ట్రస్టీలుగానియమించవలెననుట

ఢిల్లీ, నవంబరు 5:— మదరాసు పోర్టుట్రస్టు బిల్లును పరిశీలించడానికి భారత అసెంబ్లీవారిచే నియమించబడిన సెలక్టుకమిటీవా రీదిగువ సూచనలను చేశారు.

ట్రస్టీలసంఖ్య 15 నుండి 18 కి హెచ్చించబడవలెను. దక్షిణ యిండియా తోళ్ల వర్తకులసంఘం ప్రతినిధులనిద్దరిని ట్రస్టీలుగా నియమించవలెను. మదరాసు ట్రేడ్సు అసోసియేషను ప్రతినిధులిద్దరిప్పుడు ట్రస్టీలుగా వున్నారు. ఇటుపైని యీ సంఘము ప్రతినిధి వక్కడుమాత్రమే ట్రస్టీగా వుండవలెను. ఇప్పుడు ఆంధ్రకామర్సు ఛేంబరు ప్రతినిధులలో వక్కరుకూడా ట్రస్టీగాలేరు. ఈసంఘంప్రతినిధులుకూడా ట్రస్టీలుగా వుండవలెను. కార్మికులప్రతినిధిని ఇండియా దొరతనంవారు ట్రస్టీగా నియమించడంలో రిజిష్టర్డు ట్రేడుయూనియనులు వున్నచోట వాటిప్రతినిధితో ఆలోచించినతరువాతనే నియమించవలెను."

జమునాదాసు మెహతాగారి సూచనలు

సెలక్టు కమిటీ సభ్యులలో వకరైన జమునాదాసు మెహతాగారు ప్రత్యేకంగాయీ దిగువ సూచనలను చేశారు, పీటిని ఏ. ఎన్. చటోపాధ్యాయిగారుకూడా బలపరిచారు. "జాతులనుబట్టిట్రస్టీలనుని యమించగూడదు. నకయూరోపియనుకామర్సు ఛేంబరుప్రతినిధిని ట్రస్టీగా నియమించగూడదు. 19 వ శతాబ్దములో యిదిఅవసరమని భావింపబడి వుండవచ్చునుగాని 1941 లో యిది అవసరం కాదు. ఇప్పుడుభారతీయవర్తకులుచాల చురుకుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు భారతీయులు తమ ఆత్మగౌరవమును గురించి చాలా పట్టుదలతో వున్నారు. జాతిని బట్టి విదేశీయులకు ప్రాతినిధ్యము నియ్యడానికి భారత అసెంబ్లీ వారంగీకరించరు. ఇదివరకే వీరి ప్రతినిధుల సంఖ్య చాలా హెచ్చుగా వుంది. ఎన్నుకొనబడిన 11 మంది సభ్యులలో 5 ట్రస్టీలుగా వున్నారు. 18 మంది ట్రస్టీలలోను 2 కార్మికులుండవలెను. వర్తకసంఘాలకన్నిటికి వక్క నియోజకవర్గమే వుండవలెను. వారే ట్రస్టీలనందరిని యెన్నుకోవలెను. మదరాసు వర్తకసంఘాలలో ట్రేడ్సు అసోసియేషను వ్యాపారం చాలా కొద్దిగానేవుంది. ఈ సంఘంవారు యూరోపియనులు కావడంవల్ల వీరి ప్రతినిధొకనిని ట్రస్టీగా నియమించారు. మదరాసు రేవులో మిక్కిలి గొప్ప వ్యాపారం చేస్తూవున్న 12 భారత సంఘాల ప్రతినిధుల నెవరిని ట్రస్టీలుగా నియమించలేదు." (అ. ప్రె)

సూయజుకాల్వ కంపెనీ వాటాలు

జర్మనులు కొన్నప్పటికి అధికారం తీసుకోలేరు

లండను, నవంబర్ 4:— "సూయజుకాల్వ ఉపయోగం గూర్చి ఆఖరు నిర్ణయంచేయు అధికారం ఈజిప్టుకే వుంటుంది." అని ఈజిప్టు నిపుణు డొకడు నుడివెను. జర్మనులు సూయజుకాల్వ కంపెనీవాటాలు ఫ్రాంసులోనివారి వద్దనుండి కొంటున్నారని తెలిసి దానిగూర్చి ఆతడిట్లనెను. ఇంగ్లాండు మధ్యధరా ప్రాంతములను కాపాడుచుండగ కాల్వ ఎవరి స్వాధీనంలో ఉన్నా చింతలేదు.

ఫ్రాంసులో ఉన్న వాటాలు 25,000 యిప్పటికి జర్మనీ కొన్నదట. మిగిలినవన్నీ జర్మనీ కొన్నా జర్మనీకి అధికారం మాత్రం రాదు.

ఫ్రాంసులో చిన్న చిన్న పెట్టుబడిదారులకు పంచబడి నాటిలో 52 వంతు వాటాలు ఉన్నవి. అవన్నీ జర్మనీ సేకరించుట కష్టం. ఇంగ్లాండునకు 44% వాటాలు గలవు. పది వాటాలకు మించి ఏ ఒక్కరికి ఉండరాదు. అందుచే జర్మనీ కొన్నవాటాలన్ని చాల మంది షేర్లను పంచి ఎక్కువవోట్లబలం సంపాదించుననుకుంటే, ఇంగ్లాండు కూడ అట్లుచేసి, జర్మనీ ఓట్లకన్న ఎక్కువ వోట్లు సంపాదించ కల్గును. (యు. ప్రె.)

డచ్ఈస్టిండీస్ వైఖరి

టిమోరుకు పెట్రోలుపంపువిషయమై నిషేధము

టిమోరువరకు జపాను తన విమానసర్వీస్ ఏర్పాటుచేసినది టిమోరులోని జపానువారికి పెట్రోలు లభించకుండునట్లుగా తన ఎగుమతులను డచ్ఈస్టిండీసునియామకు మొదలించుకొనునని తెలిసినది.

దేవాలీ శిబిరం ఖైదీల సౌకర్యాలు

గాంధిమహాత్ముని అభిప్రాయం

కాశీ, నవంబరు 5:— కార్మికనాయకుడు ఎ. ఎన్. భార్గవ గారిమధ్య సేవాగ్రామంవెళ్లి మహాత్మునితో మాట్లాడి యీవాళ కాశీవచ్చారు. "దేవాలీ శిబిరంలోని రాజకీయఖైదీలు కోరినసౌకర్యాలను దొరతనంవారు వారికి సమకూర్చకపోవడాని కేవిధమైన కారణముూలేదు. ఖైదీలు తమకు ముఖ్యంగా కావలసినవాటిని మాత్రమే కోరారు" అని గాంధిమహాత్ము డన్నాడని భార్గవగారు చెప్పారు. (అ. ప్రె.)

* * *

ఎం. ఎస్. జోషీగారు మళ్లీ దేవాలీ వెళ్లుట

శాఖ్జనాగారికి, మంగళసింగుగారికి అనుమతి నియ్యకపోవుట

ఢిల్లీ, నవంబరు 5:— భారత అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యులైన మోహనలాలుశాక్జనా, సర్దారు మంగళసింగుగార్లు దేవాలీ శిబిరానికి వెళ్లగోరితే దొరతనంవారు వారికి అనుమతి నియ్యలేదు. యం. యస్. జోషీగారివాళరాత్రి దేవాలీ శిబిరానికి వెళతారు. వీరీసారి దొరతనంవారి ప్రతినిధిగా వెళ్ళడంలేదు. "మీరు నిరాహార దీక్షను మానేస్తే మీ సౌకర్యాలనుగురించి దొరతనంవారు త్వరలోనే అనుకూలమైన ఉత్తరువులను చేస్తారుగనక మీరు నిరాహార దీక్షను మానవలెనని వారికి నచ్చచెప్పడానికే జోషీగారివాళ మళ్ళీ దేవాలీశిబిరానికి వెళుతున్నారు. (అ. ప్రె.)

దేశరక్షణ సలహాసంఘం

సభ్యులకు స్థితిగతులన్నియు చూపబడును

న్యూఢిల్లి, నవంబరు 6:- సరియైన యేర్పాటులు చేయ వీలగుచో దేశరక్షణ సలహా సంఘమునందలి శాసన సభ్యులకు ప్రస్తుతము జరుగుచున్న దేశరక్షణ యేర్పాటులు భారతదేశములో యెంత ఉత్పత్తిచేయ వీలగును? అను విషయములను తెలుపుట ప్రభుత్వమువారి ఉద్దేశ్యమైనట్లు తెలియుచున్నది. దేశరక్షణ యేర్పాటులు చేయబడిన స్థలములకు తీసుకొనివెళ్లి చూపెదరు. మరియు ఆయుధ సామగ్రి ఉత్పత్తియగుచున్న స్థలములకు సభ్యులను తీసికొనివెళ్లి చూపెదరు. మరియు మధ్యప్రాచ్యము, దూరప్రాచ్యములలో భారత సైనిక శిబిరములకు తీసికొనివెళ్లి చూచుటగూడ ప్రభుత్వమువారి ఉద్దేశ్యమైనట్లు తెలియుచున్నది. నార్తరను కమాండులోని సైనికరక్షణ యేర్పాటులను శాసనసభ సమాప్తము కాగానే చూచుటకు యేర్పాటులు జరుగుచున్నవి. (అ. ప్రె.)

అంతర్జాతీయ కార్మిక సమావేశము

ముఖ్య తీర్మానములు

రూజ్వెల్టుగా రుపన్యసింతురు

న్యూయార్కు, నవంబరు 5:— బ్రిటను చైనా రషియాలను గెలిపించుటకుగాను అన్ని దేశములు వాటికి యుద్ధసామగ్రిపంపవలెననియు యుద్ధానంతర ఆర్థిక పునర్నిర్మాణమును గురించి సూచనలు వెంటనే ప్రారంభము కావలెననియు, చర్చిలు రూజ్వెల్టుగార్లు నిర్ణయించినఅట్లాంటిక్ సూత్రములు అమోదార్హములు శ్లాఘనీయములు అనియు, అంతర్జాతీయ కార్మిక సమావేశము తీర్మానించెను.

ఈ సమావేశములో రూజ్వెల్టుగారు గురువారంరాత్రి ఉపన్యసింతురు.

ఆయుధోత్పత్తి

పై సంవత్సరమునుండి జర్మనీని అమెరికా మించగలదు

వాషింగ్టన్ నవంబరు 5:— "పైసంవత్సరపు మార్చి ఏప్రిలు నెలలనుండి జర్మనీ మొత్తం తయారుచేయగల యుద్ధసామగ్రికన్న అమెరికా సం॥ రాష్ట్రములు ఎక్కువ యుద్ధసామగ్రి తయారుచేయగలవు" అని కాల్వెలుగారు చెప్పిరి. జర్మనీ యిప్పుడు నెలకు విమానముల ఇంజన్లను 5 వేలను తయారుచేయుచున్నది. జర్మనీ ఉత్పత్తినెలకు 3500 ఇంజన్లు మాత్రమే.

ఫోర్డు మోటారు కంపెనీ నెలకు 400 టాంకు శకటములు నుత్పత్తిచేయునట్లు ప్రకటించెను.

భారత అసెంబ్లీ

హెడాజీ యాత్రికులను గురించిన తీర్మానం

సర్ అబ్దులు హాలీం ఘుజనవీగా రుపపాదించగోరుట

ఢిల్లీ, నవంబరు 5:— నిన్నమధ్యాహ్నం అసెంబ్లీలో ఇండియా బర్మా ఇమ్మిగ్రేషను వడంబడికను గురించిన చర్చ తాత్కాలికంగా విరమించబడగానే హెడాజీయాత్రికుల ప్రయాణసౌకర్యములను గురించి సర్ అబ్దులు హాలీం ఘుజనవీగారు అడ్జర్నుమెంటు తీర్మానము వుపపాదించారు. "కలకత్తానుంచి వక్క స్టీమరుమాత్రమే యాత్రికులతో బయలుదేరవలెను. యాత్రకు వెళ్లదలచినవా రినందరిని కూడా దానిలోనే యెక్కించుకోవలెను గనక అది చాలా పెద్దదిగా వుండవలెను అని ఇండియా దొరతనంవారు తెలిపారు. మొదట స్టీమునావిగేషను కంపెనీవారు తమ స్టీమరులలో వకదానిలో ప్రయాణికులను తీసుకొనివెళ్లడానికి సింధియాస్టీము నేవిగేషను కంపెనీవా రంగీకరించారు. మొగలు కంపెనీవారు అక్బర్ అనే స్టీమర్ను పంపుతామన్నారు. అది అంత పెద్దదికాదు. గనక దానిలో యీ యాత్రికులు బయలుదేరలేదు కిలకత్తానుంచి స్టీమరులు హెడాజుకు ప్రయాణికులను తీసుకొని వెళ్ళకుండా చేయడానికి దొరతనం వారు పన్నినపన్నాగం లో మొగలు కంపెనీవారు కూడా షరీకు అయినారు అని ఘుజనవీగా రన్నారు.

అక్బరు స్టీమరులో 1347 మంది యాత్రికులకు స్థలం వుంది. గనక యిది యాత్రికులకందరికీ సరిపోతుందని ఇండియా దొరతనం వారు తెలియజేశారు. దీనిలో వెళ్ళడానికి యాత్రికులంగీకరించలేదు. మొదట కంపెనీ వారికి దురుద్దేశం వున్నదో లేదో నేను తెలుసుకోడాని కవకాశం లేదు, గనక ఘుజనవీగారు తీర్మానమును వదులుకోవలెను, అని అనీగారన్నారు.

ఘుజనవీ:— దొరతనంవారు వాగ్దానం చేస్తే వదులుకుంటాను.

అధ్యక్షుడు:—" మీరు దీనిని వదలుకోవడానికి షరతులను కోరగూడదు,"

ఘుజనవీ:—"ముందు సంవత్సరంలో కలకత్తారేవునుంచి యాత్రికులను తీసుకొని వెళ్లడానికి 1400 మందికి సరిపడే స్టీమరునే దొరతనంవారు యేర్పాటు చేయవలెను గాని చిన్నస్టీమరులను యేర్పాటు చెయ్యగూడదు."

ఆనీగారు:—"అప్పటికి యుద్ధం ముగిసినట్టయితే నేను దీనినిగురించి ఆలోచిస్తాను" తరువాత ఘుజనవీగారు తీరుమానమును వదులుకున్నారు.

అలిఘురు విశ్వవిద్యాలయచట్టం సవరణ బిల్లు

ఈవాళ భారతఅసెంబ్లీలో రాజప్రతినిధి కార్యసంఘసభ్యుడు ఎన్. ఆర్. సర్కారుగారు అలిఘురు విశ్వవిద్యాలయ చట్టంలో కొన్ని సవరణలను చేయడానికి వకబిల్లును వుపపాదించారు. "స్త్రీలు డిగ్రీలను బడయుటకు తను విద్యను నేర్పుటకు అలిఘురులో స్త్రీలకు ప్రత్యేకంగా వకకళాశాల నేర్పరచాలి.¹ 2. ఈ కళాశాలలో చదివి డిగ్రీపరీక్షలలో పాసైనవారికి డిగ్రీలనిచ్చుట వీటిని చట్టంలో యిప్పుడు చేర్పవలెను" అని సర్కారుగారు చెప్పారు. (అ. ప్రె.)

డిటిన్యూ మరణము

వేలూరుఆస్పత్రిలో

వేలూరు, నవంబరు 6:— ఎస్. పరమశివముపిళ్లెగారు, (దక్షిణ ఇండియా రైల్వే కార్మికసంఘము కార్యదర్శి,) ప్రస్తుతము వేలూరు జెయిలులో డిటిన్యూగా నున్నవారు నిన్నరాత్రి వేలూరు ప్రభుత్వపు ఆస్పత్రిలో చనిపోయిరి. వీరికి చాల జబ్బుగ నుండుటనే జెయిలు అస్పత్రినుండి ప్రభుత్వమువారిఆస్పత్రికి మార్చి, వారి బంధువులకు తేలిక మూలముగా యిదివరకే తెలియజేసి యుండిరి. పరమశివంగారు యిటీవలనే అరెస్టు చేయబడిరి. (ఒ. వి.)

ఘోరమగు విమాన ప్రమాదం

వాషింగ్టన్, నవంబర్ 4:— అమెరికా సంయుక్త రాష్ట్రములలో కాలిఫోర్నియాలో ఒకచోట ఒక కొండపైన 3 సైనిక విమానములతోపాటు మరొక బాంబరు విమానముకూడ కూలెను. ఆ బాంబరు విమానములో నున్న 12 సురు మరణించిరని తెలియుచున్నది.

వేవెల్‌గారు

ఇండియాకు ప్రయాణమగుట

సింగపూరు, నవంబరు 5:— ఇండియాసర్వసేనానియగు వేవెల్ గారు సింగపూరునుండి నేడుదయం ఇండియాకు బయలుదేరిరి.

వార్తాపత్రికలకు కాగితాల సప్లయి

వార్తాపత్రికల సంఘము ప్రతినిధులు కామన్సుమెంబరుతో సంప్రతింపు

ఢిల్లీ, నవంబరు 5:— ఇండియను, ఈస్టరును వార్తాపత్రికల సంఘమువారి సభ యీవాళ ఢిల్లీలో జరిగింది. వార్తాపత్రికలకు కావలసిన కాగితాలసప్లయి, కాగితాలసైజు చిన్నదిగా వున్నందున దిన పత్రికల పేజీల సంఖ్యను నిర్ణయించుట, పత్రికల ఖరీదును చందా మొత్తమును హెచ్చించుట, మొదలైన విషయాలను గురించి యీవాళ వీరు చర్చించారని తెలిసినది.

ఈ సంఘ సభ్యులలో యీ దిగువ పత్రికల సంపాదకులు వాళరాజ ప్రతినిధి కార్య సంఘం వాణిజ్య సభ్యుడు సర్ రామస్వామి మొదలియారు గారితో యీవాళ మధ్యాహ్నం మాట్లాడారు. మాట్లాడిన వారిపేర్లు అగ్ఞరుమారు గారు, స్టేట్సుమను కే. శ్రీనివాసనుగారు, హిందు తుషార కాంతిఘోషుగారు, అమృత బజారు స్మిథుగారు, టైమ్సు అఫ్ఇండియా బాలీగారు, ట్రిబ్యూను సి. ఆర్. శ్రీనివాసనుగారు, స్వదేశమిత్రను దేవదాను గాంధిగారు, హిందూస్తాను టైమ్సు నైటు గారు, సివిలు మిలిటరీ గెజెటు కాలీగారు, స్టేట్సుమను ఆనూడేగారు ఈ సంఘం కార్యదర్శి. (అ. ప్రె.)

అమెరికాకు ఫిన్లాండుజవాబు

సంతృప్తికరముగానుండదు

విచీ, నవంబరు 5:— అమెరికా సంయుక్తరాష్ట్రములు చేసిన హెచ్చరికకు ఫిన్లాండుచెప్పుజవాబు వెనుక బ్రిటనుకు తెలిపిన జవాబువలె నుండునని ఫిన్లాండు ప్రభుత్వాధికారి చెప్పెను. "1939 లో రషియా మాదేశముపై దాడివెడలెను. ఫిన్లాండు ప్రస్తుతవైఖరి తత్ఫలితము" అని ఫిన్లాండుప్రభుత్వము జవాబుచెప్పును.

ఫిన్లాండుకు అమెరికా సంయుక్తరాష్ట్రములు చేసినహెచ్చరిక అమెరికా సంయుక్తరాష్ట్రములలో ప్రభుత్వప్రతికూలురగు హూవరుగారికి నచ్చలేదు.

(5-వ పేజి తరువాయి)

ఫలితములు తెలియుటకు ఎక్కువ ఆలస్యంకాదని అంటున్నారు. అనగా, సెబాస్టపోలునుగాని, కెర్చినిగాని, రెంటినిగాని ముట్టడించి, పట్టుకొనుట అది అర్థంకావచ్చును. క్రిమియాలో జర్మనులు విమానభూములు స్థాపించగలిగితే వారి విమానములు సెబాస్టపోలును నౌకాస్థానముగ వినియోగించుటకు వీలులేకుండ చేయగలవు. రష్యను నౌకాదళమునకు అందుబాటులోనున్న మరొక మంచి రెండైన నావికారేవు నొవొరసిస్కు కూడా కెర్చికి 50 మైళ్లలో నున్నందున క్రిమియాకు సులభంగా అందుబాటులో నుండగలదు. అందువల్ల, తక్కిన రెండురేవులంత ఎక్కువగా కాకపోయిన, కొంత నిలవడానికి స్థలం ఉన్నది. గాబట్టి రష్యను యుద్ధనావలు బాటూంలో తలదాచుకొనవలసివచ్చునట్లుగుపడుచున్నది. ఆరేవు చిన్నదేగాక, పడమటినైరుతినుండి, వాయవ్యమునుండి సుడిగాలికి లోనవుతుంది. సెబాస్టపోలును జర్మనులు పట్టుకోవడం కష్టమే.

క్రిమియా యుద్ధం (గత శతాబ్దంలో)ముప్పుడు కొంటు టాడిల్‌బెన్ అనగరరక్షణలో ప్రపంచ విఖ్యాతిపొందియుండెను. ఆనాటి నుండి సెబాస్టపోలు రక్షలు కొత్తరకంగా యేర్పాటుచేయబడినది.

కెర్చిస్థితి వేరు. అక్కడి రక్షణలు తాత్కాలికంగా యేర్పాటయినవి. ఈ కోటలపు వైపుబాంబింగునుండి కాపాడజాలవు. జర్మనులకు స్థానికంగానున్న విమానాధిక్యతను ఏమాత్రం ఉపయోగించినా పెట్రోలు సరఫరా చిక్కగానుండును. అక్కడి సేనలను సివిలు ప్రజలను బాగా బలికొనగలరు.

రష్యను ప్రతిఘటనను జర్మనులు అణచివేయగలిగితే, ఆజలసంధిని కాకససుపై దండయాత్రకు దగ్గిరదారిగా జర్మనులు వినియోగిస్తారా అనే విషయం గురించి చాలాతర్కములు సహజంగా జరుగుచున్నవి. కాకససుపై ప్రదేశం కష్టమైనది కాబట్టిన్నీ, రష్యన్ నౌకాదళము ఇంకా ఉండగానే జలసంధిని రక్షించుట సులభం కాదుకాబట్టిన్నీ, నల్లసముద్రములో తిరు నౌకారవాణాలను హెచ్చుచేయుటకుగాను జర్మనులు క్రిమియాను అగ్రవిమానస్థావరము గామాత్రమే వినియోగింపగలరు. అంతకంటె ఎక్కువగా వినియోగింపవీలులేదు, అని లండనులోని విజ్ఞుల అభిప్రాయము.

ముర్మాంస్కుపై సేన్‌లండుసేనల విజృంభణ గురించి జర్మనులు తెలిపినవార్తలను ధృవపరుచు సాక్ష్యం లండనుకు రాలేదు. అమెరికన్ లేఖకు ఫిన్‌లాండు జవాబుయివ్వకముందే ఆదేశాన్ని కట్టెన్నచుటకు అది ఉద్దేశింపబడి యుండవచ్చును.

నెల్లూరు అల్లరులు



అల్లరుల సందర్భమున మహమ్మదీయు లుండు ప్రదేశములందలి హిందువులు తమఇండ్లను ఖాళీచేసి మూట ముల్లె బండ్లపై హిందువు లుండుపేటకు తీసికొని పోవుటను చూపుదృశ్యము.

సర్ షఫత్ అహమ్మదుఖానుగారు



దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమిషనరు బొంబాయినుండి బయలుదేరుట

చినఅమెరం కోఆపరేటివ్ ప్రెసిడెంటుగారిపై కేసు

విడుదల చేయుచు భీమవరం మాజిస్ట్రేటు తీర్పు

భీమవరం, నవంబరు 2:— చినఅమెరం కోఆపరేటివు సొసైటీకి, పూర్వము ప్రెసిడెంటుగా ఉన్న సాగివెంకట్రామరాజుగారు సదరు సంఘము తరఫున 1033 బస్తాల ధాన్యంగల రెండు గాదులను కృష్ణా కోఆపరేటివుబ్యాంకువారికి తనఖాపెట్టి సదరు తనఖాబాకీ తీర్మానం చేయకనే గాదులలోని ధాన్యం స్వాధీనంచేసుకొన్నట్లు కోఆపరేటివ్ డిపార్టుమెంటువారిచే పెట్టబడిన కేసులో భీమవరం డిప్యూటీకలెక్టరు చెలికాని నల్లారావుగారు మొన్నటిదినము తీర్పుచెప్పినారు.

బ్యాంకువారిని మోసంచేసేరనే నేరం క్రింద ఇం. పీ. కో. 406,420 సెక్షనుల క్రింద కేసుపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున తొమ్మండుగురు సాక్షులు విచారణ గావింపబడ్డారు. డిప్యూటీకలెక్టరుగారు సదరు వెంకట్రామరాజుగారికి బ్యాంకును మోసంచేసే దురుద్దేశ్యం యేమీ లేదనిన్నీ, తనఖా గాదులలోను, ధాన్యం, కొన్న కమిషన్ కొట్టువారు అర్థికకల్లోలంవల్ల డబ్బు వెంటనే బ్యాంకులో కట్టలేకపోయినారనిన్నీ అభిప్రాయపడి ముద్దాయి నిర్దోషి అని విడుదలచేసారు. జోస్యుల అచ్యుతరామయ్యగారు ముద్దాయి తరఫున పనిచేసినారు. (స్వ. వి.)

భీమవరంబోర్డు ప్రాథమికోపాధ్యాయ యూనియన్ సమావేశము

నవంబరు 3:— నిన్న ఆకువీడు గ్రామములో భీమవరంతాలూకా బోర్డు ప్రాథమికోపాధ్యాయ యూనియన్ యొక్క స్థాయీసంఘ సమావేశము శ్రీవేమూరి వెంకట్రాయ్యగారి అధ్యక్షతను బోర్డు బాలురపాఠశాలలో జరుపబడ్డినది. అందు కొన్ని ముఖ్యాంశములు చర్చింపబడి తీర్మానింపబడెను. బడిదినములు 200 కు తగ్గించి వేసవి సెలవులు 1½ మాసములు మంజూరు చేయింపవలసినదిగా కోరబడినది. 1-8-40 కి పూర్వము నుండి పనిచేయుచు ప్రొబేషనరీ పీరియడు పూర్తిచేసిన అట్టింగు ఉపాధ్యాయులను ఖాయపరచి, ప్రావిడంటు ఫండు మినహాయింపుకు అవకాశమీయవలసినదిగా కోరిరి. సీనియారిటీ ప్రకారము జిల్లాలోని ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టును తయారు చేయింపవలసినదిగా కోరియుండిరి. 8 వ తే॥ గవర్నమెంటు పరీక్షలకు ప్రశ్నాపత్రములిచ్చుటకు, జవాబులు దిద్దుటకునూ ఆ తరగతి బోధించు ఉపాధ్యాయులనే నియమింపవలసినదిగాను కోరియుండిరి. బోర్డు ఉపాధ్యాయుల జీతములు, 20 వ తారీఖు లోపున చేరులాగున ఏర్పాటు చేయగలందులకు ప్రెసిడెంటుగారిని కోరిరి. సెకండరిగ్రేడు ఉపాధ్యాయులకుహయ్యరుగ్రేడు స్కేలుగాక సెకండరీగ్రేడు స్కేలు ఇప్పింపగోరిరి. (స్వ. వి.)

ఉదయ భారతి ఒలెంపిక్ పందెములు

తెల్లప్రోలు : కృష్ణాజిల్లా

1. ఉదయ భారతి ఒలెంపిక్ పందెములు 15-11-41 నుండి ప్రారంభమగును. ఈ పోటీలలో ఆంధ్రదేశములోని ఆటగాండ్రెవరైనను పాల్గొన వచ్చును.
2. పోటీ జరుగు పందెములు: చెడుగుడు, బ్యాడ్మింటన్, చదరంగం, క్యారమ్సు (డబుల్సు, సింగిల్సు).
3. చెడుగుడులో గెలిచినవారికి ఒక పెద్ద రోలింగ్ కప్పు, ఆరు ప్రత్యేక కప్పులు యివ్వబడును. బాగుగా ఆడినవారికి ఒక ఛాంపియన్ కప్పుకూడా యివ్వబడును. బ్యాడ్మింటన్‌లో కూడ రోలింగ్ కప్పున్నూ, ఐదు ప్రత్యేక కప్పులున్నూ యివ్వబడును. చదరంగం, క్యారమ్సులో గెలిచినవారికి కప్పులు యివ్వబడును. ఫైనల్సులో ఓడిపోయిన ఆటగాండ్రందరకు మెడల్సు యివ్వబడును.
4. పై పందెములలో పోటీ చేయదలచువారు నవంబరు 10 వ తేదీలోగా అప్లికేషనులు ప్రవేశ రుసుముతో సహా సెక్రటరీ పేర పంపించవలయును.
5. ప్రవేశ రుసుము:— చెడుగుడు 4-0-0 లు, బ్యాడ్మింటన్ 4-0-0 లు, చదరంగం 1-0-0, క్యారంమ్సు (డబుల్సు) 2-0-0 లు, సింగిల్సు 1-0-0 ప్రొటెస్టు ఫీజు ప్రవేశ రుసుములో సగము.
6. ఆటగాండ్రకు బోర్డింగ్, లాడ్జింగ్ ఉచితము. ఇతరులు భోజనమునకు పూటకు 0-2-6 చెల్లించవలెను.
7. కొలదిమార్పులతో బక్ రూల్సు ప్రకారము పందెములు ఆడించబడును.
8. ప్రతి విషయములోను కమిటీ నిర్ణయమే తుదినిర్ణయము.

మరా:— ఉదయభారతి గురుకులము, బెజవాడ, ఏలూరు రైల్వేలైనులో అంపాపురము స్టేషనుకూ, బెజవాడ, ఏలూరు బస్సులైనులోని తేలప్రోలుకూ ఒక మయిలు దూరముండును.

పాటిబండ శ్రీమన్నారాయణమూర్తి,
సెక్రటరీ.
తేలప్రోలు, 25-10-41.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, నవంబరు 5

స్టాక్ ఎక్స్చేంజిలో వాటాలధరలు బాగా నుండెను. గిల్టు ఎడ్జీలు మార్పు లేకుండెను. రైలు పట్టాలు కొంత తగ్గెను. టెక్సు ప్రైస్లు స్థిరంగానుండెను. నల్ ప్రీటు వ్యాపారం అస్థిరంగానుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను వెండి బంగారు

లండను, నవంబరు 5

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23.1/2	23.1/2
ఔన్సుబారు బంగారు పా	8 8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, నవంబరు 5:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పా	69½	69½
కాన్ సోల్సు 2½%	82 1/4	82-1/4
కన్వర్షనులోను 3½%	106-7/16	106-7/16
యుద్ధపత్రములు 3½	104-3/4	104-3/4
ఫండింగులోన్ 4%	114-1/4	114-1/4
విక్టరీబాండ్లు 4% పా	118 5/8	118¾
చార్టర్డుబ్యా॥ ఐ ఎ & సి.	9-3/16	9-3/16
ఈస్టరను బ్యాంకు పా	5/-	5/-
హాంగ్ కాంగ్ షాంగైబ్యాంకు	74/-	74/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	87/-	37/

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 5

	సోమవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
డిసంబరు	16.09/16.10	16.12/16.13
జనవరి 1942	16.11/16.11	16.15/16.15
మార్చి	16 28/16 30	16 34/16.36
మే	16.37/16.39	16.42/16.42
జూలై	16.41/16 41	16.45/16.45
అక్టోబరు	16.52/16 52	16.54/16.54
మధ్యరకము హాజరు	6.99	17 02

March (Highest) 16.47 at 14.40
,, (Lowest) 16 15 at 10.05

న్యూయార్కు మారకం

న్యూయార్కు, నవంబరు 5

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండను మీద	4.03¾	4.03¾

చెన్నపురి ధరలు

చెన్నపురి, నవంబరు 6:—

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

2¾% 1948-52 97/14/0 3% 1941 100/-, 3% 1951-54 97-14-0 3% డిఫన్సు ఋణము 1946 102-0-0 3% 1963-65 95-0-0 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-3-0 4% 1948 103/14 4% 1960-70 110-12-0, 4½% 1955-60 114-12-0 5% 1945-55 111/3.

వేరుసెనగలు

చెన్నపురి, నవంబరు 6

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం		31-8-0
స్థానిక రకం		
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	63/-	63/8
ఎక్సుపెల్లర్	66-0-0	66 8-0
కొబ్బరినూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల కొలంబో	75-0-0	75 8 0

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఫస్ ఇంగ్లీషు కాండి 510 పౌనులు గలది 1-వ రకం 79-0-0.

చక్కెర ధరలు

ప్యారి		29-4-9
కాన్పూరు	28-8-9	30-0-9
ఉయ్యూరు		28-12-9
సామర్లకోట		28-12-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, నవంబరు 6:—

సవరను 1-కి (టోకుధర)	29-11-0
సవరను 1-కి (చిల్లరధర)	29-11-6
మింటుబార్ గోల్డు తు॥1-కి (రెడీ)	43 14-0
,, ,, (వా)	44-0 0
గోల్డుమూసా తులము 1-కి	43-10-0
సీమవెండి తులము 100-కి (రెడీ)	63-14-0
వెండి ,, (వాయి)	62.14-0
వెండి తులము 1-కి	0-10-6

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, నవంబరు 5:—

కలకత్తా మార్కెటులో ధరలు నిలకడగా నుండెను. నారమరలు కొంత అభివృద్ధి గాంచెను. బొగ్గులు, దూది, తేయాకులు ముఖ్య పారిశ్రామిక వాటాల వెలలు కూడా కొంత పెరిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మార్పు లేకుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, నవంబరు 5:—

ఉత్సాహకరమగు రాజకీయవార్తలు లేకపోయినను బొంబాయి మార్కెటులో వాటాలవెలల ధోరణి ఉత్సాహకరంగానే యుండెను. ఉక్కువాటాల వెల హెచ్చెను. టాటాడిఫర్డు రు 55 ఆర్డినరీ రూ 12లకు పెరిగెను. మిల్లు వాటాలధరలుకూడా హెచ్చెను. జి. పి. మార్పు లేకుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948 52 97/14, 3% ఋణము 1941 100/-, 3% 1951/54 99/14, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 103/8, 4% 1943 103/14, 4% ఋణపత్రం 1960-70 110/12, 4½% 1955-60 114/12, 5% 1945-55 111/3, 3% 1946 102/-

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 355/-, బొంబాయి కలంకారి 1421/4, సెంట్రల్ ఇండియా 427/0, సెంచరీ 488/-, కొలాబా 229/-, గోకాక్ 279/-, ఇండియన్ బ్లీచింగ్ 181/-, కోహినూర్ 578/0, ఫోనిక్సు 887/8, షోలాపూరు 5100/-, సింప్లెక్సు 194/-, స్వదేశీ 4 5/0, విష్ణుమిల్లు మూడి 1550/-,

మిశ్రమములు

అల్ కాక్ 627/8, బిలాపూర్ షుగర్ 265/-, బొంబాయి బర్మా 537/8 బొంబాయి బర్మా(కొత్తది) 178/12 బొంబాయి స్టీం 457/8, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 150/4, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 6 6, సింధియా స్టీం 28/, శివరాజ్ పూరు 48-0-0, ఆంధ్రవల్లి 1740/ టాటా పవర్ 1787/8, టాటా హైడ్రో 183/-, టాటా స్టీల్ (డిఫర్డు) 2197/8, టాటా (ఆర్డినరీ) 414/0, ప్రీమియర్ కన్ స్ట్రక్షన్ 124/8, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 32/10, బర్మా కార్పొరేషన్ 4/8/- ఇండియన్ కాపర్ 2/3/-, ఎలక్ట్రిక్ ఆక్సిజను 12/12, బొంబాయిసుబర్బను 185/-

సిమెంటు

ఆసోసియేటెడ్ సిమెంటు కంపెని 164/12 న్యూ ఇండియా ఇన్సూరెన్సు 55/-, టాటా స్టీల్ 1-వ ఋణము 214/-
,, 2-వ ఋణము 153,8

బ్యాంకుస్సు

సెంట్రల్ బ్యాంకి 50/14, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1622/8, సగము చెల్లించినది 400/-, బ్యాంకు ఆఫ్ ఇండియా 147/12, రిజర్వు బ్యాంకు 100 12

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, నవంబరు 5

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్(క్రొత్త ఏప్రిల్ - మే 1942)	232 12 0
ఉమ్రా (డిసంబరు-జనవరి)	195 12 0
,, (మార్చి-1942)	186 12-0
బెంగాల్ (డిసంబరు జనవరి)	147-0-0
,, (మార్చి-1942)	149-8-0
,, ,, అత్యధికధర	232 12
,, ,, అత్యల్పధర	225 12 0

దూదిధర నిలకడతో ప్రారంభమై తరువాత వ్యాపారంవల్ల పెరిగి ముగింపు వేళకు స్థిరంగా నుండెను.

ఒక సభ్యుడు చనిపోయినందున దూది మార్కెటు మూడు గా మూయబడెను.

బొంబాయి పంటలు

బొంబాయి, నవంబరు 5:—

గోదుమలు	(మే)	రూ	6-14 0
అవిశెగింజలు	(మే)	రూ	8 11 9
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ	42-15-0

(అ. ప్రె)

కొలాంబో రబ్బరు

కొలంబో, నవంబరు 5:—

నేడు రబ్బరు వెల చాప 56 (కేప్ 57½ సెంట్లు.

నిన్నటి ముగింపు వెలలు అవే.

సింహాళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 32/25

కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ బి. టన్ను 1-కి) రూ. 320/00 (నామకం)

(అ. ప్రె.)

మదరాసు రేడియో

(7-11-1941)

మదరాసు స్టేషను

(వి. యం. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 వర్తమానవిశేషాలు లేదా సంగీతం. 8 0 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ (గాత్రం) 9-0 గం.ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము 1-0 గం. శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం. (తమిళం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం 2-40 గం. హిందీభజనల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీమతి రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 5-45 గం.ఏ. ఐ. ఆర్. గోష్ఠిగానం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ కే. యస్. హరిహరన్ (గాత్రం) 6-35 గం. శ్రీ టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ) 7-0 గం. తమిళమున ప్రపంచవార్తల విమర్శ. (శ్రీ ఏ. ముత్తయ్య) 7-10 గం. శ్రీమతి రుక్మిణి రాజగోపాలన్ (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగు వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ కే. యస్. హరిహరన్ (గాత్రం) 8-30 గం. ప్రపంచవిషయాలు. (బి. బి. సి. ప్రసారం) 8-45 గం. తమిళనాటిక. 9-0 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (ఫిడేలు) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9.20 గం. ఆంగ్లమున వార్తలు 9 30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తలవిమర్శ. (బి. బి. సి. ప్రసారం) 10.0 గం. ఢిల్లీలోవలె. (హిందూస్థానీ సంగీతం.) 10-30 గం. ముగింపు.

(60-98 మీటర్లు.) సాయంకాలము: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. జంత్రసమ్మేళనం. 8-0 గం.నుండి 9-30 గం.వరకు 211 మీటర్లలోవలె 9-30 గం. శ్రీ టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ) 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లిస్టేషను

1 వ ప్రసారం (896 మీటర్లు.) ఉదయము: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7 40 గం తమిళమున వార్తలు. 7-50 గం. కొరానుపఠనం. 8-0 గం. హిందూస్థానీ రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1.0 గం. ఫిలింపాటల రికార్డులు 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ కడత్తూరు శంకరరామయ్యరు (వీణ) 2-0 గం.తమిళమున వార్తలు. 2-5 గం.విద్యావిషయికప్రసారం. 2 30 గం. ముగింపు

3 వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. శ్రీమతి మైతిలిభారతి (గాత్రం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ కుంభకోణం యస్. యస్. రాజన్నపిళ్లై (నాగస్వరం) 7-0 గం. వర్తమాన విషయాలు. 7-15 గం. మహాకావ్యాల పఠనం. రైట్ ఆనరబిలు వి. యస్. శ్రీనివాసశాస్త్రి. 7-30 గం. ప్రకటనలు, రామసోము నాటిక. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ కుంభకోణం యస్. యస్. రాజన్నపిళ్లై (నాగస్వరం) 8-30 గం. ప్రపంచ విషయాలు (బి. బి. సి. ప్రసారం) 8 45 గం. శ్రీమతి మైతిలిభారతి (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి ప్రసారం) 10-0 గం. ముగింపు.

ఎల్. సుబ్బరామ రెడ్డిగారు

ఆంధ్రసెనేటునకు ఎన్నుకొనబడిరి

మదరాసు, నవంబరు 5:—

మదరాసు కౌన్సిలుసభనుండి ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటుసభ్యులుగా ఎన్నుకొనుటకు ఎల్. సుబ్బరామ రెడ్డిగారి పేరొక్కటే నామినేటు చేయబడినది. కావున వారే ఎన్నుకొనబడినట్లు ఎంచవచ్చును.

మదరాసు కౌన్సిలుసభ్యులగు శ్రీ॥ శ్రీ దేవరా శ్రీరామమూర్తిగారిస్థానే తిరిగి ఎన్నిక జరుపబడదని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మద్రాసు హైకోర్టు:

ఉరిశిక్ష తొలగించుట

హత్యా నేరము

(న్యా॥ కింగ్, న్యా॥ లక్ష్మణరావు గారలు)

చెన్నపురి, నవంబరు 5:—

హత్యానేరమునకుగాను తిరుచునాపల్లి సెషన్సుజడ్జి అబ్దుల్ రౌథర్ షేక్ దావూద్ రౌథర్ అను వారలకు ఉరిశిక్ష విధించిన మీదట వచ్చిన రిఫర్డు ట్రయలులో న్యాయమూర్తులు నేడు తీర్పునిచ్చిరి.

ప్రాసిక్యూషనువారి కథన మిట్లున్నది:- 1940 జులై 4 వ తేదీన తిరుచునాపల్లి జిల్లా చింతమణిపట్టె గ్రామంలో ముద్దాయిలు నాగూరమ్మాళ్ అను 17 సం॥ల అవివాహిత కన్యను ఆమెతల్లి ఇస్మయిల్ బీబీ, ఆమె సోదరుడు అబ్దుల్లారౌథర్ లను ముద్దాయిలు హత్యచేసిరను నేరము మోపబడెను. హత్యకు ఒకమాసము పూర్వము ముద్దాయిలు నాగూరమ్మాళ్ పొందును గోరగా, ఆమె వారిని దూషించి వారి పొందు నిరాకరించెను. జులై 4 వ తేదీన ఆ పిల్లను ముద్దాయిలు ఎత్తుకొనిపోవ ప్రయత్నించ, ఆమె తప్పించుకొన హడావిడిచేసి గోలచేయగా ఆమెనొంతు నలిమి ముద్దాయిలు చంపిరి. ఇస్మయిల్ బీబీ, అబ్దుల్లారౌథర్, గోలవిని లేవగా వారినికూడా రెండవ ముద్దాయి హత్యచేసెను. సెషన్సుజడ్జి ముద్దాయిల నిరువురిని హత్యానేరమునకు ఉరిశిక్ష విధించిరి.

ముద్దాయిలు నేరస్థు లనుటకు సాక్ష్యము బలవుకాలేదనుచు నిర్దోషులని శిక్షను న్యాయమూర్తులు తొలగించిరి.

శ్రీ ఎ. వి. నారాయణస్వామి అయ్యరు, శ్రీ వి. సుబ్రహ్మణ్యం ముద్దాయిలతరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషను తరఫునను వాదించిరి.

* *

భారతరక్షణనిబంధనలక్రింద కేసు

(న్యా॥ హార్విల్ గారు)

న్యాయమూర్తి, మద్రాసు ట్రాంవే వర్కర్ల సంఘోపాధ్యక్షుడగు శ్రీ వి. మురుగేశన్ దాఖలుచేసిన క్రిమినల్ రివిజను పిటిషనును అడ్మిటుచేసుకొనిరి.

శ్రీ మురుగేశన్, సెప్టెంబరు 14 వ తేదీన కాంగ్రెసు భవనమైదానంలో కట్టుపనివారలసభలో విద్వేషకరప్రసంగ మొనర్చెనని భారతరక్షణనిబంధనలక్రింద నేరము మోపబడగా, చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అతనిని నేరస్తునిగ ఎంచి ఆరుమాసములశిక్ష విధించిరి. దానిపై సదరురివిజను దాఖలుచేయబడెను.

న్యాయమూర్తి రివిజను పిటిషను అడ్మిటుచేసుకొనుచూ, సోమవారమునకు విచారణ వాయిదావేసిరి.

శ్రీ ఎస్. సూర్యప్రకాశం పిటిషనరు తరఫున వాదించిరి.

* *

సెషన్సు:

దొంగతనమునకు శిక్ష

(న్యా॥ కుప్పుస్వామన్ గారు)

తిరుచునాపల్లిజిల్లాకు చెందిన రామస్వామిపిళ్లై అనువాతడు గత జులై 21 వ తేదీన షైనాబజారుగోడ్డులో ఒక అంగడి నుండి మనీపర్సును దొంగిలించెనని నేరము మోపబడెను జ్యూరీవారు అధికసంఖ్యాకులు ముద్దాయి నేరస్థుడని నిర్ణయించినదానితో న్యాయమూర్తి ఏకీభవించుచు ముద్దాయికి మూడేళ్లు కఠినకారాగార వాసశిక్ష విధించిరి.

పాతనేరస్థుడగు వి. మహమ్మద్ రౌథరు అనువాతడు గత ఆగస్టు 21 వ తేదీన షైనాబజారు రోడ్డులో ఒక సాపు వద్దనుండి ఒకరి తోలుసంచిని ఎత్తుకొనిపోయినందులకు న్యాయమూర్తి నాల్గేళ్లు ముద్దాయికి శిక్ష విధించిరి.

చెన్నపురి, నవంబరు 6:—

గోవిందస్వామి అనువాడు గత సెప్టెంబరు 12 వ తేదీన షైనాబజారులో రూ. 1-4-0 ఖరీదు చేయు నాలుగు కుండుసుడ్డలు దొంగిలించెనని జ్యూరీవారు ముద్దాయి నేరస్థుడని నిర్ణయించినదానితో న్యాయమూర్తి ఏకీభవించుచు ముద్దాయికి అయిదేండ్లుశిక్ష నేడు విధించిరి.

* *

ఎగ్మూరు కోర్టు:

ఆంధ్ర సత్యాగ్రహుల అరెస్టు విచారణ

(న్యా॥ వి. ఎన్. రఘునాథరావు)

చెన్నపురి, నవంబరు 6:—

గుంటూరుజిల్లా వాస్తవ్యులైన శ్రీ చెరువు వెంకట సుబ్రహ్మణ్యంగారు నిన్న ఉదయం చెన్నకేశవ పెరుమాళ్ ఆలయమునకడ సత్యాగ్రహము చేయగ అరెస్టు చేయబడిరి. చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఎదుట హాజరు పెట్టబడగ నేరము చేయ లేదనటంల్ల విచారణ ఈ దినమునకు వాయిదా వేయబడెను.

ఎస్. పార్థసారథి అను సత్యాగ్రహికి నాల్గుమాసములు కఠినశిక్ష విధించిరి.

"విక్టరీ హౌసు"

మదరాసు రాష్ట్రీ యుద్ధసంఘం క్రొత్త కార్యాలయం

మదరాసు, నవంబరు 6:—

మదరాసు రాష్ట్రీ యుద్ధసంఘం కార్యాలయము కొత్తిరోజులలో ఫోర్టు సెంటుజార్జి కోటనుండి మౌంటురోడ్డులోనున్న పూర్వం వైటువేలేడులా కంపెనీ భవనమునకు మార్చబడును. రాష్ట్రసంఘ కార్యదర్శియు, పబ్లిసిటీ డైరక్టరునగు శ్రీ బ్లీగారు వారి అసిస్టెంటు డైరక్టరు, డిప్యూటీ డైరక్టరులుగూడ అక్కడికి మారుదురు. నగరవాసులకు, బయటి పూర్లనుండివచ్చు వారికిని అందు విడిగానుండుటకు యీమార్పు చేయబడినది. ఈభవనమునకు "విక్టరీ హౌసు" అని పేరుపెట్టెదరు. యుద్ధమునకు సంబంధించిన ఫోటోగ్రాఫులు యీ నక్షు ఆకార్యాలయమునందు లభించగలదు.

జిల్లా సంఘసభ్యులకు ఆహ్వానం

7 తేదీని మదరాసులో జరుగనున్న రాష్ట్రీ యుద్ధ సంఘసభకు జిల్లా సంఘముల సభ్యులందరు రానున్నారు. ఆసభ్యులందరు ఆనాడుదయం 9-30 గం॥ విక్టరీ హౌసులో లెక్చరు హాలునకు రావలెననియు, వారికి పడగొట్టబడిన జర్మను విమానము చూపబడుననియు, కార్యాలయమునందు జరుగుచున్న యేర్పాటులు తెలియజేసి వారి సలహా గైకొనబడుననియు యుద్ధప్రచారం డైరెక్టర్ ఎఫ్. ఆర్. బ్లీగారు ప్రకటించుచున్నారు.

మదరాసు కార్పొరేషను మేయరు యెన్నిక

మద్రాసు, నవంబరు 6:—

మదరాసు కార్పొరేషను మేయరు పదవికి అభ్యర్థిని నిలుపుటకై క్రిస్టియను సభ్యుల (యూరోపియనులు సహా) సమావేశము నవంబరు 7 వ తేదీన జరుగునని తెలియుచున్నది.

మదరాసు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు మాకింటాషుగారిని ప్రభుత్వంవారు మదరాసు కార్పొరేషను స్పెషలు సభ్యులుగ నియమించిరి.

మదరాసు కార్పొరేషను జూనియరు స్టాండింగు కౌన్సెలు (వకీలు) గ ఎం. ఎ. వెంకట్రామనుగారు నియమింపబడిరి.

సహకార సంఘముల నిబంధనల మార్పు

మద్రాసు, నవంబరు 6:—

సహకార సంఘములు ఎత్తివేయబడిన తరువాత అందు మిగిలియుండు నిధి ఆసంఘ మూవరణలోనే ఖర్చు చేయవచ్చునని ప్రస్తుతం నిబంధనలు విధించుచున్నవి. ఆనిధి సంఘకార్యాలయమున్న పూరులోనే గాక, యితరచోట్లకూడ వెచ్చించుటకు అవకాశ మిచ్చుచు యిపుడు నిబంధనలను మార్చదలచినట్లు గ ప్రభుత్వం వారు ప్రకటించిరి.

హిందూమహాసభాధ్యక్షత

మద్రాసు, నవంబర్ 6:—

మదరాసు హిందూమహాసభ స్థాయిసంఘ సమావేశము గత శనివారం రా.బ., యం. వెంకట్రామయ్య పంతులుగారి అధ్యక్షతను జరిగినపుడు, భాగల్పూరులో జరుగు హిందూ మహాసభా వార్షికసమావేశమునకు స్వతంత్రవీర వి. డి. సవర్కారుగారు అధ్యక్షులుగ నుండాలని ఏకగ్రీవంగా తీర్మానించబడెను.

ఈదిగువవారు అ.భా. కమిటీ సభ్యులుగ యెన్నుకొనబడ్డారు:—రా.బ., యం. వెంకట్రామయ్యపంతులుగారు, కెప్టను వి. డి. నింబుకరు, పరశురామజటీచందు, యం. వి. గణపతి, యస్. శ్రీనివాసన్ గార్లు.

నెల్లూరు హిందువులు కష్టసమయమునందు చాలస్థైర్యముగ నిలిచినందుకు ధన్యవాదములు తెల్పుచు వేరొక తీర్మానము గావించబడెను- అని కార్యదర్శిగారు వ్రాయుచున్నారు.

రష్యా విప్లవదినం

మదరాసు కార్మిక సంఘమువారు, మరి పెక్కు యితరసంఘములును కలసి 7 వ తేదీ సాయంకాలం 6 గం. రాయపేట కాంగ్రెసు మైదానంలో రష్యా విప్లవదినం జరిపెదరు.

పి. టి. లీ చెంగల్వరాయనాయకరు ఆయుర్వేదవైద్యాలయం

చెన్నపురి, నవంబరు 3:—

పై వైద్యాలయంలో గత సెప్టెంబరు మాసమందు 17569 రోగులు అందు 215 యూరేషియనులు 2069 భారత క్రైస్తవులు, 816 మహమ్మదీయులు చికిత్సపొందిరి. ఒకరోజున చికిత్సబడసిన వారి అత్యధికసంఖ్య 803. ప్రతిదినం సగటు సంఖ్య 287.

కలకత్తా షేరు మార్కెటు మూయబడుట

కలకత్తా, నవంబరు 6:—

కలకత్తా షేరుమార్కెటు యీవాళ మూయబడెను.

టసనాల్

ప్రయాసకరమగు రాత్రిదగ్గు

రాత్రిళ్లు దగ్గువలన, నిద్ర, శరీరబలము నష్టముకొకుండ సకాలమున జాగ్రత పడుము. జ్ఞాపకముంచుకొనుడు. దగ్గు ప్రారంభమైన తక్షణమే తప్పకుండ

టసనాల్

వాడినచో అది క్రమముగా

క్షయరోగము

నకు దించదు.

మీ కెమిస్టు నడుగుడు.

Agents:—

MARTIN & HARRIS LTD.
CALCUTTA & BOMBAY.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

స్థాపితము: డిసెంబరు 1911. ప్రధానకార్యాలయము: బొంబాయి

అనుమతిపొందిన మూలధనము	రు 3,50,00,000	చెల్లించిన మూలధనము	రు 1,68,13,200
చందాచేసిన మూలధనము	రు 3,36,26,400	రిజర్వులు, పేరుకుపోయిన లయబిలిటీలు	రు 1,68,13,200
		రిజర్వులు, కంటింజెన్సీ ఫండ్సు	రు 94,00,000
			4 30,2,6400

డిపాజిట్లు (30-6-41) రు 36 కోట్లకుపైగా గలవు.

ఇండియా అంతటా 130 బ్రాంచీలు వే ఆఫీసులు గలవు.

కరెంటు, ఫిక్సుడుడిపాజిట్లు తీసుకొనబడును. ప్రభుత్వపత్రాలు, అప్రూవయిన వాటాలు సరుకులపైన అడ్వాన్సు లొసంగబడును. సెక్యూరిటీలు, వాటాలు మున్నగు వాటిని అమ్ముట, కొనుట జరుపబడును. దేశీయ మరియు స్టెర్లింగుబిల్లులుకొని వసూలు చేయబడును. దక్షిణఇండియాలో బ్రాంచీలు:—ఆలప్పై, బెంగుళూరు, కొచ్చిన్, కోయంబత్తూరు, ఎర్నాకులం, మద్రాసు, మధుర, పొల్లాచి, తిరుప్పూరు, ఉదుమల్ పేట, ట్యూటికోరన్, త్రిచూరు, కోయిల్ పట్టి, గుంతకల్.

హెచ్. సి. కేప్టెన్, మేనేజింగ్ డైరెక్టరు.

నెల్లూరు పరిస్థితులు

నిన్న 15 ఇండ్లు తగులబడినవి

నెల్లూరు, నవంబర్ 5:—

నిన్న నేడు నెల్లూరిలో నాలుగు దిక్కులలోను ఇండ్లు తగులబడెను. సుమారు 15 యిండ్లవరకు పరశురామప్రీతి యయ్యెను. ఇంతలో మున్సిపల్ లారివచ్చి మంటలను చల్లార్చినందున విశేష కష్టనష్టములు గలుగలేదు.

నెల్లూరు పట్టణమున హిందువుల అంగళ్లన్నియు మూసియే యున్నవి. హైస్కూళ్లు ఎలిమెంటరి స్కూళ్లు మూయబడినవి.

అల్లరుల సందర్భమున మూయబడిన సంస్కృతకలాశాల 10-11-41 తేది తెరవబడును. నాడు విద్యార్థులెల్లరు కలాశాలకు రావలయుననియు మాధుకర విద్యార్థులు నున్న గువారికి కొలదిరోజులు ఉచితముగ కలాశాలావరణమునందే భోజనసౌకర్యములు ఏర్పాటుచేయబడుననియు కళాశాలా అధ్యాపకులు ప్రకటించుచున్నారు.

మహమ్మదీయులుండు ప్రాంతములోని హిందూ దుకాణము ఒకటి నిన్నరాత్రి తగలబెట్టబడినది.

నిన్న సంతపేటలో ఒకయిల్లు లూటీ చేయబడినది.

ఏలూరు కమ్యూనిస్టుల కేసులు

ప్రాసిక్యూషను సాక్ష్యము పూర్తియగుట

ఏలూరు, నవంబరు 5:—

ఆగస్టు 28 వ తేదిన పోలీసువారు శ్రీ కమ్మరి కోటేశ్వరరావు, కోయ బాపిరాజు, తెంటు అప్పలస్వామి, రంభా వెంకటప్పయ్య గార్ల ఇండ్లను సోదా చేసిరి. వీరి ఇండ్లలో కమ్యూనిస్టు కరపత్రములు దొరకుట చేత పెన్సుచట్టముక్రింద పోలీసులు వీరిని అరెస్టు చేసి ఛార్జి పెట్టిరి. ఏలూరు సబ్ డివిజనలు మాజిస్ట్రేటుగారి ఎదుట ఈ కేసుల విచారణ జరుగుచున్నది. నేటితో ప్రాసిక్యూషను తరఫు సాక్షుల విచారణ ముగిసినది.

నిందితుల నలుగురి తరఫున శ్రీ బుద్ధరాజు రాజభూషణరావుగారు, సోమంచి లింగయ్యగారు న్యాయవాదులుగ పనిచేయుచున్నారు.

(స్వ. వి.)

10 చుక్కలు గాని



2 బిళ్లలు గాని

తీసుకొనుడు.

మీరు పూర్తిగా అలసిపోయి నట్లున్నచో ఫాస్ఫరెన్ మిమ్ములను తిరిగి ఉత్సాహవంతులనుగా జేయును. అది నిజముగా ఒక గొప్ప టానిక్. మీరు కోల్పోయిన బలము, సత్తువ, జీవశక్తి తిరిగి చేకూర్చుటకు శ్రేష్ఠమైనది.

PHOSFERINE

ఫాస్ఫరెన్

నరముల అసటవలన కల్గుబాధ లన్నిటిని నివారించును.

ప్రొప్రైటర్లు:

ఫాస్ఫరెన్ (ఆష్టన్ & పార్సన్సు) లిమిటెడ్ వాట్ఫోర్డు, ఇంగ్లాండు.

ఏలూరులో శ్రీ ప్రకాశం పంతులుగారు

ఏలూరు, నవంబరు 4:—

శ్రీ ప్రకాశంపంతులుగారు నేటి యుదయము 9 గంటలకు యిచటకు వచ్చిరి. ఉదయము, మధ్యాహ్నము వారు పశ్చిమ గోదావరి జిల్లాబోర్డులోని కలతలు గురించి సభ్యులతో సంప్రదించిరి. సాయంకాలము కాంగ్రెసు నాయకుల సమావేశమునందు పాల్గొని నిర్మాణ కార్యక్రమము విషయమై వారిని హెచ్చరించిరి. శ్రీ పంతులుగారు నేటిరాత్రి బెజవాడ వెళ్లిరి.

(స్వ. వి)

అమెరికా-జపాను రాయబారములు

ఆంధ్రపత్రిక

ఈశ్వర గనోక్వైల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

స్థానికసంస్థలను స్త్రీలవశం చేయవలెను

ఉద్యోగవంతుల విషయమై స్త్రీలకుగల అర్హత

కడప మహిళాసభ తీర్మానములు

శ్రీమతి దుర్గాబాయిగారి సమర్థనము

మద్రాసు, నవంబరు 4:—

శ్రీమతి గు. దుర్గాబాయమ్మగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

పాశ్చాత్య దేశాలలో పురుషుడికి తప్ప స్త్రీకికూడా ఆర్థిక బాధ తప్పదు. ప్రాచ్యభూములలో స్త్రీకి యీ బాధదాదాపుగా లేదనే చెప్పాలి పురుషుని ఫ్యాక్టరీలకు వర్తక వ్యాపారాలను, డిస్ట్రిక్టు మునసిపాలిటీలను తనపై వేసుకోవాలని స్త్రీ కాంక్షించడంలేదు. వాటికి యెంత దూరంగావుండ దానికి వీలైతే అంత దూరంగా పోవాలనే ఆమె ఆశిస్తున్నది.

స్త్రీలకు ఉద్యోగార్హత

అయితే, పై మాటల్నిబట్టి స్త్రీ పురుషులకు వేర్వేరు కార్యకలాపాలున్నవనీ, ఒకరి విషయాలలో యింకొకరు జోక్యం కలిగించుకోరాదనీ నేను సిద్ధాంతీకరిస్తున్నానని అనకోకండి. "పురుషుడు ఫలానా వుద్యోగం చేస్తున్నాడు కాన నేనూ ఆ వుద్యోగమే చేసి తీరుతాను" అని అనడం తప్పు; కాని, "నేనా వుద్యోగం ద్వారా యెక్కువగా సేవచేయగలను అనే ధీమా నాకువుంది" అనడంలో తప్పు లేదు. అట్లాం టప్పుడు "నీవు స్త్రీవి. అసలేవుద్యోగాల కరవుగావుంది యిప్పుడు. చట్టాలు దిద్దగలశక్తి నీలోవున్నా సరే నేతగాని భార్యవుకోట్టి మగ్గందగ్గరకూర్చో! వుబలాటపడి వుద్యోగంకోసం ఆఫీసులచుట్టూ దక్షిణతాంబూలాలతో తిరగకు" అని అనడం సమంజసమా! తామే ఆలోచించండి. ఏ వ్యక్తియేవృత్తి అవలంబించినా మనంచూడవల్సింది ఒక్కటే. ఆ వృత్తివల్ల ఆవ్యక్తి సంఘానికి మేలుచేస్తున్నదా లేదా అని. ఈ సూత్రం పురుషులకే వర్తింపజేసి స్త్రీని దూరంగావుంచితే ఘోరంకాదు!

ప్రధానహక్కులు

స్త్రీలకు, పురుషులకు సమానంగా వుండవలెను

ప్రాచ్య స్త్రీ స్వతః "పురుషులతోపోటీ చేసి ఇల్లువిడిచి ఉద్యోగాలు నవుకరీలు చెయ్యడం శ్రేయస్కరంకాదు" అనే అభిప్రాయంలోవున్నా ఫలానా ఉద్యోగంలో సేవ చేయగలదు అని ధీమా యేర్పడ్డప్పుడు ఆసదవకాశము స్త్రీకి కూడా యివ్వాలి అని అంటాము. ప్రజాయత పరిపాలనావిధానంలో హక్కులు ప్రతివ్యక్తికీ సమానంగానేవుంటాయి. 'Officer' ప్రధాన హక్కులలో (Fundamental rights) లో ఒకటి. ధనవంతునకు బీదవానికీ పొడుగు వానికి పొట్టివానికీ, పురుషునికి స్త్రీకి యీ హక్కులు ఒకే విధంగా అనువర్తిస్తాయి. తన భావి జీవితం నిర్ణయించుకోడానికి అంటే తానేమి చేయాలో నిర్ణయించుకోడానికి, స్వాతంత్ర్యం వుండాలి. స్త్రీకిగూడా పురుషునితోపాటు ఆ నిర్ణయాన్ని అమలులో పెట్టడానికి తగు అవకాశాలు పురుషునితోబాటు స్త్రీకి గూడా ప్రభుత్వం యివ్వాలి.

కడపసభ తీర్మానం

"పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా అన్ని డిపార్టుమెంటులలోనూ ఉద్యోగాలు యివ్వాలి" అను కడప మహిళాసభా తీర్మానం పైవుద్దేశ్యంతోనే చేయబడింది. అంతేకానీ పురుషులతో పోటీచేయవలెననే కోర్కెతో కాదు.

31 వ తేదీన వ్యాఖ్యలు - విమర్శలు కింద సోదరి రామసుబ్బమ్మగారి వుపన్యాస భాగమని తాను పేర్కొన్న మాటలు నా అధ్యక్షోపన్యాసభాగమే. ఆవుపన్యాసభాగమును సభచేసినతీర్మానమునూ సన్నిహితంలోనే వున్నాయని గ్రహింతురు గాక!

స్థానికసంస్థలు స్త్రీలు

స్థానికసంస్థలు స్త్రీలపరము గావించవలెనని చేసిన తీర్మానముపైనగూడ కొంతవిమర్శ చేయబడినది. ఆతీర్మానము చేయబడుటలో మా అభిప్రాయమిది. స్థానిక స్వపరిపాలనశాఖ మనరాజధానిలో ఎంత 'కుళ్లు'తో నిండియున్నదో అంతా ఒప్పుకుంటారు ఇది మనదురదృష్టమని పూరుకుని సంతృప్తిచెందనూ లేక ఏమైనా వుపాయం ఆలోచించడమా? స్థానికసంస్థలు స్త్రీలపరము గావించిన లోకల్ బోర్డులు యెక్కువగా ప్రజాసేవ చేయగలుగుతాయి అని నేను అనలేను. అని యింకా అనుమస్థితిలోకి రావచ్చు అనేభయంగూడావుంది. కాని యిల్లాంటి విషయాలలో కొంత "risk" తీసుకోవడం వుచితం. స్త్రీలకు అపనివప్పగిస్తే అంతగా corruption కి సావకాశంవుండదని తలుస్తాను. పురుషులు (అవకాశాలు యెక్కువగా వుండడంవల్ల) స్త్రీలకన్నా యెక్కువ తెలివిగలవారు శక్తిగలవారు అని ఒప్పుకుంటాము. ఆ తెలివీ, ఆశక్తి కోర్టు శుభపరచడంలోనూ, పిల్లలను బడులకు పంపించడంలోనూ, శిశుసంరక్షణాలయాలు ప్రసవగృహాలూ స్థాపించడంలోనూ వృథాచేయడమ్మా, యింకెన్నా యెక్కువ వాటిలో వినియోగించవచ్చు. చట్టాలు దిద్దే సభలలోనూ, న్యాయస్థానాలలోనూ, దేవుడు మెచ్చేటట్టు, సైన్యాలలోనూ పని చేయండి అని చెప్తాను. ఏమంటారు? స్థానిక సంస్థలపరిపాలనక్రిందవుండే ప్రాథమికవిద్య, పారిశుద్ధ్యం, శిశుసంరక్షణ-గృహిణి చల్లని చేతులకు నప్పుతాయి. పురుషులకన్న స్త్రీలుండడం వుపాధ్యాయినులకు, మంత్రసానులకు, యితర శ్రమజీవులకు చాలా సౌకర్యంగావుంటుంది. అప్పుడాయావిభాగాలు శ్రద్ధగా, వుత్సాహంగా నడుస్తాయి. గృహంలో నిత్యకృత్యంగా నెరవేరుస్తున్నవే స్థానిక సంస్థలసంగతులు కూడా అటువంటప్పుడు ఆ సంస్థలపాలన కేవలం స్త్రీలకు వుడిచిపెట్టకూడదంటాము. ఆ మెళకువ, వివేకం అతిశయిస్తాయి. ఆ విధంగా ఆమె ఆవరణ కిందవుండే సంసారం పెద్దదవుతుంది. ఈ అభిప్రాయం తప్పుకాదంటే కడపతీర్మానం చక్కగావుందని ఒప్పుకోవాలి.

బర్మా స్వాతంత్ర్య సమస్య

బ్రిటిషు ప్రభుత్వవైఖరి సమర్థన

బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

లండను, నవంబరు 5:—

ఇంగ్లాండుకు బర్మాప్రధాని యు. సా. గారి రాకమీద విమర్శిస్తూ లండనుటైమ్సు సంపాదకీయమున యిట్లు వ్రాసినది:—

బర్మాస్వాతంత్ర్యసమస్యమీద బ్రిటిషు ప్రభుత్వవైఖరి యెటువంటిదో యిదివరకే స్పష్టముచేయబడెను. 1940 ఆగష్టులోనే సర్ ఆర్చిబాల్డు క్లార్కేనుగారు శాసనసభలలో మాట్లాడుచు బ్రిటిషుప్రభుత్వ విధానోద్దేశము లేశమాత్రమును మారలేదని స్పష్టము చేసెను. బర్మా అధినివేశ స్వాతంత్ర్యమును పొందుటకు సర్వదా ప్రయత్నములుచేయును. ఇపుడు మాత్రము ముఖ్యమైన సమస్యలు రక్షణవంటివి. జపాను ఇండోచైనా ఆక్రమించిన తరువాత ముఖ్యమైనది- ముందుగా నిర్ణయించుట సాధ్యము గాదు. యుద్ధం జయప్రదముగా ముగియగానే ఆ సమస్యలన్నింటిని చర్చింపవచ్చు. ఈ వాదమునందు గత వత్సరానికి యిప్పటికి మార్పురానవసరములేదు. బ్రిటిషు ప్రభుత్వోద్దేశములు ముఖ్యములు గాని కాలనిర్ణయముకాదు.

అట్లాంటిక చార్టరువిషయంలో బర్మా, ఇండియా రాజకీయనాయకులు చర్చిలు ప్రధాని భావాలకు అపార్థం కల్పించిరి. ఈదేశాల విషయంలో, ప్రచురించిన విధానానికి ఆ సిద్ధాంతాలకు సంబంధంలేదనుకోవడం పొరపాటు. యు. సా. గారు ఆటవా, వాషింగ్టను పోతున్నారు గాబట్టి అచటి నాయకులను జూచి మాట్లాడిన దానిమీదట దానిఅర్థమేదో తెలుసుకోవచ్చు.

డెయిలీ టెలిగ్రాపు అందు మార్నింగు పోస్టు వ్రాస్తూ బర్మా ప్రధాని యిచట సంభాషణలతో ఆశాభంగం కలిగినట్లు స్పష్టంగా చెప్పటం బాగా వున్నదంటూ అమెరికా గూడ బర్మా భవిష్యత్తు విషయంలో స్పష్టంగా చెప్పారని వ్రాసినది. అయితే బర్మా రక్షణ విషయంలో శాశ్వత వదలకోలేరు.

దూరప్రాచ్యంలో ఆ దేశం చాలా ముఖ్యమైనది. బర్మా స్వపరిపాలనం విషయంలో సమయం వచ్చినప్పుడు చేసిన వాగ్దానాన్ని నిలుపుకుంటారనటానికి సందేహములేదు.

మాంఛెస్టరు గార్డియన్ యు. సా. గారి కోరికమీద విమర్శిస్తూ యుద్ధం ముగియగానే బర్మా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని పొందకుండనని ఒక ప్రకటన జేయవలెనని ఆయన కోరినప్పటికి బర్మాను అదివరలో జేసిన వాగ్దానంకన్న యెక్కువే సమకూరునరియు, అధినివేశ స్వాతంత్ర్యం యింతకాలంలో వస్తుందని నిర్ణయం చేయకపోవటానికి కారణం నిర్ణయంచేస్తే ఆనాటికి ప్రపంచపరిస్థితి యేవిధంగా వుంటుంది, ఆదోవాగ్దానం నిలుస్తుందో నిలవదో, నిలవకపోతే ఘోరంగా ఉంటుందని వ్రాసింది.

బ్రిటనుపైకి శత్రువిమానములు రాలేదు

లండన్, నవంబరు 5:—

"చెప్పడానికి ఏమీలేదు" అని విమాన మంత్రివర్గంవారు ప్రకటించి, ఒకరాత్రి శత్రు విమానదాడిలేకుండా బ్రిటనులో గడచినట్లు తెలిపిరి.

బ్రిటనుకు టాంకర్ల ఆవశ్యకత

అమెరికను అధికారివివరణము

ఉన్న పెట్రోలుచాలదు

వాషింగ్టన్, నవంబర్ 5:—

బ్రిటను తనకవసరమని యడుగుచో అమెరికాసంయుక్తరాష్ట్రములు పెట్రోలు వాహకనావలను (టాంకర్లను) బ్రిటనుకు పంపవలసియుండునని అమెరికా సం|| రా|| పెట్రోలియం అధికారియగు ఇక్స్ గారు ఇంతకుముందు తీసికొన్న టాంకర్లను బ్రిటను ఇచ్చివేసిన దని సంతోషపడుటకు వీలులేదనియూ, మరల వాటిని బ్రిటను కోనవలసియుండుననియూ వీరియభిప్రాయము. తగినన్ని టాంకర్లు లేక అమెరికా సంయుక్తరాష్ట్రములు అవస్థపడవలెననియూ ఆలోటును సర్దుకొనుటకు సిద్ధముగా నుండవలెననియూ వీ. హెచ్చరిక.

బ్రిటను చైనా అమెరికా సంయుక్తరాష్ట్రములకు సరిపోవునంత విమానోపయోగ్యమగు పెట్రోలు అమెరికా సంయుక్తరాష్ట్రములలో తయారగుటలేదనియూ, ఇప్పటికన్న మైజనవరినుండి ఈ పెట్రోలు రెండింతలు తయారగుననియూ, కాని అప్పటికి చాలదనియూ ఇక్సుగారు చెప్పిరి.

రష్యాకు వైద్యవస్తువులు

జరూరుగా వెళ్లుచున్నవి

లండన్, నవంబర్ 5:—

రష్యాకు అతి జరూరుగా కావలసిన వైద్యవస్తువులు విస్తారంగా అనుదినము వెళ్లుచున్నవి. జనవరి ఆఖరుకు రష్యాకు కావలసిన మొత్తంలో నూటికి 30 వంతు పంపగలమని అనుకొంటున్నాము, అని రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడైన ఫీల్డుమార్షలు సర్ ఫిలిప్ చెట్వుడుగారు బుధవారంనాడు సోవియటు రాయబారికి, అతని భార్యకు ఇచ్చిన విందులో తెలిపిరి.

జర్మనీ-క్రోషియా వాణిజ్యము

మొదటి ఒడంబడిక సంతకమైనది

బర్లిన్, నవంబరు 6:—

జర్మనీకి క్రోషియాకుమధ్య మొదటి వాణిజ్య ఒడంబడిక నిన్న జాగ్రెబులో సంతకమయింది, అని జాగ్రెబు నుండి అధికార జర్మను వార్తాసంఘమునకు వార్తవచ్చినది. రెండు దేశాల మధ్య ముందుండవలసిన ఆర్థికసంబంధ సూత్రములను ఆ ఒడంబడిక నిర్వచించుచున్నది.

మరి మూడు శత్రుసరఫరా నావలు ముంచబడినవి

మధ్యధరా సముద్రమున జలాంతర్గాముల పని

లండను, నవంబరు 5:—

అడ్మిరాల్టీవారిట్లు ప్రకటించిరి:—

మధ్యధరా సముద్ర మధ్యభాగమునమనజలాంతర్గాములు మరి మూడుశత్రుసరఫరానావలనుముంచివేసినవి. ఇందులో రెండు నాలుగు వేలటన్నుల ప్రమాణము గలవి. ఒకటి 1500 టన్నులది. వీటిలో రెండు యుద్ధ నావ రక్షణక్రింద కాన్వాయిలో వెళ్లుచుండెను."

డిబ్రినాను జర్మనీకి వెళ్లి తిరిగివచ్చెను

విషీ, నవంబరు 5:—

ఆక్రమిత ప్రాంతానికి ఫ్రెంచి ప్రతినిధి అయిన డిబ్రినాను జర్మనీకివెళ్లి తిరిగివచ్చెను. గోవిందు, వాన్ రిబ్బెన్ట్రాపు రమ్మన్నారని అక్కడకు వెళ్లినాను. ఫ్రాన్సు జర్మనీ రాయబార సంబంధముగా వెళ్ళలేదు అని అతడు చెప్పెను.

బ్రిటిషు విమానదాడులు

లండన్, నవంబరు 5:—

విమానమంత్రివర్గంవారిట్లు ప్రకటించిరి:-

మంగళవారంరాత్రి టెస్లిలిస ప్రాంతమున అతివడిగా నడుచుచుండిన ఆరునావల శత్రుకాన్వాయిలో ఒక పెద్దసరఫరానావకు బాంబులు తగిలించబడినవి. శిథిలములు పైకెగిరినవి. ప్రేలుడుజరిగినది. పొంగలేచినది. తక్కిన నావలపై మరఫిరంగులు ప్రేల్చబడినవి.

ఇవాళ ఈ ఉత్తరఫ్రాన్సుపై బ్రిటిషుపోరాట విమానములు తిరిగినవి. ఒక మందు సామగ్రి గుట్ట ప్రేల్చివేయబడెను. గూడ్సు రైళ్లు, సైన్యం లారీలు, ఒక యింజనువరస, ఫిరంగి స్థానములపైదెబ్బ తీయబడెను. మనపోరాట విమాన మొకటి కనిపించుటలేదు.

టొబ్రూకువద్ద గాలిదుమారము

శత్రుస్థావములపై బ్రిటిషు విమానదాడులు

కెయిరో, నవంబరు 5:—

టొబ్రూకులో నిన్న పెద్ద గాలిదుమారం వల్ల మనగస్తీ నర్యలకు ఆటంకం కలిగినది. మన పడమటి భాగముపై శత్రుశతఘ్నులు మామూలుకంటె తీవ్రముగా ప్రయోగింపబడినవి. కాని మనకు జననష్టం కలుగలేదు. సరిహద్దు ప్రాంతమున మన గస్తీదళములు ధారాళముగా తిరిగినవి. శత్రువు బరులు చర్య తీసుకొనలేదు, అని మధ్యప్రాచ్య సైనికాధికారులు ప్రకటించిరి.

బ్రిటిషు విమాన దాడులు

బ్రిటిషువిమానములు సిసిలీదక్షిణరాష్ట్రంపైన దాడి జరిపినట్లు రోములో ఇటాలియన్ ప్రకటన తెలిపినది.

బెంగాజీ విమానాశ్రయంపైన దక్షిణాఫ్రికా బాంబర్లు దాడిజరిపి చాలా నష్టం కలిగించినవి. రెండు శత్రువిమానములు కూలినవి. నవంబరు 3వ మరికొన్ని దక్షిణాఫ్రికా బాంబర్లు బెంఘాజీపై దాడి జరిపినవి. బ్రిటిషు బాంబర్లు నవంబరు 2, 3 రాత్రి డెర్నా విమానాశ్రయంపై దాడి జరిపినవి. సైరినేకాలో ఒక శత్రువిమానము కూల్చబడెను.

సిసిలీలోని ఆగస్టా జలాంతర్గామి స్థావము పైన నోటాళవాసెకో మధ్య రయిలుపైన, గెలా దగ్గర వంతెనపైన బాంబులు మరఫిరంగులు పేల్చబడినవి.

కీ. శే. రావికంటిరమణమూర్తి గారి ఛాయాచిత్రము

బరంపురం బార్ అసోసియేషనులో బహిర్గత మొనర్పబడుట

బరంపురం, అక్టోబరు 30:—

స్థానిక బార్ అసోసియేషను జూనియర్ సభ్యులు మొన్నటిదినము బార్ అసోసియేషను శ్రీ రావికంటి రమణమూర్తి (ఎమ్ ఎ ఆనర్సు, ఏడ్వొకేటు) గారి ఛాయాచిత్రము చక్కగా తయారుచేయించి బహూకరించిరి. ఏతత్సందర్భమున ఒక పబ్లిక్ మీటింగు జరిగెను. డిస్ట్రిక్టు జడ్జిగారు అధ్యక్షత వహించిరి. సమావేశములో జిల్లాకలెక్టరు, సబ్ కలెక్టరు డిస్ట్రిక్టు మున్సబు, బార్ అసోసియేషన్ పాతసభ్యులు, ప్రస్తుత సభ్యులు, చికాకోలు, సోంపేట వగైరా ప్రాంతములలో ప్రాక్టిసు చేస్తున్నవారు కూడా పాల్గొనిరి.

కీ. శే. రావికంటి రమణమూర్తిగారి గుణగణములగూర్చి శ్రీయుతులు లింగరాజు పాణిగ్రాహి, ఎమ్. సీతారామస్వామి, రావుసాహెబ్ కె. అప్పారావునాయుడు (చికాకోలు) శ్రీహయగ్రీవపండా (అస్కా) గారు మాట్లాడిరి.

హరిజనసంఘము-

పతితపావన్ మిషన్

పతితపావన్ మిషన్ షెల్టర్ సుగ్లానుండి బరంపురం స్థానిక పతితపావన్ మిషన్ మందిరమునకు మార్చబడెను. శ్రీమతి చంపాదేవిగారు సూపరింటెండెంటుగా నియమింపబడిరి. ఇప్పటికి ఆ రక్షణాలయములలో ముగ్గురు స్త్రీలు, ఒక బాలిక, ఒక బాలుడు పెంచబడుచున్నారు. వివాహానంతరము వారు విడిచిపెట్టబడుదురు. వారిని వివాహమాడ నెంచువారు మిషన్ అధ్యక్షులతో ఉత్తర ప్రత్యుత్తరములు నెరపవచ్చునని తెలియుచున్నది.

అనంతపురము డిస్చార్జి ప్రిజనర్సు సొసైటీ

శ్రీ గోపతి నారాయణస్వామి చెట్టిగారి ఉపన్యాసము

అనంతపురము, నవంబరు 5:—

డిస్చార్జి చేయబడిన ఖయిదీల సంఘము యొక్క కార్యక్రమమును గురించి మద్రాసు సంఘ గౌరవ కార్యదర్శియగు దివాన్ బహదూరు గోపతి నారాయణస్వామిచెట్టి సి. ఐ. ఇ. గారు నిన్నటిదినము బహిరంగసభలో నుపన్యసించిరి. స్థానిక సంఘమువారు సభను ఏర్పాటు చేసిరి. స్థానిక సంఘాధ్యక్షులున్నూ, జిల్లా కలెక్టరునగు శ్రీ టి. భాస్కరరావు ఐ. సి. యస్. గారు అధ్యక్షత వహించిరి.

కారాగారముల నుండి విడుదలయై మరలి వచ్చువారు మరల వెనుకటి దుర్వ్యసనములకు మరలకుండా సన్మార్గములలో జీవించునట్లు ప్రోత్సహించుటకు ప్రజలు ప్రభుత్వమునకు సహాయపడవలెనని శ్రీ నారాయణస్వామి చెట్టిగా రుపన్యసించిరి. జిల్లాజడ్జి శ్రీ పి. యన్. రామస్వామిగారు కూడా మాట్లాడిరి.

(స్వ. వి)

దేవాలీశిబిరంలో ఖైదీల నిరాహారదీక్ష

ఈనెల 9 వ తేదీని దేశమందంతటను బహిరంగ సభలను జరుపగోరుట

భారత డిటనుల సహాయసంఘ సభవారి తీర్మానం

ఢిల్లీ, నవంబరు 5:—

భారత డిటనుల సహాయసంఘ సభ యీవాళ వుదయం యిక్కడ శ్రీ ప్రకాశ గారి అధ్యక్షత కింద జరిగింది. సంఘ సభ్యులు 12 మందిన్నీ, భారత అసెంబ్లీ సభ్యులు కొందరున్నూ యీ సభకువచ్చారు. సభలో యీ దిగువతీర్మానం ఆమోదించబడెను.

"ఈనెల 9 వ తేదీని దేశమందంతటా బహిరంగసభలను జరుపవలెను. ఆ సభలన్నిటిలోను యీ రీతిగా తీర్మానములను చేయవలెను.

దేవాలీ శిబిరంలో వున్న రాజకీయ ఖైదీలందరు కొన్నిరోజులనుంచి నిరాహారదీక్షను పూనారని వినడంవల్ల యీ సభవారికి చాలా ఆందోళనం కలిగింది. ఈసభ వీట్ల మనఃపూర్వకమైన సానుభూతి తెలుపుచున్నారు.

వారికోరికలున్న న్యాయమైనవే గనక వారు కోరిన సౌకర్యములు నన్నిటిని వెంటనే సమకూర్చవలెనని యీసభవారు దొరతనంవారిని కోరుచున్నారు. విచారణ లేకుండా చాలా కాలమునుంచి వీరిని నిర్బంధంలో వుంచడం చాలా అన్యాయం. వీరిని వెంటనే తమ తమ రాష్ట్రాలలో తమ నివాసస్థలములకు చేరువగా వున్న చెరసాలలకు మార్చవలెను. ఖైదీలలో 1, 2 వ డివిజనులనే భేదంవుండకూడదు. వీరి కుటుంబాలకు తగిన అలవెన్సుల నియ్యవలెను. వీరి భోజనం అలవెన్సు మొత్తమును హెచ్చించవలెను. వీరికి పెర్సనలు అలవెన్సును కూడా యియ్యవలెను.

కాంగ్రెసునాయకులు డిటనులదినమునుగురించి ప్రకటనలనుచేయవలెను

ఈసంఘానికి శ్రీప్రకాశగారిని అధ్యక్షునిగాను మంగళసింగుగారిని కార్యదర్శిగాను సభ్యులు యెన్నుకున్నారు. ఈనెల 9 వ తేదీని దేశమందంతటా డిటనసులదినము జరుపవలెనని కోరుతూ ప్రకటనలను చేయవలెనని మహాత్మాగాంధి ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్, శ్రీమతి సరోజనీదేవి, శ్రీమతి విజయలక్ష్మిగార్లు మొదలైన చాలామంది నాయకులకున్నూ సంఘాలకున్నూ శ్రీ ప్రకాశ్ గారు తంతివార్తలను పంపారు.

కరాచీలో బహిరంగసభ

ఈవాళ సాయంకాలం కరాచీమండల కాంగ్రెసు సంఘంవారు కరాచీలో బహిరంగసభను యేర్పాటుచేశారు. "దేవాలిలో నిరాహారదీక్షను పూనినవారి కోరికలను దొరతనంవారు వెంటనే నెరవేర్చవలెను" అనే తీర్మానం సభలో ఆమోదించబడెను.

ఢిల్లీలో బహిరంగ సభలు

దేశంలోని విద్యార్థులందరు యీనెల 9 వ తేదిని డిటనసుల దినము జరుపుకోరుతూ భారతవిద్యార్థి ఫెడరేషను ప్రధానకార్యదర్శి ఎం. ఫరూకిగారొక ప్రకటన చేశారు.

ఈవాళ ఢిల్లీలో చాలా పాఠశాలలలో విద్యార్థులు సభలు చేసి డిటనసులపట్ల సానుభూతిని తెలిపారు.

యీవాళ సాయంకాలం సరస్వతి భవనంలో మంగళసింగుగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. దేవాలిడిటనసుల సౌకర్యాలను గురించి సభలో చోయిరాం గిద్వాని కరాచి దీపుబాయిదేశాయి (బొంబాయి) సత్యనారాయణసింగు(భా. అసెంబ్లీ) శ్రీమతి సత్యవతిగార్లు మొదలైనవారు మాట్లాడారు.

శ్రీమతి నరసింహాంసతి, జోషీగార్లు దేవాలీ వెళ్లుట

ఢిల్లీ, నవంబరు 5:—

ఈవాళరాత్రి శ్రీమతి నరసింహాంసతి, జోషిగార్లు దేవాలీ వెళ్లారు. నరసింహాంగారు నిరాహార దీక్షను పూనినందున తనభర్తను చూడడానికి యీమె వెళ్లారు. ఖైదీలతో మాట్లాడడానికి జోషీగారు వెళ్లారు.

(అ. ప్రె)

బ్రిటిషు పౌరుల అరెస్టువార్త ప్రత్యక్షంగా రాలేదు

లండన్, నవంబరు 5:—

14 మంది బ్రిటిషు పౌరులను అరెస్టు చేసినవార్త విషీనుండి బ్రిటిషు అధికారులకు ప్రత్యక్షంగా రాలేదని రాయిటరు రాజ్యతంత్రవిలేఖరికి తెలిసినది. ఆక్రమిత వ్యవహారములను గమనించుచూ, ఈసంగతిని గురించి విచారణ చేయుచున్న అమెరికను రాయబారినుండి వార్తకు అధికారులు ఎదురుచూచుచున్నారు.



ఢిల్లీలో ఇ. అర్.

కాంగ్రెసు శాసనసభ్యుల సభయందు మోహన్లాలు సాక్సానా, సేట్ గోవిందదాసుగార్లతో మంతనాలు.



లండనులో నున్న అమెరికను ప్రభుత్వరాయబారి బ్రెనుగను ఫిరంగిగల టాంకునెక్కి పరీక్షించుట



బ్రిటిషు రాజదంపతులు వెస్టుమినిస్టరు ఆబీ (చర్చి) పై జర్మను బాంబులుపడి చెడినభాగములను స్వయంగా చూచుట, ఇచటనే వీరి పట్టాభిషేకం జరిగింది.

విమానాల ఇంజను



బాంబరు విమానములు ఇదివరకుకన్న ఎక్కువవడిగా పోవుటకు వీలుగానుండేటట్లు ఫోర్డుకంపెనీవారు తయారుచేసిన క్రొత్తరకం విమానాలఇంజను.

ఆంధ్ర దినపత్రిక చందా — ఆంధ్ర వారపత్రిక

6 నెలలకు	... రు. 12-0-0	సం|| చందా	రూ. 4-0-0
12 నెలలకు	... రు. 21-0-0	సంవత్సరమునకు తక్కువచందాను పంపబడదు.	

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras.